POSTAL REG. NO.KNR/010/2014-2016

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

RNI NO.APTEL / 2002 /12105

24.2.2024 శనివారం | సంపుటి : 10 సంచిక : 225 | పేజీలు : 12 వెల : రూ. 4/- | Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar. | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

జోరు మీద రేవంత్ సర్కార్!

27న రెండు గ్యారంటీల అమలు

ప్రారంభించనున్న కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ

- సందేహం అక్కర్లేదు.. మాది పక్కా ప్రజా ప్రభుత్వమే..
- మేడారంలో సమ్మక్క సారలమ్మను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండా ముందుకెళ్తామని ఉద్ఘాటన

మార్చి 2న మరో 6వేల ఉద్యోగాల భర్తీ

- రైతులకూ త్వరలోనే శుభవార్త చెబుతాం
- ప్రెస్ అకాడమీ చైర్మన్‌ను నియమించి జర్నలిస్టుల సమస్యలు తీరుస్తాం
- గ్యారంటీలతో పాటు నిరుద్యోగులు, రైతులకు కాంగ్రెస్ సర్కార్ భరోసా

2

ములుగు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :

రేవంత్ రెడ్డి సర్కారు జోరుగా పాలన సాగిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల్లో మరో రెండింటి అమలుకు ముహూర్తం ఖరారైంది. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీలను 27న సాయంత్రం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ హాజరవుతారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడారం వెళ్లి సమ్మక్క- సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడించారు. మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు.

సమ్మక్క, సారలమ్మ నుంచి స్ఫూర్తి పొందాం. తండాలు, గూడేల్లోనూ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాం. ఆదివాసీల పక్షాన

» మిగితా 2లో

పదేళ్లుగా మేడారం నిర్లక్ష్యం

- కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి
- అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాలి
- ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి : సీఎం రేవంత్ రెడ్డి
- అమ్మవార్లను విస్మరించడంతోనే కేసీఆర్ ఓడారని వ్యాఖ్య

2

ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

- పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న అధికారుల బృందం
- 13 వరకు కొనసాగనున్న అధికారుల పర్యటన
- ఆ తరవాతే ఎన్నికల నోటిఫికేషన్‌కు ఛాన్స్
- లోక్ సభ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఏఐ సేవల వినియోగం

2

భారాసా ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం

ఓఆర్ఆర్‌పై టిప్పర్.. అనంతరం రెయిలింగ్‌కు ఢీ

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత(37) శుక్రవారం తెల్లవారుజామున జరిగిన కారు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న కారు పటాన్‌చెరు ఓఆర్ఆర్ వద్ద ప్రమాదానికి గురికాగా మొదట టిప్పర్‌ను ఢీకొని అనంతరం అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె పీఏ ఆకాశ్, డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ నిర్లక్ష్యం, నిద్రమత్తు వల్లే ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

- తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి
- డ్రైవర్‌పై కేసు నమోదు.. పలు కోణాల్లో దర్యాప్తు
- నివాళులర్పించిన సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్, ప్రముఖులు
- ప్రభుత్వ లాంఛనాలతో లాస్య అంత్యక్రియలు

3

నిందితురాలిగా ఎమ్మెల్సీ కవిత

ఢిల్లీ లిక్కర్ కేసులో కీలక మలుపు

26న విచారణకు రావాలని సిబిఐ నోటీసులు

రోజురోజుకు కవితకు బిగుస్తున్న ఉచ్చు

సీఎం కేజీవ్రాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):

ఢిల్లీ లిక్కర్ కేసు కీలక మలుపు తిరిగింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను నిందితురాలిగా సీబీఐ చేర్చింది. ఈ మేరకు కవితకు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 26న విచారణకు హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ సీఎం కేజీవ్రాల్‌తో పాటు కవితను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని సీబీఐ వర్గాలు అంటున్నాయి. ఇదే కేసుల ఇప్పటికే కవితను మూడుసార్లు సీబీఐ ప్రశ్నించింది. 2022లో ఇదే కేసులో సీబీఐ ప్రశ్నించింది. లిక్కర్ కేసులో నిందితురాలిగా సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేసింది. గతంలో ఇచ్చిన నోటీసులను సవరిస్తూ తాజాగా మరోసారి సీబీఐ నోటీసు లిచ్చింది. దర్యాప్తు తర్వాత కవితను నిందితురాలిగా సీబీఐ పేర్కొంది. ఢిల్లీ లిక్కర్ కేసులో

» మిగితా 12లో

పలువురు ఐఎఎస్‌లకు స్థానచలనం

సిద్దిపేట, జనగామ కలెక్టర్ల బదిలీ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :

తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. తాజాగా ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బదిలీ అయ్యారు. ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. సిద్దిపేట కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్ శివలింగయ్యను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ముఖ్య

» మిగితా 2లో

యువతను మద్యానికి బానిసలంటారా ?

రాహుల్ వ్యాఖ్యలపై మండిపడ్డ ప్రధాని మోడీ

వారణాసి, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :

వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా మండిపడ్డారు. ప్రధాని మోదీ వారణాసి లోక్‌సభ నియోజకవర్గంలో ఏర్పాటు

» మిగితా 2లో

నిరసనలో ఆగిన రైతు గుండె

ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి

- నాలుగుకు చేరిన అన్నదాతల మరణాలు
- భాష్పవాయువు ప్రయోగంతో 26 మందికి గాయాలు

రైతు కుటుంబానికి కోటి పరిహారం

యువకుడి చెల్లెలికి ప్రభుత్వ ఉద్యోగం

పంజాబ్ సిఎం భగవంత్ సింగ్ మాన్ ప్రకటన

పోలీస్ కాల్పుల్లో మరణించిన యువరైతు కుటుంబబానికి కోటి రూపాయల పరిహారాన్ని అందిస్తామని పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ కీలక ప్రకటన చేశారు. కన్నౌరి బోర్డర్ వద్ద జరిగిన కాల్పుల్లో మృతిచెందిన రైతు శుభ్‌కరణ్ సింగ్ కుటుంబానికి కోటి రూపాయల పరిహారం, అతని సోదరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని ప్రకటించారు. బటిండాకు చెందిన శుభ్‌కరణ్ సింగ్ (21) అనే యువ రైతు బుధవారం పంజాబ్-హర్యానా సరిహద్దులోని ఖనౌరీ సరిహద్దు పాయింట్ వద్ద పోలీసులతో జరిగిన ఘర్షణల్లో మరణించాడు. శుభ్‌కరణ్ మృతికి కారణమైన పోలీసుపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతులకు పంజాబ్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. శుభకరన్ సింగ్ రబ్బరు బుల్లెట్ తగిలి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని పాటియాలా రేంజ్ డిఐజీ తెలిపారు. ఖనౌరీ, శంభు సరిహద్దు క్రాసింగ్ వద్ద హర్యానా పోలీసులు రైతుల మార్చ్ అడ్డుకునేందుకు భాష్పవాయువు షెల్స్ ప్రయోగించడంతో మొత్తం 26 మంది రైతులు గాయాపడ్డారని పంజాబ్ అధికారులు తెలిపారు.

చండీఘడ్ ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :

పంజాబ్ హరియాణా సరిహద్దులో రైతులు, భద్రతా దళాల మధ్య జరిగిన ఉద్రిక్త పరిస్థితుల్లో మరో అన్నదాత ప్రాణాలు కోల్పోయాడు. పోలీసులు కొద్ది రోజుల క్రితం ప్రయోగించిన టియర్ గ్యాస్ కారణంగా ఖనౌరీ సరిహద్దులో ఉన్న దర్శన్ సింగ్(62) అనే రైతు ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. దీంతో గురువారం అర్ధరాత్రి దర్శన్ సింగ్ ఆరోగ్య పరిస్థితి విషమించింది. వెంటనే పట్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు రైతులు. పరిస్థితి విషమించడం వల్ల పాటియాలాలోని రాజేంద్ర ఆసుపత్రికి తరలిస్తుండగా గుండెపోటుతో రైతు దర్శన్ సింగ్ మరణించాడు. భద్రతా దళాలు టియర్ గ్యాస్ ప్రయోగించిన కారణంగానే దర్శన్ సింగ్ మరణించాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. దర్శన్ సింగ్ ఎనిమిదెకరాల భూమి, రూ.8 లక్షల అప్పు ఉందని సమాచారం. ఆయనకు భార్య,

» మిగితా 2లో

15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో

విజిలెన్స్ దాడులు

ఇష్టారీతిన వ్యవహరించిన అధికారులు ఇంటికే..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరిక

జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌పై సమీక్ష

హైదరాబాద్ బ్యూరో, (జనంసాక్షి):

జీహెచ్ఎంసీ, హెచ్ ఎండీఏ పరిధిలో బిల్డింగ్ పర్మిషన్స్ ఫైల్స్ క్లియర్‌గా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. చాలా బిల్డింగ్స్ అనుమతులకు సంబంధించిన ఫైల్స్ కనిపించడం లేదని, ఆన్‌లైన్ లేకుండా ఇష్టారీతిగా పర్మిషన్లు ఇచ్చారని గుర్తించిన ఆయన.. 15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో విజిలెన్స్ దాడులు జరుగుతాయని, ఇష్టాను సారంగా వ్యవహరించిన అధికారులు ఇంటి కిపోతారని హెచ్చరించారు. హెచ్ఎండీఏ కార్యాలయంలో వాటర్ వర్క్స్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జీహెచ్ఎంసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

» మిగితా 2లో

పత్రాల దొంగ... తలసాని పిఏనే

గొర్రెల పంపిణీలో గోల్‌మాల్

- చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకే పత్రాల చోరీ
- చేపల పంపిణీలలో కూడా అక్రమాలు
- మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌ను కూడా ప్రభుత్వం విచారించాలి
- టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్

12

గెలుపే లక్ష్యంగా..

- కలసి పోటీచేయాలన్నదే మా ఉద్దేశ్యం
- బిజెపితో సీట్ల షేరింగ్‌లో సమస్య లేదు
- అమిత్ షాతో భేటీ అనంతరం కుమారస్వామి

12

కర్ణాటక నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీట్ల షేరింగ్ విషయంలో బీజేపీతో ఎలాంటి సమస్యలు లేవని జేడీఎస్ నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు.

నిధులు లేకుండా హామీలెలా అమలు చేస్తారు?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధర్మ సందేహం

బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా లాభం లేదని వ్యాఖ్య

ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
24 ఫిబ్రవరి 2024

ప్రభుత్వ ప్రతినిధికి మల్లు రవి రాజీనామా

హైదరాబాద్,ఫిబ్రవరి23 (జనంసాక్షి) : టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మల్లురవి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా లేఖను సీఎం రేవంత్ రెడ్డికి మల్లురవి పంపించారు. తన రాజీనామాను ఆమోదిస్తారా లేక ఆమోదించకుండానే నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటిస్తారా అనేది సీఎం రేవంత్ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉండనున్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన బూస్టప్‌తో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలు గెలవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. దీనిలో భాగంగానే జిల్లాలో బాగా పట్టున్న అభ్యర్థిని నాగర్ కర్నూల్ జిల్లా నుంచి బరిలో నిలపాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

15 రోజుల్లో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీలో విజిలెన్స్ దాడులు

నిర్వహించారు. ఆన్‌లైన్‌లో లేకుండా ఇచ్చిన అనుమతుల జాబితా తయారు చేయాల్సిందేనని సూచించారు. 'హెచ్ ఎండీఏ వెబ్‌సైట్ నుంచి చెరువుల ఆన్‌లైన్ డేటా ఎందుకు డిలీట్ అవుతోంది. 3,500 చెరువుల డేటా ఆన్‌లైన్‌లో ఉండాల్సిందే. చెరువులు ఆక్రమణకు గురికాకుండా వాటి వద్ద తక్షణమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి' అని అధికారులను ఆదేశించారు.

కమిషనర్లు ఏరీ..?

పురపాలక పరిపాలన శాఖపై సమీక్షలో భాగంగా హైదరాబాద్ నగరంలో పిల్లల కోసం క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలని సీఎం అన్నారు. కొత్తగా ఏర్పడిన 85 మున్సిపాలిటీల్లో కమిషనర్లు లేకపోవడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. వెంటనే ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుతో ఫోన్‌లో మాట్లాడి.. గ్రూప్ 1 అధికారులు కమిషనర్‌లుగా ఉండేలా చూడాలని ఆదేశించారు. కొత్త కార్పొరేషన్లకు ఐఏఎస్‌లను కమిషనర్‌లుగా నియమించాలన్నారు. అలాగే జీహెచ్ ఎంసీలో వయస్సుపైబడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వాలని, బీమా అంశాలు పరిశీలించాలని చెప్పారు.

తాగునీటి కోసం ప్రణాళికలు

హైదరాబాద్ నగరానికి మంచి నీటి కొరత లేకుండా చూడాలని, స్థానిక చెరువులను స్టోరేజీ ట్యాంకులుగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ, రంగనాయక సాగర్ నుంచి హైదరాబాద్‌కు తాగు నీటి సరఫరా అయ్యేలా ప్రణాళిక రచించాలన్నారు. ఔటర్ రింగు రోడ్డు బయట ఉన్న చెరువులను క్లస్టర్లుగా విభజించాలని, వచ్చే 50 ఏళ్ల తాగునీటి అవసరాల కోసం ప్రణాళికలు రచించాలని ఆదేశించారు.

పదేళ్లుగా మేడారం నిర్లక్ష్యం

- కుంభమేళా తరహాలో మహాజాతరను గౌరవించాలి
- అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాలి
- ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి : సీఎం రేవంత్ రెడ్డి
- అమ్మవార్లను విస్మరించడంతోనే కేసీఆర్ ఓడారని వ్యాఖ్య

కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు.. సమ్మక్క- సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు.. మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం నాడు పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ... సమ్మక్కను దర్శనం చేసుకోకపోవడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకున్నారని.. బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలన్నీ మేం ఇక్కడి నుంచే ప్రారంభించాం. 'హాథ్ సే హాత్ జోడో యాత్ర' ఇక్కడి నుంచే ప్రారంభించా. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లు మంజూరు చేశాం అని చెప్పారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో చూశాను. కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తోంది. వందల

కోట్లు విడుదల చేసింది. దక్షిణాది కుంభమేళా మేడారం జాతరకు మాత్రం కేవలం రూ.3 కోట్లు కేటాయించింది. తెలంగాణ ను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందనేందుకు ఈ జాతర పట్ల వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. అయోధ్యలో రాముడిని దర్శించుకోవాలని ప్రధాని మోదీ, అమిత్ షా చెప్పారు. ఆ మాదిరిగానే మేడారం జాతరను వారిద్దరూ వచ్చి దర్శించుకోవాలి. వారిని అధికారిక హోదాలో స్వాగతం పలికే బాధ్యతను నేను, మంత్రివర్గం చూసుకుంటాం అన్నారు. మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేమంటూ కిషన్ రెడ్డి ఆదివాసీలను అవమానించొద్దన్నారు. సీఎం కేసీఆర్ మేడారం సందర్శించుకోకపోవడం వల్ల భారీ మూల్యం చెల్లించుకున్నారు. భవిష్యత్తులో మీకూ అదే పరిస్థితి వస్తుందని కిషన్ రెడ్డికి చెబుతున్నానని అన్నారు. కేంద్రం ఉత్తర, దక్షిణ భారతం అంటూ వివక్ష చూపడం మంచిది కాదు. దక్షిణ భారత్‌లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా మేడారం జాతరకు గుర్తింపు ఉందన్న విషయం మరువరాదన్నారు.

మార్చి 2న మరో 6వేల ఉద్యోగాల భర్తీ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) :

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని, రైతులకు ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీనిపై బ్యాంకులతో చర్చిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలోనే రైతులకు మంచి శుభవార్త చెప్పబోతున్నామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.పది లక్షలకు పెంచామని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతిహామీని అమలు చేస్తామని పునరుద్ఘాటించిన ఆయన.. అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని వెల్లడించారు. 6,956 మంది స్టాఫ్ నర్సుల నియామకం, 441 సింగరేణి ఉద్యోగులు, 15 వేల పోలీసు, ఫైర్ డిపార్టుమెంట్ ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. మార్చి 2వ తేదీన మరో 6 వేలపైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామన్నారు. రెండు లక్షల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పామో దానికి తగినట్లు 25 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. వాటిని ప్రజలకు కనిపించేలా.. కుళ్లుకుంటున్న వారికి వినిపించేలా ఎల్‌బీ స్టేడియంలో నే వేలాది మంది సమక్షంలో వారికి నియామక పత్రాలు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు. ఉద్యోగాలు ఇచ్చినా ఇవ్వలేదంటూ మామాఅల్లుళ్లు,తండ్రీకొడుకులు తమ ప్రభుత్వంపై గోబెల్స్‌లా అబద్ధపు, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. గ్రామీణ ప్రాంతాల్లో యువకులకు ఉద్యోగాలు కల్పించేందుకు పది స్కిల్ యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

గద్దెల వద్ద కేంద్రమంత్రి ముండాతో కలసి పూజలు

ములుగు, ఫిబ్రవరి23 (జనంసాక్షి) : రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ , కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు. దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. 'నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు రావడం నా అదృష్టం' అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. కాగా.. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గద్దెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో

అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా.. నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరుగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.

ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లలో కేంద్ర ఎన్నికల సంఘం బిజీగా ఉంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటిస్తున్నారు. ఆయా చోట్ల ఎన్నికలు నిర్వహించేందుకు పరిస్థితులను అంచనా వేస్తున్నారు. తగువిధంగగా సూచనలు చేస్తున్నారు. పలువురు అధికారులను బదిలీ చయిస్తున్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో అధికారులు పర్యటిస్తున్నారు. తర్వాత ఉత్తర ప్రదేశ్ , జమ్ము కశ్మీర్‌లో పర్యటిస్తారు. అన్ని రాష్ట్రాల్లో అధికారుల పర్యటన మార్చి 13వ తేదీ లోపు ముగియనుంది. 13వ తేదీ తర్వాత ఏ క్షణమైన లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రాల్లో ఉన్న చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్లతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంల తరలింపు, భద్రతా దళాల మోహరింపు, సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర అధికారులు స్పష్టం చేశారు. లోక్ సభ ఎన్నికల్లో ఆర్టిఫిషీయల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకోవాలని కేంద్ర అధికారులు భావిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఏఐ సేవలను వినియోగిస్తారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారంపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దృష్టిసారించారు. ఆ సమాచారం తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎన్నికలు జరిగే సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఉంటే ఆ కంటెంట్ వెంటనే తొలగిస్తారని పేర్కొన్నారు. పార్టీ లేదంటే అభ్యర్థి నిబంధలను ఉల్లంఘిస్తే వారి అకౌంట్లను సస్పెండ్ చేయాలని, లేదంటే ఖాతా బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫామ్‌లను కోరతామని తేల్చిచెప్పారు. తప్పుడు సమాచారంపై ప్రత్యేక దృష్టిసారిస్తారు. సున్నిత ప్రాంతాల్లో ఆ సమాచారం ప్రభావం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఆ వార్త నిజమో, అబద్ధమో ఫ్యాక్ట్ చెక్ చేసి ప్రజలకు తెలియజేస్తామని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రభుత్వము
రోడ్లు & భవనాల శాఖ కార్యాలయము
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
NIT నెంబర్: EE(R&B) /CBD/DB/HD/ e- ప్రొక్యూర్మెంట్ 23-24/1041. Dt:22-02-2024.
నిర్వహణ మరియు మహమ్మతులు 5 పనులు రూ. 14,15,493 అంచనా వ్యయంతో చేపట్టుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ షెడ్యూళ్ళు తేది 22-02-2024 మ. 1-30 నిముషాల నుంచి లభించును. టెండర్ షెడ్యూళ్ళు తేదీ. 26-02-2024 మ. 1-30 వరకు సమర్పించాలి.
పూర్తి వివరములకు https //tender.telangana. gov. in వెబ్సైట్ చూడండి.
సం/- కార్యనిర్వహణ ఇంజనీర్ (ఆర్ & బి) సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
DIPR No.2790-DP/CL/ADVT/1/2023-24

లాస్యనందితది ముమ్మాటికీ ప్రమాదమే

సోషల్ మీడియాలో వదంతులను నమ్మొద్దు : ఎస్పీ సంజీవరావు

సంగారెడ్డి,ఫిబ్రవరి23 (జనంసాక్షి)

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత కారు డ్రైవర్ ఆకాశ్‌పై కేసు నమోదు చేసినట్లు సంగారెడ్డి జిల్లా పోలీసులు తెలిపారు. కారు ప్రమాదం ఘటనపై లాస్య నందిత సోదరి నివేదిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. డ్రైవర్ ఆకాశ్‌పై 304ఏ సెక్షన్ కింద పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా కారు నడిపాడని లాస్య సోదరి నివేదిత తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అతి వేగంగా కారు నడిపి లాస్య మృతికి కారణమయ్యాడని ఆమె అన్నారు. ఈ ప్రమాద ఘటనపై సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవరావు మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో లాస్య నందితతో పాటు ఆమె డ్రైవర్ ఆకాశ్(24) ఉన్నాడు. సదాశివపేటలోని దర్గాకు వెళ్లేందుకు ఎమ్మెల్యే లాస్య నందిత తన ఇంటి నుంచి శుక్రవారం తెల్లవారుజామున బయల్దేరారు. తెల్లవారుజామున 4:58 గంటల సమయంలో శామీర్‌పేట టోల్ ప్లాజా వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపైకి ప్రవేశించారు. సుల్తాన్‌పూర్ ఎగ్జిట్ సమీపంలో ఉదయం 5:30 గంటల సమయంలో ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే కారు ఢీకొట్టింది. దీంతో కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ప్రమాదం జరిగిన సమయంలో లాస్య నందిత బతికే ఉన్నారు. ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు కోల్పోయారు. పీఏ ఆకాశ్ ఎడమకాలు విరిగి పోయింది. అతను శ్రీకర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఏఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఇది రోడ్డు ప్రమాదమే అని పోలీసులు తేల్చారు. ఎమ్మెల్యే లాస్య కారు ప్రమాదం.. డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని స్పష్టం చేశారు తెల్లవారుజామున ఎమ్మెల్యే లాస్య ఇంటి నుంచి బయలుదేరినట్లు వివరించారాయన. ఆ తర్వాత 4 గంటల 58 నిమిషాలకు ఎమ్మెల్యే లాస్య కారు.. శామీర్ పేట టోల్ ప్లాజా క్రాస్ చేసినట్లు రికార్డ్ ఉందని.. అక్కడే ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కినట్లు వెల్లడించారు. అక్కడి నుంచి సుల్తాన్ పూర్ ఎగ్జిట్ సమీపంలో.. ఉదయం 5 గంటల 38 నిమిషాలకు ముందు వెళ్తున్న వాహనాన్ని ఎమ్మెల్యే లాస్య కారు ఢీకొన్నదని.. ఆ వెంటనే పక్కనే ఉన్న రైలింగ్ ను వేగంగా ఢీకొట్టినట్లు స్పష్టం చేశారు.

అధికార లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు

ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. లాస్య నందిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీఎంతో పాటుగా మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లాస్య నందిత భౌతికకాయానికి నివాళు లర్పించారు. యువ ఎమ్మెల్యే ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఏడాదిలోపే సాయన్న, ఆమె కుమార్తె మరణించడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు. మారేడుపల్లిలోని శ్మశానవాటికలో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. ఇంటి నుంచి మారేడ్ పల్లి శ్మశాన వాటిక వరకు అంతిమయాత్ర సాగింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని.. లాస్యకు తుది వీడ్కోలు పలికారు. ఇంటి నుంచి బయలుదేరిన అంతిమయాత్రలో మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మరో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిలు.. లాస్య పాడె మోశారు. అభిమానులు ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. లాస్య అమర్ రహే అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే లాస్య మరణం వార్త తెలిసినప్పటి నుంచి హరీశ్ రావుతోపాటు ఇతర నేతలు అన్నీ దగ్గరుండి చేశారు. పటాన్ చెరు ఆస్పత్రి నుంచి ఉస్మానియాకు రావటం.. పోస్టుమార్టం.. ఆ తర్వాత ఇంటికి తీసుకురావటం.. అంతిమ యాత్ర, అంత్యక్రియలు వరకు దగ్గరుండి పర్యవేక్షించారు.

పోస్ట్ మార్టమ్ రిపోర్టులో ఏముంది?

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి తెలిసిందే. నందిత మృతదేహానికి గాంధీ ఆస్పత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు. అయితే ఆమె తలకు తీవ్ర గాయ మైనట్లు పోస్టుమార్టం రిపోర్టులో వెల్లడైంది. ఎడమ కాలు ఎముక, దవడ ఎముకతో పాటు ఛాతీ ఎముకలు పూర్తిగా విరిగిపోయాయి. ఆరు దంతాలు కూడా ఊడిపోయాయని వైద్యులు తెలిపారు. సీటు బెల్ట్ ధరించి ఉంటే గాయాలు తక్కువగా అయ్యేవి అని వైద్యులు పేర్కొన్నారు. శవపరీక్ష పూర్తి చేసిన వైద్యులు.. ఆమె భౌతికఖాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

వాజేడు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

వాజేడు (జనంసాక్షి) : ములుగు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. లారీని వ్యాన్ ఢీ కొట్టడంతో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన వాజేడు మండలం జగన్నాథపురం వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. మృతుల్లో ఒకరు సీఆర్పీఎఫ్ జవాన్ తిరుమల్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

యువతను మద్యానికి బానిసలంటారా ?

చేసిన ఓ సభలో పాల్గొని మాట్లాడారు. 'వాళ్లు నరేంద్ర మోదీని దశాబ్దాలుగా దూషిస్తున్నారు. కానీ ప్రస్తుతం వాళ్లు తమ అసహనాన్ని ప్రజల మీద చూపిస్తున్నారు. వాళ్లు కనీసం తెలివి లేకుండా ఉత్తరప్రదేశ్ యువతను మద్యం బానిసలు అంటూ నిందిస్తున్నారు. వారణాసి యువతపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్ర ఉత్తరప్రదేశ్‌లో కొనసాగుతున్న సమయంలో వారణాసిలో యువత మద్యం తాగి రోడ్డు మీద పడి ఉన్నారని వ్యాఖ్యానించారు. రాహుల్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ తీవ్రంగా ఖండించారు. 'ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్ అభివృద్ధి చెందుతోంది. కాంగ్రెస్ కుటుంబానికి చెందిన యువరాజు(రాహుల్ గాంధీ) యూపీ యువతను మద్యం బానిసలు అన్నారు. ఇదేం భాష. ఇండియా కూటమి యూపీ యువతను అవమానించిన తీరును ఎవరూ మర్చిపోరు. వారసత్వంగా వచ్చి ఆ వ్యక్తి(రాహుల్ గాంధీ) దేశంలోని సామాన్య ప్రజలకు ప్రమాదకారి. తెలివిలేనివారు మాత్రమే నా వారణాసి యువతను మద్యం బానిసలు అని పిలుస్తారు.

పలువురు ఐఎఎస్‌లకు స్థానచలనం

కార్యదర్శిగా శైలజ రామయ్యర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేశారు. సిద్ధిపేట నూతన కలెక్టర్ గా కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని నియమించారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను జనగాం జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు. అలాగే జనగామ జిల్లా కలెక్టర్ శివలింగయ్యను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుత పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి బాధ్యతలను అదనంగా అప్పగించింది. ఇంతకాలం ఆ బాధ్యతలు అదనపు హోదాలో చూస్తున్న సునీల్ శర్మను అక్కడి నుంచి రిలీవ్ చేసింది రాష్ట్ర సర్కార్.

నిరసనలో ఆగిన రైతు గుండె

కుమార్తె, కుమారుడు ఉన్నారు. 15 రోజుల క్రితమే దర్శన్ సింగ్ కుమారుడికి వివాహం జరిగింది. దర్శన్?సింగ్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైతు నేతలు డిమాండ్ చేశారు. దర్శన్ సింగ్ కుటుంబానికి పరిహారం ఇవ్వాలని తెలిపారు.

వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తేనే అంత్యక్రియలు

మరోవైపు కర్షకుల ఆందోళనల్లో మరణించిన యువరైతు శుభకరణ్ సింగ్ మృతికి కారణమైనవారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని మరోసారి రైతు నేతలు డిమాండ్ చేశారు. అంతవరకు శుభకరణ్ సింగ్ మృతదేహానికి దహన సంస్కారాలు జరగవని అన్నారు. మృతుడు శుభకరణ్ సింగ్ కుటుంబానికి రూ. కోటి పరిహారం, అతడి సోదరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ ప్రకటించిన కొన్ని గంటలకే రైతు నేతలు ఈ ప్రకటన చేయడం గమనార్హం.

జోరు మీద రేవంత్ సర్కార్..!

పోరాడి వారు నేలకొరిగారు. అందుకే వందల ఏళ్లయినా వారిని దేవుళ్లుగా కొలుస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. గత పదేళ్లుగా పాలకుల నిరంకుశ ధోరణులపై కొట్లాడాం. తద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. మాది ప్రజల అజెండా. మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్నే విధానాలుగా రూపొందించి పరిష్కారం కోసం పనిచేస్తామని రేవంత్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీని కళ్లకు కట్టినట్టు చూపాం. విద్యుత్ విషయంలో గత ప్రభుత్వ తప్పులను ప్రజల ముందు ఉంచాం. కేసీఆర్ అవినీతిపై సీబీఐకి ఇవ్వాలని భాజపా కోరుతోంది. పదేళ్లుగా కేంద్రంలో ఉన్నది భాజపా ప్రభుత్వమే. సీబీఐ, ఈడీ, ఐటీ.. భాజపా చేతుల్లో ఉన్నా కేసీఆర్‌పై ఒక్క కేసూ పెట్టలేదు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేపట్టలేదు. గతంలో కేంద్రానికి ఫిర్యాదు చేసినా విచారణ చేయలేదు. న్యాయ విచారణ నిర్ణయం తీసుకున్న తర్వాత భాజపా సీబీఐ విచారణ కోరుతోంది. త్వరలో విశ్రాంత హైకోర్టు లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరుపుతాం అని అన్నారు. భాజపా, భారాస మధ్య సమన్వయం, అవగాహన ఉంది. ఏడు సీట్లు కేసీఆర్, 10 సీట్లలో భాజపా ఎన్నికలకు వెళ్తున్నాయి. రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై త్వరలో శుభవార్త చెబుతాం. మార్చి 2న మరో 6 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. త్వరలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమించి.. జర్నలిస్టుల సమస్యల్ని పరిష్కరిస్తాం అని వెల్లడించారు. ఈనెల 27వ తేదీన మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ ప్రకటించారు. ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. సమ్మక్క - సారలమ్మ ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. జాతరకు 18 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వచ్చారని తెలిపారు. సమ్మక్క - సారలమ్మలను నమ్ముకున్న జనం కోసం వారు అప్పటి పాలకులతో కొట్లాడి అమరులయ్యారని అన్నారు. తాము కూడా అమ్మవార్లనే స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తమ ఎజెండాతో ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

నిధులు లేకుండా హామీలెలా అమలు చేస్తారు?

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలగొద్దు

- వేసవి కార్యాచరణపై ఎండీ సుదర్శన్ రెడ్డి సమీక్ష
- నీటి కొరత, లో ప్రెజర్ ఫిర్యాదులకు ప్రాధాన్యం
- డిమాండ్ ను బట్టి అదనపు ఫిల్లింగ్ స్టేషన్లు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : తాగునీటి సరఫరాలో ఇబ్బందులు కలగొద్దని జలమండలి అధికారులకు ఎండీ సుదర్శన్‌రెడ్డి ఆదేశించారు. జలమండలి ఎండీ సుదర్శన్‌రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఈ సమీక్షలో తాగునీటి సరఫరా, ఇతర అంశాలపై ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఎండీ మాట్లాడుతూ రాబోయే 5 నెలలకు తాగునీరు సరఫరా చేసేందుకు క్షేత్ర స్థాయిలో మైక్రో లెవల్ ప్లాన్స్ రూపొందించుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి అదనపు జలాలను తరలించడానికి ఎమర్జెన్సీ పంపింగ్ కోసం ఏర్పాట్లు మొదలు పెట్టినట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాలకు కేటాయించే నీటి సరఫరాలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఏ ప్రాంతంలోనైనా సప్లైలో తక్కువ నీరుంటే.. సర్దుబాటు చేసే లాగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సరఫరా చేసేటప్పుడు సమయ పాలన పాటించాలన్నారు. ఒకవేళ అందులో ఏవైనా ఇబ్బందులుంటే ముందుగా ప్రజలకు సమాచారమివ్వాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో లైన్ మెన్లు గైర్హాజరైన పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరానికి సరిపడా వాల్వులను, జంక్షన్లు, తదితర సామగ్రిని సెంట్రల్ స్టోర్ లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సంబంధిత జీఎంను ఆదేశించారు. తాగునీటి సరఫరా, నీటి కొరతలో ప్రెజర్ సమస్యలపై వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. వాటి పర్యవేక్షణ, పరిష్కారానికి ప్రత్యేక బృందాల్ని సీజీఎంల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలన్నారు. పవర్ కట్స్ ఉంటే ఇతర సమయాల్లో నీటి సరఫరా చేయాలన్నారు.

వేసవిని దృష్టిలో పెట్టుకుని డిమాండును అంచనా వేసి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు ప్రణాళికలు వేసుకోవాలన్నారు. నగరంలో ఇప్పటికే 72 ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్లు ఉండగా.. డిమాండ్ ని బట్టి అదనపు ఫిల్లింగ్ స్టేషన్ కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. ప్రతి జీఎం.. సక్రమ నీటి సరఫరాకు ట్రాన్స్ మిషన్ అధికారుల సమన్వయంతో ఇన్ ఫ్లో ను పర్యవేక్షించాలని తెలిపారు. తాగునీటి సరఫరా సమయాల్లో కొంత మంది మోటార్లతో నీటిని తోడుతున్న ప్రాంతాల్లో లో-ప్రెజర్ సమస్యలు వస్తున్నాయని.. వీటిని నివారించడానికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కు ఆదేశించారు. ఈ సమావేశంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-1 అజ్మీరా కృష్ణ, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ ఆపరేషన్స్-2 స్వామి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గ్యానేందర్ రెడ్డి, జీఎంలు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్‌కు భారతరత్న ఇస్తారు
ఢిల్లీలో రైతుఉద్యమాన్ని అణచివేస్తారు

- ఇదీ మోడీ ద్వంద్వ నీతి
- సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు
- ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేయాలి : కేంద్ర కమిటీ సభ్యులు

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : 'ఎంఎస్ స్వామినాథను భారతరత్న ఇస్తారు.. ఢిల్లీలో రైతాంగ ఉద్యమాన్ని అణచివేస్తారు. ఇది మోడీ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం. అంబేద్కరు దండ వేస్తారు. సంత్ రవిదాస్కు దండం పెడతారు. కుల వ్యవస్థను కాపాడే సనాతన ధర్మాన్ని సమర్థిస్తారు. ఈ ద్వంద్వ నీతిని ప్రజలు అర్థం చేసుకోకుండా కార్పొరేట్ మీడియా, ఆర్ఎస్ఎస్ అనుయా యుల ద్వారా విస్తృత ప్రచారం చేస్తారు' అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు విమర్శించారు. రెండురోజుల పాటు జరగనున్న సీపీఐ (ఎం) రాష్ట్ర విస్తృత సమావేశం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కొంత మెరుగైన స్థానాలను సాధించిందని చెప్పారు. దానిద్వారా పార్లమెంటు ఎన్నికల్లో పాగా వేయాలని చూస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో ఆ పార్టీ బలపడకుండా, దాని ఆశలు నెరవేరకుండా చేయడమే ముఖ్య కర్తవ్యమన్నారు. తమ బలాన్ని బట్టి ఒక్క స్థానంలోనే పోటీ చేసి మిగతా స్థానాల్లో బీజేపీని ఓడించే ఇండియా కూటమిలోని భాగస్వామ్య పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని చెప్పారు. తద్వారా బీజేపీ విధానాలను ఎండగట్టాలని నిర్ణయించామన్నారు. బీజేపీ పీడను వదిలించుకుంటేనే దేశానికి మేలు కలుగుతుందన్నారు. కేంద్రం పదేండ్లలో తెలంగాణకు చేసిన అన్యాయంపై శ్వేతపత్రం ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్రం విధానాలను నిరసిస్తూ కర్నాటక సీఎం సిద్ధరామయ్య, కేరళ సీఎం విజయన్ ఢిల్లీలో ధర్నా చేశారని గుర్తు చేశారు. ఇండియా కూటమిలోని పార్టీలను కలుపుకొని పోవాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు.

ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు వేయాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండింటిని అమలు చేసిందనీ, మరో రెండు ఈనెలాఖరులో అమలు చేయాలని నిర్ణయించిందని చెప్పారు. మిగతా గ్యారంటీల అమలు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. ఖజానా ఖాళీ అయ్యిందనే పేరుతో వాటిని అమలు చేయకుండా ఉండడం సరైంది కాదని చెప్పారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు టి జ్యోతి, జాన్వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తగ్గ తనయుడు..
అన్నకు తగ్గ తమ్ముడు దుద్దిల్ల శ్రీనుబాబు

- అన్న శ్రీధర్ బాబు గెలుపులో 'కీ' రోల్
- మంథని నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్న శ్రీను బాబు

మంథని (జనంసాక్షి) : తండ్రికి తగ్గ తనయుడు.. అన్నకు తగ్గ తమ్ముడిగా దుద్దిల్ల శ్రీను బాబు అనతి కాలంలోనే పేరుగాంచారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాద రావు తనయుడు దుద్దిల్ల శ్రీను బాబు తన అన్నయ్య దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని ఎమ్మెల్యేగా గెలుపు కోసం తన వంతు కృషి చేశారు. ముఖ్యంగా శీను బాబు యువతకు ప్రాధాన్యత ఇవ్వడం, ఏ చిన్న కార్యకర్త, సామాన్య జనం ఫోన్ చేసిన వెంటనే ఫోన్ రెస్పాండ్ అయి సమస్యను తెలుసుకొని ఆ సమస్యను పరిష్కరించి మళ్లీ తిరిగి వారికి ఫోన్ చేసి పని అయిపోయిందని చెప్పడం గమనిస్తే శ్రీను బాబు కు ప్రజల పట్ల కార్యకర్తల పట్ల ఉన్న బాధ్యతను గుర్తుచేస్తుంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దుదిల్ల శ్రీను బాబు పోటీ చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగిన.. ఆ వార్తలను శ్రీనుబాబు సున్నితంగా ఖండించారు. అన్నకు తోడుగా మంథని నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటూ వారి సేవకే మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలుపడం విశేషం. ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా దుదిల్ల శ్రీధర్ బాబు గెలుపు లో ఆయన తమ్ముడు దుద్దిల్ల శ్రీనుబాబు కీలక పాత్ర పోషించి అందర్నీ ఆకర్షించారు. తనదైన రాజకీయ వ్యూహాలతో రాజకీయ ప్రత్యర్థులకు చెక్ పెట్టి కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఓట్లు రాబట్టడంలో సఫలీకృతం అయ్యారు. అంతే కాకుండా ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక మంత్రి పదవులు నిర్వహిస్తున్న శ్రీధర్ బాబు రాష్ట్ర రాజధానిలో బిజీగా ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహిస్తుంటే మంథని నియోజవర్గం ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు ఏలాంటి సమస్యలు రాకుండా శ్రీనుబాబు నియోజకవర్గంలో పర్యటిస్తూ, వారికి అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ మంథని నియోజక వర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారు. కాగా నేడు శనివారం దుద్దిళ్ళ శ్రీను బాబు పుట్టినరోజు సందర్భంగా మంథని నియోజక వర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బర్త్డే వేడుకలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

విజయ సంకల్ప యాత్రతో రాష్ట్రరాజకీయాల్లో పెనుమార్పులు

- బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో బిజెపి నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర పెనుమార్పులు తీసుకొస్తుందని బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కే.లక్ష్మణ్ చెప్పారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బిజెపి నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్రకు పార్టీలకు అతీతంగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారని వివరించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వేరువేరు పార్టీలకు ఓటేసినప్పటికీ ప్రజలు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మోదీ కోసం మేమున్నామంటూ కదులుతున్నారని.. రాష్ట్రంలో అత్యధిక ఎంపీ స్థానాలు బిజెపికే వస్తున్నాయని ధీమా వ్యక్తం చేశారు. యాత్ర సాగుతున్న ప్రతి పల్లెలోని ప్రజలు దివ్యమైన రామ మందిర నిర్మాణాన్ని పూర్తి చేసిన మోదీకే మద్దతని స్పష్టంగా చెబుతున్నారన్నారు. పదేండ్ల నరేంద్ర మోదీ పాలనలో అభివృద్ధి కనిపిస్తోంది. గ్రామ పంచాయతీలకు కేంద్రం నిధులిస్తున్నట్లు సర్పంచులు కూడా చెప్పడం మోదీ పాలనకు గీటురాయి వంటిదన్నారు. ఈ విజయ సంకల్ప యాత్ర రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకొని రావడం ఖాయమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి చిట్టా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న విధానాలను విజయ సంకల్ప యాత్రలో ప్రజలకు వివరిస్తూ వారి జాగృతం చేస్తున్నట్లు చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకుంటున్నాయిన పనిలేని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయించడంపై డాక్టర్ కే.లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలానే ప్రజలను దృష్టి మళ్లించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, విజయ సంకల్ప యాత్రలో ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేకనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అవినీతి, కుంభకోణాలు, వంశపారపర్య రాజకీయాలు, కుటుంబ రాజకీయాలు, మైనారిటీ బుజ్జగింపు రాజకీయాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు, హిందువుల మనోభావాలను దెబ్బతీసే రాజకీయాలు పాల్పడడం తప్ప వేరే ఏం లేదని తీవ్రంగా దుయ్యబట్టారు. తలతోక లేని కుటుంబ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు, అవినీతిలో పేరుకపోయిన పార్టీలు, బెయిల్ మీద బయట తిరుగుతున్న నాయకులందరూ కలిసి ఒక కూటమిగా ఏర్పడి మోదీని మూడోసారి ప్రధానిగా కాకుండా నిలువరించాలని కుట్ర పన్నుతున్నా.. ప్రజల ఆశీస్సులతో అధిగమించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి తెలంగాణలో మోదీ గెలుపు ఆపాలని కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తునక్నా.. విజయ సంకల్ప యాత్ర రథ చక్రాల కింద బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నలిగి పోతాయని జోస్యం చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ధరణి, ఇసుక మీదదోపిడి చేసిన బీఆర్ఎస్ నాయకుల అవినీతిని కక్కిస్తామని చెప్పి ఇప్పుడు లోపాయికారి ఒప్పందాలు చేసుకొని దిగజారు రాజకీయాలు చేస్తున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి దోపిడిని బయట పెడ్తామని ఎన్నికల సమయంలో ప్రస్తావించిన కాంగ్రెస్ నాయకులు అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని కాపాడే ప్రయత్నాలు చేయడం దగాకోరుతనానికి పాల్పడున్నారని విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు, దళితులకు ఇచ్చిన భూములు లాగేసుకొని ప్రాజెక్టుల పేరు మీద పెట్టుబడుదారుల చేతిలో పెట్టింది. వాటి మీద కాంగ్రెస్ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. చేవెళ్ల పార్లమెంటులోని సీతారామపూర్ గ్రామంలోని 1,110 ఎకరాల దేవాలయ భూమిని గత బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యాపారవేత్తలకు అప్పనంగా అప్పజెప్పిందని, రాముడి భూములను కూడా కాపాడడం లేదని అక్కడి ప్రజలు వాపోతున్నా దేవాలయ భూముల మీద కాంగ్రెస్ ప్రభుత్వం ఊసెత్తడం లేదన్నారు. భారతీయ జనతా పార్టీ తరుపున రాబోవు రోజుల్లో దేవాలయ భూముల మీద ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. రెండు నెలలు గడిచినా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలపై విధాన పరమైన నిర్ణయాలు తీసుకోలేదు. ఇందిరమ్మ ఇళ్ల ఊసే లేదు...రైతు బంధు పూర్తిస్థాయిలో రైతులకు అందలేదని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేయడం లేదన్నారు.

లాస్యనందిత మృతి పట్ల దిగ్భ్రాంతి

కంటోన్మెంట్ యువ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే రాజకీయాల్లో రాణించి.. తాను ఎమ్మెల్యేగా పని చేస్తున్న కాలంలో కార్పొరేటర్ గా పనితీరులో ఆకట్టుకున్నారని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికై ఎంతో రాజకీయ భవిష్యత్ ఉన్న లాస్య అకాలమరణం కలిచి వేసిందన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

క్షమించండి నాన్న..! బావ లేనిదే నేను లేను

- బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థిని ఆత్మహత్య
- బాసర త్రిబుల్ ఐటీ లో ఆగని ఆత్మహత్యలు
- కంటతడి పెట్టిస్తోన్న సూసైడ్ నోట్



బాసర, ఫిబ్రవరి 24 (జనం సాక్షి) నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో విషాదం చోటుచేసుకుంది. పీయూసీ మొదటి సంవత్సరం చదువుతున్న శిరీష (17) బలవన్మరణానికి పాల్పడింది. ఆమె ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారం కారణంగా పోలీసులు చెబుతున్నారు. ఈ విషాద ఘటన గురువారం (ఫిబ్రవరి 22) చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సంగారెడ్డి జిల్లా మనూరు మండలం దవ్వూరుకు చెందిన తెనుగు శిరీష బాసర ట్రిపుల్ ఐటీలో పీయూసీ ఫస్టియర్ చదువుతుంది. బుధవారం తన ఇంటి నుంచి బయల్దేరిన శిరీష గురువారం వర్సిటీకి చేరుకుంది. అదే రోజు రాత్రి హాస్టల్‌లోని తన గది (రూం నెం 117)లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన హాస్టల్ సిబ్బంది బాలికను క్యాంపస్ హెల్త్‌సెంటర్‌కి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే బాలిక మృతి చెందిందని నిర్ధారించారు. శిరీష మృతదేహాన్ని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు. వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడినట్టు క్యాంపస్ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని శిరీష గదిని . గదిలో లభ్యమైన సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకుని ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించారు. శిరీష రాసిన సూసైడ్ నోట్‌లో పలు విషయాలు వెల్లడించింది. తాను ప్రాణంగా ప్రేమించిన బావ ఆకాశ్ ఇటీవల ఆత్మహత్య చేసుకున్నట్లు లేఖలో పేర్కొంది. బావ ఆకాశ్ మృతిని తట్టుకోలేకనే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు లేఖలో పేర్కొంది. 'నేను ఇలా చేయడం తప్పని తెలుసు. నన్ను క్షమించండి. మీరు బాధపడతారని తెలుసు. కానీ బావ లేని జీవితం నాకెప్పటికీ శూన్యమే. అందుకే నేను తన దగ్గరికి వెళ్లిపోతున్నా. బావ చావుకు కారణమైన వారిని వదలకండి. అలాగే నా చివరి కోరిక కూడా తీర్చండి. బావ చనిపోయాక చివరిసారి కూడా చూడలేదు. అందుకే నన్నూ బావని దహనం చేసిన చోటే కాల్చండి. ఇదే నా చివరికోరిక. ప్లీజ్ నాన్న మేము బతికి ఉన్నప్పుడు మేము ఎలాగూ కలిసి ఉండలేకపోయాం. కనీసం చనిపోయాక అయినా కలిసి ఉంటాం. ఎవరికో భయపడి నేను చనిపోవడం లేదు. నాకు బావ ప్రేమ కావాలి. బావ లేకుండా ఉండలేను. నాకు నువ్వు, అమ్మ ఎంతో.. బావ కూడా అంతే నాన్న. తమ్ముడిని బాగా చూసుకో. అమ్మ జాగ్రత్త' అని శిరీష సూసైడ్ నోట్‌లో రాసింది.

కుమార్తె రాసిన సూసైడ్ నోట్ చూసి ఆ తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించారు. ఈ విషయం తెలిసి ఉంటే కూతురిని కంటికి రెప్పలా కాపాడుకునే వారం కదా అంటూ వారు విలపించిన తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించాయి.

డీపీఎస్ ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) : హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ రామంతపూర్, బేగంపేట పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో ఒకటో తరగతిలో ప్రవేశం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు 2017 జూన్ 1 నుండి 2018 మే 31వ తేదీ మధ్య జన్మించి ఉండవలెనని చెప్పారు. దరఖాస్తుతోపాటు నేటివిటీ సర్టిఫికెట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రము, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్సును చెత్త చేయాలన్నారు. దరఖాస్తులను మార్చి 12వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు వి వెంకటాయపాలెంలోని ఐడిఓసి భవన్‌లో ఉన్న ఎస్సీ అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

భారాసా ఎమ్మెల్యే లాస్య నందిత దుర్మరణం

- ఓఆర్ఆర్‌పై టిప్పర్.. అనంతరం రెయిలింగ్‌కు ఢీ
- తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి
- డ్రైవర్‌పై కేసు నమోదు.. పలు కోణాల్లో దర్యాప్తు
- నివాళులర్పించిన సీఎం రేవంత్, మాజీ సీఎం కేసీఆర్, ప్రముఖులు
- ప్రభుత్వ లాంఛనాలతో లాస్య అంత్యక్రియలు

పటాన్‌చెరు/అమీన్‌పూర్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : లాస్యనందిత అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆమె కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నందిత తండ్రి సాయన్నతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. లాస్య నందిత మృతిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అతి పిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందారని.. రోడ్డు ప్రమాదంలో అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. మారేడ్‌పల్లిలోని హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు ముగిశాయి.

దివంగత నేత సాయన్న కుమార్తె లాస్య నందిత. గతేడాది ఫిబ్రవరి 19న సాయన్న మృతి చెందారు. ఏడాది కాలంలోనే తండ్రి, కూతురు మృతి చెందడం.. ఆ కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. 1987లో హైదరాబాద్‌లో జన్మించిన లాస్య నందిత.. కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. 2015లో రాజకీయాల్లోకి వచ్చారు. కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2016లో సాయన్నతోపాటు భారాసలో చేరారు. 2016-20 మధ్య కవాడిగూడ కార్పొరేటర్‌గా పనిచేశారు. 2021 జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కవాడిగూడ నుంచి ఓటమి పాలయ్యారు. 2023 ఎన్నికల్లో కంటోన్మెంట్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భాజపా అభ్యర్థిపై 17 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అంతలోనే ఆమె మృత్యు ఒడిని చేరడం అందరినీ కలచివేసింది.

పోలీసుల ముమ్మర దర్యాప్తు

తెల్లవారుజామునే కావడంతో ఈ ప్రమాదంపై పోలీసులు పలు కోణాల్లో ఆరా తీస్తున్నారు. ఇప్పటి వరకూ కారు అదుపుతప్పి రెయిలింగ్‌ను ఢీకొనడంతో ఇంత ఘోర ప్రమాదం జరిగిందని అంతా భావిస్తున్నారు. కానీ తాజాగా కారును పరిశీలించిన పోలీసులు కేవలం రెయిలింగ్‌ను ఢీకొనడం వల్లే ఇంత ఘోర ప్రమాదం జరగలేదన్న అంచనాకు వచ్చారు. రెయిలింగ్‌తో పాటు ముందున్న లారీని సైతం లాస్య నందిత కారు ఢీ కొట్టినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతివేగంగా వచ్చిన కారు ముందున్న వాహనాన్ని ఢీకొట్టినట్లు ఆనవాళ్లు కనిపించాయి. కారు బ్యానెట్ పైభాగం పూర్తిగా ధ్వంసమైంది. కారుకు ఎడమవైపు ఉన్న ముందు చక్రం సైతం పూర్తిగా ధ్వంసమైంది. మీటర్ బోర్డ్ 100 కిలోమీటర్ల స్పీడ్ వద్ద స్టక్ అయినట్లు పోలీసులు గుర్తించారు. నందిత కారు బ్యానెట్ పై భాగంలో అంటుకొని ఉన్న ఇసుక క్లూస్‌ను పోలీసులు సేకరించారు.

మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత అకాల మరణం పట్ల మంత్రి కొండా సురేఖ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఎంతో భవిష్యత్తు ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తనను కలచివేసిందని అన్నారు. నందిత కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

తమిళనాట ఇలవేల్పుగా వెలుగొందిన జయలలిత

అమ్మ క్యాంటీన్ అమ్మ రేషన్ అమ్మ ఇడ్లీ అమ్మ పెరుగన్నం అమ్మ సాంబార్ అన్నం అమ్మ స్టాల్స్ అమ్మ ఫార్మసీ అమ్మ నీళ్లు అమ్మ బేబీ కిడ్స్ అమ్మ లాప్టాప్స్ అమ్మ బ్రాండ్ స్టాల్స్ అమ్మ సిమెంట్స్ అమ్మ కళ్యాణ మండపం అమ్మ స్కూల్ బ్యాగ్స్ ఇందు కలదు అందులేదని సందేహము వలదు తమిళనాడులో కూడా అమ్మే కలదు. అమ్మ ఆ పదం తమిళ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయే పదమే జయలలిత. ఆమె చిరునవ్వు కోట్లాదిమందికి ఓదార్పు తన చల్లని చూపులు తమిళ ప్రజలకు కొండంత ధైర్యం. ఎన్నో అవమానాలను ఆశీర్వాదం గా భావించి జీవితంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని, సినిమా రంగ కథానాయక దగ్గర నుంచి తమిళనాడు రాజకీయ నాయకురాలుగా ఎదిగారు అమ్మ జయలలిత.

తమిళ్ సినిమా కళామతల్లి ముద్దుబిడ్డ తమిళ్ ప్రజల కంచంలో అన్నమయ్యేంతవరకు ఎన్నో కష్టాలను కడగండ్లను ఎదుర్కొని కోట్లాదిమంది తమిళ ప్రజల హృదయాలలో కొలువుతీరిన దేవత తమిళ రాజకీయ రణరంగంలో శివంగిలాగా ఇరుసుకుపడి మూడు దశాబ్దాల తన రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని ప్రజల సంక్షేమ కెరటమై ఎగసేపటి పేద ప్రజల క్షేమానికై అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తమిళ ప్రజల హృదయాలలో అఖండ జ్యోతిగా వెలుగుతున్న అమ్మ జీవిత ప్రస్థానం. 1948 ఫిబ్రవరి 24న మైసూర్ లో జన్మించింది. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన జయలలిత తల్లి చాటు బిడ్డగా పెరిగి సినిమా రంగంలో ప్రవేశించి 1961 నుంచి 1980 వరకు దాదాపుగా తెలుగు తమిళ్ కన్నడ భాషలలో 140 చిత్రాలకు పైగా నటించిన ప్రేక్షకులను మెప్పించింది. 1965లో కథానాయకుని కథ మనసులు మమతలు 19605లో కన్నెపిల్ల 66 లో గూడాచారి 116 గోపాలుడు భూపాలుడు 1967లో చిక్కడు దొరకడు బ్రహ్మచారి సుఖదుఃఖాలు సినిమాల్లో నటించారు 1969లో శ్రీరామ కథ ఆదర్శ కుటుంబం కదలడు వదలడు కొండవీటి సింహం 1970లో కోటీశ్వరులు 1972లో భార్యాబిడ్డలు డాక్టర్ బాబు 1980లో నాయకుడు వినాయకుడు మొదలైన చలనచిత్రాలలో నటించి తనకంటూ ఒక ప్రత్యేకమైన పాత్రను చెరిగిపోని చలనచిత్ర పాత్రలు ఎన్నో పోషించి తదుపరి జీవితాన్ని రాజకీయాలకు అంకితం చేసింది అమ్మ జయలలిత. ఈమె, 1982లో రాజకీయాలలోకి ప్రవేశించి, చివరి శ్వాస వరకు తన జీవితాన్ని ప్రజ సేవకే అంకితం చేసింది. 1982లో ఎం.జి.రామచంద్రన్ (ఎం.జి.ఆర్) స్థాపించిన అన్నా డీఎంకే పార్టీలో చేరారు. ఎం.జి.ఆర్ మరణానంతరం 1989లో పార్టీ నాయకురాలిగా ఎన్నికయ్యారు. 1991, 2001, 2011, 2016 ఎన్నికలలో తమిళనాడు ముఖ్యమంత్రిగా గెలిచారు. 2016 లో మరణించే సమయానికి ఆమె ఆరుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేస్తున్నారు. 1989 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన తొలి మహిళా ప్రతిపక్ష నాయకురాలు, 1991 నాటి రాజీవ్ గాంధీతో కలిసి కాంగ్రెస్ పార్టీతో పొత్తు కుదిరించుకొని అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి 164 అసెంబ్లీ స్థానాలను గెలుచుకుని తమిళనాడుముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. 1998లో భారతీయ జనతా పార్టీ వాజ్పేయితో కలిసి 18 లోక్సభ స్థానాలను గెలుచుకొని కేంద్రంలో బిజెపి ప్రభుత్వ ఆవిర్భావానికి పూనుకున్నారు. 2001 మే నెలలో జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలలో 132 స్థానాలను గెలుచుకొని మరొకసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. 2011 ఏప్రిల్ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి 150 స్థానాలను గెలుచుకొని ప్రజాసేవలో మరింత ప్రభావితంగా భాగస్తులయ్యారు. 2014 లోక్సభ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ పొత్తుతో 37 లోక సభ స్థానాలను తెలుసుకొని మూడవ అతిపెద్ద పక్షంగా అవతరించింది. 2016 శాసనసభ ఎన్నికలలో 134 స్థానాల్లో విజయం సాధించి మరొకసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు 2016 సంవత్సరంలో జరిగిన లోక్సభ ఎన్నికలలో 13 రాజ్యసభ సీట్లు 37 లోక్సభ సీట్లతో మొత్తం 50 మంది తమిళనాడు పార్లమెంట్ సభ్యులుగా ఉండటం జయలలిత రాజకీయ ప్రతిభకు గర్వకారణం. జయలలిత పాలన యొక్క ప్రధాన విజయాలు:గ్రామీణాభివృద్ధి 'గ్రామ సుధారణ పథకం' ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు. మహిళా సాధికారత 'పేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు 'మహిళావిద్య'ఉచిత ల్యాప్‌టాప్ పథకం' ద్వారా విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లను అందించారు. ఆరోగ్యం 'అమ్మ మెడికల్ స్కీమ్' ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందించారు.

జయలలిత వివాదాలు

అవినీతి ఆరోపణలు అధికార దుర్వినియోగంనియంత పాలన పేరుతో 2014 సెప్టెంబర్ 27న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టై 2015 మే 11న నిర్దోషిగా విడుదలై మే 23న సీఎం గా తన పదవి బాధ్యతలను చేపట్టారు. జయలలిత వారసత్వం. తమిళనాడు రాజకీయాలలో ఒక శక్తివంతమైన మహిళా నాయకురాలిగా గుర్తింపు పొందారు. దీనికి గల కారణము తన రాజకీయ గురువు తత్వవేత్త తన అభిమాన హీరో సహనటుడు అయినా ఎం జి.ఆర్ ప్రోత్సహంగా తను ఎప్పుడు చెబుతుండేది. ఎంజీఆర్ పేద ప్రజల ఆశయ సాధనలో స్థాపించిన ఆల్ ఇండియా అన్న ద్రావిడ మున్నేట్ర కజగం పార్టీ కార్యదర్శులు నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగి అన్న దొరై ఆశయ సాధన తో పేద ప్రజలకు ఉపయోగపడే పరిపాలన చేశారు. పేదలు, గ్రామీణ ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా మేలు చేశారు. తమిళనాడు అభివృద్ధికి తనదైన కృషి చేశారు. జయలలిత ఒక సంక్లిష్టమైన వ్యక్తి, ఒకేసారి ప్రశంసలు, విమర్శలకు గురైంది. అయినప్పటికీ, తమిళనాడు రాజకీయాలలో ఒక శక్తివంతమైన శక్తిగా ఆమె చిరస్మరణీయంగా నిలిచిపోతుంది. తమిళనాడులో ఏ అసెంబ్లీలో అయితే తన చేరకొంగును లాగి చెప్పులను వేసి అవమానించారు అదే అసెంబ్లీలో ఘనవిజయం సాధించి ప్రజలను మెప్పించి ప్రజాక్షేమమే తన సంక్షేమంగా భావించి అత్యంత శక్తివంతమైన బలమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తమిళ ప్రజల హృదయాలలో స్థిరస్థాయిగా నిలిచిపోయిన అమ్మ జయలలిత పురచ్చి తలైవి (విప్లవనాయకురాలుగా) తమిళ ప్రజలు తెలుసుకోవడం ఆమె యొక్క రాజకీయ చైతన్యానికి ధీరత్వానికి చిహ్నం. ఆమె యొక్క సినిమా కళ నైపుణ్యానికి గాను 1972 సంవత్సరంలో తమిళనాడు ప్రభుత్వము "కళైమామణ్ "బిరుదుతో సత్కరించింది. అయినప్పటికీ ఆమె జీవితంలో బిరుదులు అవమానాలు రెండిటిని సమానంగా స్వీకరించి ఆ మధ్యేయము ఆశయము మొత్తము తమిళనాడు అభివృద్ధి తమిళ ప్రజల జీవితాలలో వెలుగులను నింపేందుకై తన చివర ప్రాణం వదిలేంతవరకు అంటే 2016 డిసెంబర్ 5 అర్ధరాత్రి 11 గంటల వరకు కూడా ప్రజాసేవకై తన శ్వాస సైతం తపించింది అంటే జయలలిత నిజంగా తమిళ ప్రజల ఆరాధ్య దైవంగా నిత్యం వారి హృదయాలలో అఖండ జ్యోతిలా వెలుగొందుతూనే ఉంది.

(ఫిబ్రవరి 24 జయలలిత జయంతి సందర్భంగా)

పూసపాటి వేదాద్రి
కవి, సాహితీ విశ్లేషకులు
9912197694

గొంతు విప్పాలి! ఎదురించాలి!

దేశంలో ఎలాంటి రాజకీయ విపత్తునైనా ధైర్యంగా ఎదురుకునే ముఖాలు ఇప్పుడు అధికార పక్షంకు కొరకరాని కొయ్య అయ్యాయి. ధైర్యంగా ప్రజల కోసం గొంతు విప్పేవారు కరువు అవుతున్నారు. తెలంగాణ లో బిఆర్ఎస్ ను మట్టికరిపించడానికి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడానికి భయం అంటూ లేని సీఎం రేవంత్ రెడ్డి ముఖమే పని చేసింది అంటే అతిషయోక్తి కాదు! రేవంత్ రెడ్డి ముఖంలో ఎక్కడ కూడా భయం అనే ఛాయలు కనిపించవు! దేశంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే, ప్రియాంకా గాంధీ, సుప్రియ శినేత్, కనహ్య కుమార్, వేణుగోపాల్,లాంటి వాళ్ళ ముఖాల్లోనూ రాజకీయంగా ప్రత్యర్తులను విమర్శించేటప్పుడు, నిజం చెప్పే టపుడు భయం కనిపించదు! ఏ విషయాన్ని అయినా నిర్మొహమాటంగా మాట్లాడుతారు.

అటు బీహార్ లో ఆర్జెడి నేత, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వి యాదవ్ కూడ అంతే, నేను ఎవరికి భయదేది లేదు, లొంగేది లేదు, అనే విధంగానే ఉంటారు. బీజేపీ లో పీఎం నరేంద్ర మోడీ ముఖంలో చాలా మార్పులు కనిపిస్తాయి. అబద్దాన్ని నిజంగా చెప్పేస్తారు. విదేశాల్లో ఒక విధంగా, స్వదేశంలో ఒక విధంగా మాట్లాడుతారు. చీటికి మాటికీ విక్టీం కార్డు మాటలు కనిపిస్తాయి. జనఆకర్షణ మాటలు ఉంటాయి. మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పాయి జీ, మాజీ కేంద్ర మంత్రులు సుష్మ స్వరాజ్, ప్రమోద్ మహాజన్ లాంటి సూటిగా మాట్లాడే వారు ఇప్పుడు బీజేపీ లో లేరు అని పేర్కొనవచ్చు, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, మాజీ ఎంపీ మహువా మొయిత్ర లాంటి వారి ముఖంలోనూ ఒక విషయం మాట్లాడేటప్పుడు ఎక్కడ కూడ రాజీ ధోరణి ఉండదు! ముఖంలో ఎక్కడ కూడ భయం ఉండదు! తమిళనాడు లో సీఎం స్టాలిన్ కొడుకు ఉదయనిది కూడ అంతే, మహారాష్ట్ర లో మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే అలాగే ఉంటారు. ఝార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరైన్,కాంగ్రెస్ లో మాజీ కేంద్ర మంత్రి కాకా గడ్డం వెంకట స్వామి అలాగే ఉండే వారు! ఏదైనా చెప్పడానికి వెనుకాడే వారు కాదు! ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం గా పని చేసిన వైఎస్.రాజశేఖర్ రెడ్డికి కూడ ముక్కు సూటి మనిషిగా పేరు ఉంది. రాజకీయాల్లో ఇలాంటి భయం లేని, తాము జనం కు ఏమైనా చేయగలం అనే, తమ మీద తమకు నమ్మకం ఉండి, ప్రజల్లో విశ్వాసం కలిగించిన, కలిగిస్తున్న నేతలు ఎందరో ఉన్నారు. కమ్యూనిస్ట్ పార్టీ ల్లో ఇలాంటి వారి సంఖ్య ఎక్కువే తెలంగాణ అటు ఆంధ్రప్రదేశ్ కు ఒకే ఒక్కడుగా ఉన్న కొత్తగూడెం ఎమ్మెల్యే,అసెంబ్లీ లో సిపిఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు లాంటి వారు ఉన్నారు. సిపిఐ జాతీయ నేత కే.నారాయణ, అజిజ్ పాషా, భూపేష్ గుప్త, రజబ్ అలీ, గుండ మల్లేష్,లాంటి, న్యూ డెమోక్రసీ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య లాంటి ముక్కుసూటి గా మాట్లాడే వారు, ఉండే వారు, ఇంకా ఉన్నారు. సిపిఎం లో పుచ్చల పల్లి సుందరయ్య, సుర్జిత్ సింగ్ లాంటి వారిని, ఎలా మర్చిపోగలం! పౌర హక్కుల నేతలు కన్నభిరాన్, బాలగోపాల్,పురుషోత్తం, సురేష్ లాంటి వారు, తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్,టి జెఎస్ నేత తెలంగాణ ఉద్యమం నడిపిన ప్రొఫెసర్ కోదండరాం, ఇలా ఎందరినో ఎలా మర్చిపోగలం! ఇవన్నీ భయం లేని ముఖాలే! బిఆర్ఎస్ లో ఒక్క మాజీ మంత్రి హరీష్ రావ్, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మినహా ముక్కుసూటి, జనం లో కలిసి పోయే నేల మీది మనిషి ఎవరూ కనిపించరు, అంటే అతిషయోక్తి కాదు! కోనప్ప ను జనం ఓడించాల్సింది కాదు! ప్రస్తుతం సమాజానికి, ముఖ్యంగా సిర్పూర్ నియోజకవర్గం కు ఆయన లాంటి 24 గంటల్లో, ఎప్పుడైనా పిలిస్తే పలికే మనిషి కోనప్ప! అక్కడ ఒక మానవత్వం ఓడింది! రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యింది. దాదాపు నా కు దగ్గర మిత్రులు పలువురు విజయం సాధించారు. సంతోషం! కాని ఆ సంతోషం కన్నా దుఃఖం కోనప్ప ఓడిపోవడమే! ఆయనను ఓడించాడమే! అనక తప్పదు! తాము చెప్పాలని అనుకున్నది, ఎలాంటి శష బిషలు లేకుండా మాట్లాడిన, మాట్లాడే వారు కాస్తో, కూస్తో సమాజానికి అవసరం అనుకునే వారి గొంతులు అవసరం! పాలకుల తప్పులను భయం లేకుండా నిర్భయంగా ఎదిరించే వారి సంఖ్య రాను రాను తగ్గి పోతున్నది. చట్ట సభలు, ఎన్ని త్యాగాలు చేసినా, ఎంత ప్రజల లో ఉన్నా, వారికి అవకాశం వచ్చే పరిస్థితి లేదు! రాజకీయాలు అన్నీ ఒక బిజినెస్ మోడల్ గా మారిపోయాయి. పెద్దల సభలు గద్దల పాలు అవుతున్న కాలం ఇది! రాజ్యాంగం కు, ప్రజాస్వామ్యం కు విలువలు లేవు! రాజకీయం అంటేనే పైసల్! పైసల్! పైసల్! అంతే! నో అదర్ ఆప్షన్! ఇక ప్రజాస్వామ్యం వీటి మధ్యన హుష్ కాకి అయిపోతున్నది, కాదు, కాదు హుష్ కాకి అయిపోయింది! ఈడీ, ఐటి, సిబిఐ లాంటి ఏజెన్సీ లకు కూడ భయపడని, ముఖాలు ఇప్పుడు అవసరం, అనివార్యం! ఇంటి నీ గేట్ ముందు ఒక అమాయకుడిని దుండగులు కొడుతూ ఉంటే చోద్యం చూసే, అయ్యో అంటూ, చొచ్చో, అంటూ సానుభూతి వ్యక్తం చేసే వారు కాదు, ఆ దెబ్బలు తింటున్న వ్యక్తిని కాపాడే దమ్ము, ధైర్యం ఉండే వారు ఈ సమాజానికి అవసరం!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మారని ఆదాయపు పన్ను రేట్లు - ఆవేదనలో ఉద్యోగులు

ఫిబ్రవరి 1వ తేదీ రాగానే అందరిచూపు పార్లమెంట్ వైపే ఉంటుంది. ముఖ్యంగా మధ్య తరగతి వర్గం,ఉద్యోగులు ఆ రోజంతా ఎంతో ఆశతో టెలివిజన్,మొబైల్ ఫోన్లలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టే బడ్జెట్ ని చూస్తూనే ఉంటారు. వారి ఆశంత ఆదాయపు పన్ను పరిధి పెంచుతారా, ఏమైనా కొత్తగా మినహాయింపులు కల్పిస్తారా అని.. కాని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మధ్య తరగతి వర్గానికి, వేతన జీవులకు నిరాశే మిగిలించింది. దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్నా ఆదాయ పన్నులో సేవింగ్ లో భాగంగా 80సీ కింద మినహాయింపులు పెంచకపోవడంతో మధ్యతరగతి వర్గాల్లో,ఉద్యోగులలో అసహనం వ్యక్తం అవుతుంది. ఎన్నికల సమయంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లో కూడా ఆదాయ పన్ను శ్లాబులలో మార్పు లేకపోవడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. దశాబ్ద కాలంలో ధరలు రెండింతలు అయినాయి.

ప్రతి సంవత్సరం ద్రవ్యోల్బణం,జీవన వ్యయం పెరుగుతూనే ఉంది. కాని కేంద్రం విధించే ఆదాయ పన్ను పరిమితిలో,పన్ను మినహాయింపులలో,పన్ను శ్లాబుల్లో మార్పు లేకపోవడంతో సీనియర్ ఉద్యోగుల వేతనంలో రెండు నెలల వేతనం,జూనియర్ ఉద్యోగుల వేతనంలో ఒక నెల వేతనం ఆదాయ పన్నుకే సరిపోతుంది. బడ్జెట్లో కార్పోరేట్లపై కనికరం చూపిన కేంద్ర ప్రభుత్వం మధ్యతరగతి వర్గంపై,ఉద్యోగులపై ఉదాసీనంగా వ్యవహరించింది.

వేతన జీవులపై శీత కన్ను

దశాబ్ద కాలంగా కేంద్ర బడ్జెట్ ని పరిశీలించినట్లయితే వేతన జీవులపై కేంద్రం శీతకన్నే చూపిన్నట్లు తెలుస్తుంది. 2015-2016 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో సేవింగ్ లో భాగంగా 80సి కింద 1 లక్ష 50 వేల రూపాయలు మినహాయింపులుగా చూపుటకు అవకాశం ఇవ్వగా సుమారు దశాబ్ద కాలం తరువాత 2024-2025 బడ్జెట్లో కూడా ఏ మాత్రం మార్పు లేకుండా సేవింగ్ లో భాగంగా 80 సీ కింద మినహాయింపులు 1లక్ష 50వేల రూపాయలుగానే ఉంచారు. 2015-2016 ఆర్థిక సంవత్సరంలో ఒక మధ్య స్థాయి ఉద్యోగి ఆదాయపన్ను కిందికి వచ్చేవాడుకాదు. అదే మధ్య స్థాయి ఉద్యోగి 2023-2024 ఆర్థిక సంవత్సరంలో కనీసం ఒక నెల వేతనాన్ని ఆదాయ పన్నుగా చెల్లిస్తున్నాడు. 2015-2016 ఆర్థిక సంవత్సరంలో ఒక సాధారణ ఉద్యోగి నెలవారీ ఖర్చులు జీతంలో 30 శాతం ఉండగా 2023-2024 ఆర్థిక సంవత్సరంలో నెలవారీ ఖర్చులు 60 శాతానికి పెరిగాయి. ఒక పక్క ధరలు 100% పెరిగితే ఆదాయ పన్ను లో సేవింగ్ లో భాగంగా 80 సీ కింద చూపించే పరిమితిని పెంచాల్సింది పోయి స్థిరంగా ఉంచడంతో ఒక సాధారణ ఉద్యోగి తన సంవత్సర వేతనంలో సుమారు నెల వేతనాన్ని ఆదాయపన్నుగా చెల్లించాల్సి వస్తుంది.

కార్పోరేట్లపై కాసుల వర్షం

ఈ దశాబ్ద కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లని పరిశీలిస్తే ప్రతి బడ్జెట్లో కేంద్రం ఏదో రూపేణా కార్పోరేట్లపై కాసుల వర్షం కురిపిస్తుంది. ఈ సంవత్సరం బడ్జెట్లో కార్పోరేట్ల పై విధించే పన్ను 30 శాతం నుంచి 20 శాతానికి తగ్గించింది. కార్పోరేట్లపై కనికరం చూపిన కేంద్ర ప్రభుత్వం మధ్య తరగతి వర్గాలపై,వేతన జీవులపై మాత్రం సవతి తల్లి ప్రేమను కన్నబర్చుతుంది.



పీఆర్సి లో పెరిగిన వేతనం ఆదాయ పన్నుకే సరిపోతుంది!

రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి మారిన పరిస్థితులకు అనుగుణంగా పీఆర్సి ప్రకటించి ఉద్యోగుల వేతనాలు కొద్దో గొప్పో పెంచుతుంటే పెరిగిన వేతనం ఆదాయ పన్నుకే సరిపోతుంది. 2015వ సంవత్సరంలో ఒక సాధారణ ఉద్యోగి ఆదాయ పన్ను కిందికి వచ్చే వాడే కాదు. పీఆర్సీ వల్ల వేతనం పెరిగిన సంతోషం ఎక్కువ కాలం నిలువ లేదు. పీఆర్సీ ద్వారా వేతనం పెరగగా ఆ ఉద్యోగి 10శాతం వేతనాన్ని ఆదాయపు పన్నుగా చెల్లించాల్సి వచ్చింది. 2021 లో పీఆర్సీ వల్ల జీతం పెరగగా ఆ ఉద్యోగి ఆదాయపు పన్ను కింద 20శాతం వేతనాన్ని చెల్లించాల్సి వస్తుంది. ఆదాయపు పన్నుకే 20శాతం వేతనం చెల్లిస్తే ఉద్యోగి సాధారణ,విద్యా,వైద్యం ఖర్చులు భవిష్యత్ కోసం పొదుపు ఎలా చేస్తాడు?. రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ ద్వారా కొద్దో గొప్పో వేతనం పెంచుతుంటే కేంద్ర ప్రభుత్వం ఆదాయ పన్ను ద్వారా పెరిగిన వేతనాన్ని ఉద్యోగి నుంచి వసూలు చేస్తుంది.

ఆదాయపు పన్ను కట్టేవారిలో మెజార్టీ వేతన జీవులే.

ఆదాయపు పన్ను కట్టేవారి సంఖ్య,శాతం,కట్టే మొత్తంలో వేతన జీవులదే పై చెయ్యి. వేతన జీవులతో పోల్చితే చాలామంది జీవన ప్రమాణాలు ఉన్నతంగా ఉన్న ఆదాయపు పన్ను క్రిందికి మాత్రం రావడం లేదు. అటు ధనిక వర్గం,ఇటు పేద వర్గం ప్రభుత్వం నుంచి ప్రయోజనం పొందుతున్న మధ్య తరగతి వర్గం,ఉద్యోగ వర్గం మాత్రం పన్నులు కట్టే వారీగా ఉంటూ ప్రభుత్వం నుంచి ఏ ప్రయోజనం పొందలేక పోతున్నారు.

పాత పన్ను,కొత్త పన్ను విధానాలు దొందూదొందే..

కొండని తొవ్వి ఎలుకని పట్టినట్లుంది ఆదాయ పనుల్లో ప్రవేశపెట్టిన కొత్త,పాత ఆదాయపు పన్ను విధానాలు. ఏ రాయి అయితేనేమి తల పగులగొట్టుకోవడాని అన్నట్లు పాత,కొత్త విధానాలు దొందు దొందే. ఏటు చూసిన కేంద్రం వేతన జీవుల నుంచి పిండాల్సినంత పెండడమే లక్ష్యంగా పెట్టుకునట్లుంది. పాత ఆదాయపు పన్ను విధానంలో 5శాతం నుంచి ఏకంగా 20 శాతానికి శ్లాబ్ పెంచడం విచిత్రంగా కనిపిస్తుంది. 5శాతం నుంచి 20శాతానికి శ్లాబు పెంచడంలోనే తెలుస్తుంది ఆదాయపు పన్ను ద్వారానే సాధ్యమైనంత రాబట్టుకోవాలని ప్రభుత్వ ఉద్దేశం ఉన్నట్లు. కొత్త పన్ను విధానం ప్రకారం 5%, 10%, 15%, 20%, 30% గా ఉన్న శ్లాబులు ఆదాయపన్ను సూత్రాల ప్రకారంగానే ఉన్నాయి. కాని ఈ నూతన విధానంలో 1961ఆదాయపు పన్ను చట్టం ద్వారా సమకూరిన అన్ని రకాల మినహాయింపులు రద్దు చేయబడ్డాయి. ఉదాహరణకు అండర్ సెక్షన్ 10,10(13A),10(14)(1) అండర్ సెక్షన్ 16(ii),16(iii) అండర్ సెక్షన్ 24(B) కింద ఉన్న మినహాయింపులన్ని రద్దు కాబడ్డాయి. అంతేకాకుండా చాప్టర్ VIA కింద ఉన్న జీ పి ఎఫ్, టీ ఎస్ జి ఎల్ ఐ,జీ ఇ ఎస్,చిల్డ్రన్ టూషన్ ఫీ, రీ పేమెంట్ ఆఫ్ హౌస్ లోన్ ప్రీమియం,ఎన్ ఎస్ సీ, ఎల్ఐసి,పి ఎల్ ఐ లాంటివి అన్ని రద్దు చెయ్యబడ్డాయి. ఎనీ అదర్ డిడక్షన్ అండర్ సెక్షన్ 80 సీ,80 సీ సీ డీ,80 సీ సీ డి (1B) కూడా రద్దు చేయబడ్డాయి. అండర్ అదర్ ప్రొవిజన్ ఆఫ్ చాప్టర్ VIA కింద 80జీ, 80ఈ,80డి, 80డిడి,80టిటిఏ లాంటి అన్ని రకాలైన మినహాయింపులు నూతన ఆదాయపన్ను విధానం ప్రకారం పూర్తిగా రద్దు కాబడ్డాయి.

పాత ఆదాయపు పన్ను లో శ్లాబులు 5% నుంచి వెంటనే 20%కి పెంచడం ఆదాయపన్ను సూత్రాలకు విరుద్ధం. ఎప్పుడైనా ఆదాయపు పన్ను శ్లాబుల పెరుగుదల సాధారణంగానే ఉండాలి. 5% నుంచి మధ్యలో 10%,15% శ్లాబులు తీసివేసి 20% కి పెంచడం ఆదాయపు పన్ను పేరుతో ఉద్యోగుల ముక్కు పిండి పన్ను వసూలు చేయడమే అవుతుంది. ఆర్థిక శాస్త్ర సూత్రాల ప్రకారం అయినా, ఆదాయ పన్ను సూత్రాల ప్రకారమైన పన్ను చెల్లించే సామర్థ్యాన్ని బట్టి పన్ను విధించాలి. అలా కాకుండా ఒక పరిధి దాటిన తర్వాత పెద్ద మొత్తంలో పన్ను విధించడం వేతన జీవులను పిడించడమే అవుతుంది. కార్పోరేట్లకు తగ్గించినట్లు మధ్యతరగతి వర్గానికి,వేతన జీవులకు ఆదాయపు పన్ను పరిమితిని పెంచి,పన్ను శ్లాబుల్లో మార్పు చేసి ఉంటే ఆ మేరకు కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు మేలు జరిగేది. గత పది సంవత్సరాల్లో ప్రత్యక్ష పన్ను వసూళ్లు 6లక్షల కోట్ల నుంచి 16లక్షల కోట్లకు 160% పెరిగాయని,ఆదాయపు పన్ను కట్టే వారి సంఖ్య,శాతం రెండింతలు అయిందనే కేంద్రం ప్రభుత్వ పెద్దలు,ధరలకు అనుగుణంగా వేతనాలు కొద్దో గొప్పో పెరుగుతున్న,ఆదాయపు పన్ను పరిమితి,పన్ను శ్లాబులు పెంచకపోవడం వల్లనే ఆ మేరకు పన్ను కట్టే వారి సంఖ్య,శాతం పెరిగిందని ఎందుకు గుర్తించలేక పోతున్నారు?. ఆదాయపు పన్ను పరిమితి పెంచకుండా పన్ను కట్టే వారి సంఖ్య,శాతం పెరిగితే అభివృద్ధి ఎట్లా అవుతుంది?. ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు పెరిగితేనే దేశం అభివృద్ధి చెందుతున్నట్లు. అవకాశం ఉంటే జూలై లో ప్రవేశ పెట్టే పూర్తిస్థాయి బడ్జెట్లో అయిన,లేదా వచ్చే సంవత్సరం బడ్జెట్ లో అయిన మధ్య తరగతి వర్గాల గూర్చి,వేతన జీవుల గూర్చి కొత్తగా వచ్చే ప్రభుత్వమైన ఆలోచించాలని మధ్య తరగతి వర్గాలు,వేతన జీవులు ఆశిస్తున్నారు.

జుర్రు నారాయణ యాదవ్,
తెలంగాణ టీచర్స్ యూనియన్,
మహబూబ్ నగర్,
9494019270

మయన్మార్ అంతరఘర్షణలతో ప్రజలకు ఇబ్బందులు

అంతర్జాతీయ సమాజం మయన్మార్ ప్రజలను రక్షించడానికి అత్యవసరంగా వ్యవహరించాలి. అధిక ద్రవ్యోల్బణం, లాజిస్టిక్స్ అంతరాయం, దేశవ్యాప్తంగా కొనసాగుతున్న సంఘర్షణల కారణంగా వ్యవసాయం, తయారీ వాణిజ్యంతో సహా వివిధ రంగాలలో మందగమనం కారణంగా 2024లో మయన్మార్ జిడిపి కేవలం 1 శాతం మాత్రమే పెరుగుతుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది.

మయన్మార్ ఆగ్నేయాసియా దేశలలో ఒకటి. ఈ దేశానికి భారతదేశం, బంగ్లాదేశ్, చైనా, లావోస్, తాయ్ లాండ్ దేశాలు సరిహద్దు దేశాలుగా ఉన్నాయి. మొత్తం సరిహద్దు 1,930 కిలోమీటర్ల (1,200) పొడవులో మూడవ వంతు అడ్డంకులు లేని బంగాళా ఖాతం, అండమాన్ సముద్రతీరం ఉన్నాయి. దక్షిణాసియా దేశాలలో ఇది పొడవులో 2వ స్థానంలో ఉంది. జనసాంద్రతలో ప్రపంచంలో 24వ స్థానంలో ఉంది. బర్మా జనసంఖ్య 5.88 కోట్లు. మయన్మార్ గ్యాసోలిన్, ఎరువులు, ఫార్మాస్యూటికల్ వస్తువులు, పామాయిల్ మరియు ప్రాసెస్ చేసిన ఆహారాల దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతుంది. మయన్మార్‌లో ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని తొలగించి మూడేళ్ల క్రితం మిలటరీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అప్పటి నుండి ఆర్మీ దళాలు సాయుధ ప్రతిపక్ష సమూహాలతో పోరాడుతున్నాయి. సైన్యం విచక్షణారహితంగా ఫిరంగిదళాలు మరియు వైమానిక దాడులను ఉపయోగించడం వలన అనేక మంది పౌరులు మరణించారు. గాయపడ్డారు. పాఠశాలలతో సహా గ్రామాలు దెబ్బతిన్నాయి మరియు వేలాది మంది పారిపోవాల్సి వచ్చింది. దేశంలోని అనేక ప్రాంతాలలో మొబైల్ ఇంటర్నెట్ డేటా మరియు నెట్‌వర్క్‌లకు అంతరాయం కలిగింది. ఇక్కడ మయన్మార్ మిలిటరీ మరియు ప్రజాస్వామ్య అనుకూల సాయుధ సమూహాల మధ్య ఘర్షణలు జరిగాయి. ఇది అక్కడ సామూహిక స్థానభ్రంశం మరియు ప్రాణనష్టానికి దారితీశాయి. ఐక్యరాజ్యసమితి తాజా గణాంకాలు ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 2.7 మిలియన్ల మంది ప్రజలు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారని చూపిస్తున్నాయి. ఇందులో దాదాపు 2.4 మిలియన్

భువనగిరి ఖిల్లాపై బీజేపీ జెండా ఎగరాలి

- అసాధ్యాలను సుసాధ్యం చేసిన ఘనత నరేంద్ర మోడీదే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు
- రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందాలంటే మోదీ మళ్లీ పీఎం కావాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :

త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి ఖిల్లాపై బీజేపీ జెండా ఎగరాలని విజయ సంకల్ప యాత్ర ముఖ్య అతిథి, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డిలు అన్నారు. భువనగిరి పార్లమెంట్ స్థాయిలో బీజేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న విజయ సంకల్ప యాత్ర శుక్రవారం యాచారం ,మంచాల ఇబ్రహీంపట్నం మండల కేంద్రాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు... ప్రధానమంత్రి నరేంద్ర పాలనలో దేశం అన్ని రంగాల్లో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మోదీ ప్రధానమంత్రి కాకముందు మన దేశం ప్రపంచ ఆర్థిక వృద్ధిలో 11వ స్థానంలో వుంటే, మోదీ పదేళ్ల పాలనలో దానిని 5వ స్థానానికి తీసుకువచ్చారని గుర్తు చేశారు. అంతేగాకుండా ఎన్నో అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. కాంగ్రెస్ పాలనలో దశాబ్దాల తరబడి పరిష్కారానికి నోచని అయోధ్య రామమందిరం, 370 ఆర్టికల్ రద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు లాంటి వాటిని తనదైన శైలిలో చేసి చూపించారని తెలిపారు. నరేంద్ర మోదీ భారతదేశ ప్రజలకు నిజమైన రాముడిలా, ఆరాధ్య దైవంగా మారారన్నారు. అలాగే పేద, మధ్య తరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకువచ్చారని వారు గుర్తు చేశారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. ఇటీవల కేసీఆర్‌పై వ్యతిరేకతతో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటువేసి అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలు ఇప్పుడు ఆలోచనలో పడ్డారని తెలిపారు. ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు నిధులు లేకపోవడంతో రేవంత్ రెడ్డికి సిఎం పదవి ముళ్ల కిరీటంలా మారిందన్నారు. ఇక కాంగ్రెస్‌తో రాష్ట్రం అభివృద్ధి చెందే పరిస్థితి లేదన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. బీజేపీకి ఓటు వేయడం ద్వారా కేంద్రం ఇచ్చే నిధులతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. అలాగే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం బాగుపడాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు భాష, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశం, పట్నం అసెంబ్లీ కన్వీనర్ యాదిరెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్, గోగిరెడ్డి లచ్చిరెడ్డి, మర్రిపల్లి అంజయ్య యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కౌన్సిలర్లు నాయిని సత్యనారయణ, ముత్యాల భాస్కర్, మున్సిపల్ అధ్యక్షులు బూడిద నర్సింహ రెడ్డి, మండల అధ్యక్షులు దండే శ్రీశైలం, యాచారం మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్ ,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ఎక్కడ నిర్లక్ష్యం చేయవద్దు

- స్టాఫ్ నర్స్‌లకు వివిధ సూచనలు చేసిన ఇన్చార్జి వైద్యులు డాక్టర్ రాజన్న, డాక్టర్ శ్రీకాంత్‌లు
- మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 33 మంది స్టాఫ్ నర్స్‌ల చేరిక
- శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందాన్ని వ్యక్తం చేసిన స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి)

నేడు ఎన్నో ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉద్యోగాలు రాక చాలామంది నిరుద్యోగులు నిరాశ నిస్పృహతో ఉన్నప్పటికీ ఆ భగవంతుడు మనకు ఇచ్చిన వరంలా భావిస్తూ ఉద్యోగాలు వచ్చిన వారు తమ శాయశక్తుల విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా తమ వృత్తి ధర్మాన్ని తాము చక్కగా నిర్వహించినట్లయితే సమాజంలో చక్కటి గుర్తింపు లభిస్తుంది. ముఖ్యంగా రోగులు వైద్యులను దేవునితో సమానంగా భావిస్తారు. అలాంటి వృత్తిలో చేరిన మనము ఆసుపత్రికి అనేక ఇబ్బందులతో వచ్చిన రోగిని ఆప్యాయంగా పలకరించినట్లయితే మీ పలకరింపు వారిలోని సగం రోగము నయమవుతుందని కొత్తగా విధుల్లో చేరిన స్టాఫ్ నర్స్‌కు వివిధ సూచనలు చేశారు ఇన్చార్జి వైద్యులు డాక్టర్ రాజన్న డాక్టర్ శ్రీకాంత్‌లు. శుక్రవారం నూతనంగా వీధుల్లో చేరిన స్టాఫ్ నర్స్ లకు వివిధ వార్డుల బాధ్యతలను అప్పగించారు ఇన్చార్జి వైద్యులు రాజన్న శ్రీకాంత్. ముఖ్యంగా ఆసుపత్రికి వచ్చిన రోగితో ఎలాంటి గొడవలు గాని ఎలాంటి ఇబ్బందులు గాని చేయడం మానుకోవాలని వారు ఈ సందర్భంగా సూచించారు. ఇబ్బందితో వచ్చిన రోగిని వెంటనే పరిశీలించి వారికి తగిన వైద్యం చేసి మందులు ఇచ్చినట్లయితే వారు మిమ్ములను దేవునితో సమానంగా భావిస్తారని కొత్తగా వచ్చిన స్టాఫ్ నర్స్ లకు వైద్యులు సూచించారు. ఎలాంటి రోగాలు ఉన్నా రోగికైనా వైద్యులు శ్రమించి ఎంతో సేవలందిస్తారన్న నమ్మకం రోగిలో కలిగినప్పుడు వారు మనలను ఆదరిస్తారని వైద్యులు రాజన్న శ్రీకాంతులు తెలిపారు. రోగులకు మనము చేసే వైద్యంతో పాటు, రోగులపై చూపించే ఆదరాభిమానాల వల్లనే రోగికి సగం రోగం తగ్గుతుందన్నారు. మనము రోగులకు సరైన చికిత్సలు అందించి వారి రోగాలు నయం చేసేలా కృషి చేయాలన్నారు. మీరు తీసు కుంటున్న జీతానికి, చేస్తున్న వృత్తికి న్యాయం చేయాలన్నారు. ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండడంతో మిమ్ములను ఆసుపత్రికి వచ్చే రోగులు గాని ఆస్పత్రి సిబ్బంది గానీ ఎంతగానో అభినందిస్తారని శానిటేషన్ వర్కర్లను సైతం వివిధ సూచన చేశారు.

కొత్తగా చేరిన స్టాఫ్ నర్స్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే...

మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య విధాన పరిషత్‌లో చేర్చడంతోటి 31 మంది కొత్తగా స్టాఫ్ నర్స్ చేయడం జరిగింది. కొత్తగా విధుల్లో చేరిన స్టాఫ్ నర్స్‌కు స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి శుభాకాంక్షలు తెలిపారు. తన హాయంలో వైద్య సేవలు అందించేందుకు స్టాఫ్ నర్సులు ఇంతమంది రావడం తనకు ఎంతగానో ఆనందంగా ఉందన్నారు. నూతనంగా విధుల్లో చేరిన స్టాఫ్ నర్సులు తమ విధి నిర్వహణలో ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించకుండా ఎవరి విధులు వాళ్ళు సక్రమంగా నిర్వహిస్తూ వెళ్లాలని మీకందరికీ తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలియజేశారు.

మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కృషి చేశా

మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లాలోని పేదల తిరుపతిగా పిలువబడే మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మాజీ మత్రి వి శ్రీనివాస్ గౌడ్ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగాకుండా ఉండేదుకు తన హాయంలో ఈ పుణ్యక్షేత్రంలో పూర్తి స్థాయి వసతులు కల్పించమన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు బస చేసేందుకు 2 కోట్ల 50 లక్షలతో 18 ప్రత్యేక గదులతో వసతి గృహం నిర్మాణం చేసినట్టు ఆయన తెలిపారు. కనీస అవసరాలు తీర్చుకునేందుకు భక్తులకు తాగునీరు, కొండపైకి వెళ్లేందుకు రహదారి సరిగ్గా లేకుంటే నాలుగు లైన్‌ల రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట చేశామన్నారు. తొమ్మిది ఏండ్ల కాలంలో దశల వారీగా అభివృద్ధి చేసి భక్తులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించినట్టు ఆయన చెప్పారు. మన్యంకొండ లో పేదింటి ఆడపిల్లల పెండ్లిలా కోసం 50 లక్షలతో హాల్ నిర్మాణం పూర్తి చేసి ఉచిత పెళ్లిళ్లు చేసినట్టు ఆయన తెలిపారు. 15 కోట్లతో బడ్జెట్ హోటల్ నిర్మాణ పనులు సాగుతున్నాయని, 2 కోట్లతో అత్యాధునిక వసతులతో కల్యాణ మండపం నిర్మాణం కొనసాగుతుందన్నారు. తెలంగాణాలో మొట్ట మొదటి రోప్ వే కోసం తన హయాంలో శంకుస్థాపన చేసినట్టు చెప్పారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో అటు గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, మన్యంకొండ దేవస్థాన చైర్మన్ మధుసూదన్, సీనియర్ నాయకులు రాజేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, నర్సింహా రెడ్డి, లక్ష్మా రెడ్డి, వెంకట్ స్వామి, ఆంజనేయులు, నవకాంత్, శ్రీనివాస్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డిల సమక్షంలో హైదరాబాదులో శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మదనాపురం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాక బాల నారాయణ, బిఆర్ఎస్ పార్టీకి చెందిన 13వ వార్డ్ కౌన్సిలర్ పి. రామ్మోహన్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దేశ వ్యాప్తంగా భాజపాకు తిరుగులేదు

రాజేంద్రనగర్‌లో విజయవంతంగా చేవెళ్ల పార్లమెంట్ విజయ సంకల్ప యాత్ర

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23(జనం సాక్షి)

చేవెళ్ల గడ్డపై కాషాయ జండా ఎగరవేయడం ఖాయమని రాజేంద్రనగర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం భాజపా అసెంబ్లీ కన్వీనర్ పి.మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ బస్సు యాత్ర రాజేంద్రనగర్‌కు చేరుకుంది. కాటేదాన్లో ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించి అనంతరం ప్రారంభించారు. ఈ విజయ సంకల్ప యాత్రలో ముఖ్య అతిథులు తెలంగాణ బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ తెలంగాణ టిఎన్‌జిఓఎస్ వ్యవస్థాపఅధ్యక్షులు విటల్, మాజీ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రేమ్ రాజ్, టి అంజన్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ యాత్ర కాటేదాన్, అత్తాపూర్ మీదుగా నార్సింగి వరకు చేరుకుంది. అడుగడుగున భాజపా శ్రేణులు, ప్రజలు పూల వర్షంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచాలని, కెసిఆర్ నిరంకుశ, నియంతృత్వ పోకడలతో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని, యువతకు నోటిఫికేషన్ విడుదల చేయకుండా నిరుద్యోగులను చేసిందని, కాలేశ్వరం అవినీతితో ప్రజల సొమ్మును

దుర్వినియోగం చేసిందని, అదేవిధంగా70 సం.రాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో మోధీ నీతి వంతమైన పాలనతో దిక్కుతోచని స్థితిలో ఉందని యావత్ దేశం మోడీ సుపరిపాలనను కోరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వై శ్రీధర్, ఎన్. మల్లారెడ్డి, బొక్క బాల్రెడ్డి కార్పొరేటర్ ఎం.సంగీత, ఆడికే జనార్ధన్ విజయ్ కుమార్, జి బాబురావు, నిఖిల్, రాజు స్వామి, బిక్షపతి యాదవ్, బీరప్ప మెండే నాగేష్ గోవింద్ గారి శివరాజ్, బాబు గణేష్ కృష్ణ ,బాబురావు, ప్రభాకర్ బుచ్చిరెడ్డి జైపాల్ రెడ్డి, కిరణ్ రాజు నాగేష్, సురేందర్ ముదిరాజ్ ,చంద్రశేఖర్ భాజపా కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

చేవెళ్ల పార్లమెంట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

వికారాబాద్ జెడ్పి చైర్ పర్సన్ పట్నం సునీత మహేందర్రెడ్డి

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (జనం సాక్షి) :

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండాను ఎగురవేసి తీరుతామని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్, హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ పిలుపుమేరకు శుక్రవారం ఆమె శేర్లింగంపల్లిలో విస్తృత పర్యటనను కొనసాగించారు. ఈ సందర్భంగా పలుచోట్ల భారీ సంఖ్యలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ చేవెళ్ల పార్లమెంటరీ నాయకురాలు పట్నం సునీత మహేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువాలను కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఇందులో భాగంగా ఆయా వేదికలపై వారిరువురూ మాట్లాడుతూ... చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అండగా ఉంటామని, ప్రతి ఒక్కరితో కలిసి ముందడుగు వేస్తామని అన్నారు. చేవెళ్ల పార్లమెంటు నుంచి తాను పోటీ చేయాలనుకుంటున్నానని, ప్రతి ఓటరు తమ ఓట్లతో ఆశీర్వదించి తనను ఢిల్లీ పార్లమెంటు భవనానికి పంపించాలని సునీత మహేందర్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ క్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ పరిధి నలగండ్లలో దాదాపు 500 మంది బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తలు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కోట్ల దీప్తి రెడ్డి అనే ఐటి ఉద్యోగిని తన ఉద్యోగానికి రాజీనామా చేస్తూ పట్నం సునీతారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాను కప్పుకున్నారు. మాజీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు, బిఆర్ఎస్ నేత తన్నీరు ప్రసాద్, మాదాపూర్ డివిజన్ టిడిపి మహిళా అధ్యక్షురాలు సువర్ణ, గచ్చిబౌలి డివిజన్ గోపనపల్లి బిఆర్ఎస్ నేత చంద్రమౌళి, నానక్ రాం గూడ బీజేపీ నాయకులు కైలాస్ సింగ్, ఎల్లమ్మ బండ పరిధి షంషీగూడకు చెందిన యువ నాయకులు జగదీష్ తదితరులు వాళిదాసు జగదీశ్వర్ గౌడ్, పూజిత జగదీశ్వర్ గౌడ్, పట్నం సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రానున్న ఎంపీ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీని అందించాల్సిన అవసరం ఉందని, తద్వారా చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ పార్టీకి కానుకగా అందించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ సంతాపం

సంగారెడ్డి టౌన్ జనం సాక్షి:

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం ఉదయం పటాన్చెరు సమీపంలో ఔటర్ రింగ్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల మంత్రి దామోదర్ రాజనర్సింహ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం జహీరాబాద్ పర్యటనకు వచ్చిన మంత్రి దామోదర్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతికి సంతాపం తెలిపారు. ఎంతో మంచి భవిష్యత్తు ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. లాస్య నందిత మృతి నుండి ఆమె కుటుంబ సభ్యులు తేరుకునేలా భగవంతుడు ఆమె కుటుంబ సభ్యులకు మనోధైర్యం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మృతికి సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

అనుమతులు లేకుండా వ్యాపారం నిర్వహిస్తే చర్యలు

- ప్రతి వ్యాపారస్తులు మున్సిపల్ లైసెన్స్‌ను తప్పనిసరి
- మున్సిపల్ అధికారులు

తాండూరు ఫిబ్రవరి 23(జనం సాక్షి)

మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ హోటల్లో ,తినుబండారాల దుకాణాలను ఆకస్మికంగా మున్సిపల్ అధికారులు తనిఖీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలో లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్న హోటళ్ల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని మెట్రో మనీలియ రెస్టారెంట్ హోటల్ మున్సిపల్ లైసెన్స్ లేకుండా నిర్వహిస్తున్నందుకు హోటల్‌పై 25వేల రూపాయల జరిమానాలను విధించారు. అదేవిధంగా పలు హోటలలో తినుబండారాలకు సంబంధించిన మాంసాన్ని పరిశీలించారు. అనంతరం అనుమతి లేకుండా సోడా బండిలో తిను బండారాలను, మద్యం విక్రయిస్తున్న వ్యాపారస్తులని పట్టుకొని బండి వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు. మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తులు మున్సిపల్ లైసెన్స్ ను తప్పనిసరి తీసుకోవాలని అధికారులు సూచించారు. లేనిపక్షంలో తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖి లో పారిశుద్ధ్యం విభాగ అధికారులు, కృష్ణ, వెంకటయ్య శ్రీనివాస్, హరికృష్ణ, వీరన్న బాలు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు ఫిబ్రవరి 23(జనం సాక్షి)

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో మిషన్ భగీరథ పనుల వివరాలను సంబంధిత అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న పనుల పై ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం సమీపిస్తుండటంతో తాండూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఎలాంటి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్, యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావించాలి

జర్నలిస్ట్ శంకర్‌పై దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 (జనంసాక్షి)

జర్నలిస్ట్ శంకర్‌పై దాడి హేయమైన చర్య అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో ఖండించారు. నిందితులు ఎవరైనా వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ప్రభుత్వ ప్రేరేపిత దాడి అయితే అంతకన్నా ఆత్మహత్యాసదృశ్యం మరొకటి ఉండదని అన్నారు. వార్తలు ఎవరు ఎలా రాసినా, మాట్లాడినా బీఆర్ఎస్ పాలనలో ధర్మబద్ధంగా ఉన్నాం. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పాలన ఎలా ఉండబోతుందో ఇది సంకేతంగా భావిస్తున్నాం. జర్నలిస్టు సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఈ విషయంలో స్పందించాలని అన్నారు.

త్రిబుల్ ఆర్ 'లక్కీ డ్రా' బహుమతులు ప్రదానం

కస్టమర్ల సంతృప్తే మా ధ్యేయం

ఎండి దీనబంధు సాహూ వెల్లడి

హైదరాబాద్ (జనం సాక్షి):

ఎంబ్రాయిడింగ్ మిషన్లు కొనుగోలు చేసిన కస్టమర్లకు 2023వ సంవత్సరం దీపావళి పండుగ నుండి 2024వ సంవత్సరం సంక్రాంతి సీజన్ వరకు జరిగినటువంటి లక్కీ డ్రాలను త్రిబుల్ ఆర్ స్మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ నెల 14న ప్రకటించింది. ఈ మెగా ఫెస్టివల్ కార్యక్రమాన్ని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు అనేక ఇతర రాష్ట్రాలలో ఎంబ్రాయిడింగ్ మిషన్లు కొనుగోలు చేసిన ప్రతి కస్టమరుకు లక్కీ డ్రా కూపన్లు ఇవ్వగా.. అన్ని రాష్ట్రాలకు సంబంధించిన లక్కీ కూపన్లను డ్రాలో వేసి లక్కీ డ్రా నిర్వహించి విజేతలను ప్రకటించారు. మొదటి బహుమతిగా కారును సరిత హైదరాబాద్ తెలంగాణ స్టేట్ గెలుచుకుంది. రెండవ బహుమతిగా నాలుగు ఈ బైకులు, మూడవ బహుమతిగా 20 కుట్టుమిషన్లు గెలుపొందిన వారికి అందజేసినట్లు త్రిబుల్ ఆర్ స్మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దీనబంధు సాహూ వెల్లడించారు. ఈ మేరకు ప్రసాద్ ల్యాబ్ లో తమ కస్టమర్లకు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ఎంపికైనటువంటి 25 మంది విజేతలకు బహుమతులు ప్రధానం చేసినట్టు తెలిపారు. కూకట్ పల్లి బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని మూసాపేట్ వై జంక్షన్ వద్ద తమ ప్రధాన కార్యాలయంలో ఈ మెగా ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సామాజిక చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి మరెన్నో కార్యక్రమాలను భవిష్యత్ లో కొనసాగిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీనబంధు సాహు, సంస్థ సీఈఓ గోపాల్ కృష్ణ పాల్గొని లక్కీ డ్రా విజేతలకు బహుమతులు అందించారు.

ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలి

- విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ కె.సీతారామారావు

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 23(జనం సాక్షి):

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కె.సీతారామారావు,అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, కళాశాల ప్రిన్సిపల్స్‌తో సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలని అన్నారు. ఈ నెల 28 నుండి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలకు మొదటి సంవత్సరం 6,837 విద్యార్థులు, రెండవ సంవత్సరం విద్యార్థులు,7,034, మొత్తం 13,871 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, తెలిపారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మాస్ కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్, సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్, చీఫ్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. శుక్రవారం వెబెక్స్ సమావేశం ద్వారా అర్‌డిఓలు, తహశీల్దార్లు, డిటిలు, సర్వేయర్లు వివిధ శాఖల అధికారులుతో మండలాల వారీగా ధరణి పెండింగ్, ప్రజా వాణి, మీ సేవ పెండింగ్ దరఖాస్తులు, ఇసుక పెనాల్టీలు, లే అవుట్‌లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి దరఖాస్తుల పై మండలాల వారీగా సమీక్షించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ కింద ఆడ బిడ్డల పెండ్లిళ్ళ కు స్థానిక శాసన సభ్యుల తో చర్చించి పంపిణీ చేయాలని ఆదేశించారు. అక్రమంగా రవాణా చేస్తుండగా స్వాధీనం చేసుకున్న ఇసుకను గ్రామాల్లో సి.సి.రోడ్లు, ప్రభుత్వ పనులకు వినియోగించుకోవాలని తహశీల్దార్ లను కలెక్టర్ ఆదేశించారు .జడ్చర్ల మండలం లో స్వాధీనం చేసుకున్న 11 టిప్పర్ లను డంప్ చేసుకుని ప్రభుత్వ పనులకు వినియోగించాలని ఆదేశించారు. ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ద్వారా ఓటర్ జాబితాలో చేరిక మార్పులు,చేర్పులకు వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్ రావు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతికూలి వంద రోజులు పని చేయాలి

డిఆర్డిఓ నర్సింగ్ రావు

మల్దకల్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)

మండల పరిధిలోని అమరవాయి,పాల్వాయి గ్రామాలలో శుక్రవారం డిఆర్ డిఓ నర్సింగరావు ఉపాధి హామీ పనుల పరిశీలించారు. గ్రామపంచాయతీలలో జరుగుతున్న పనులు పర్యవేక్షిస్తూ అమరవాయి గ్రామంలో నర్సరీ పనులను పరిశీలించి అనంతరం డిఆర్‌డిఓ కూలీలతో మాట్లాడుతూ..ప్రతి ఆర్థిక సంవత్సరంలో ప్రతికూలీ కుటుంబము కచ్చితంగా వంద రోజులు పూర్తి చేసుకోవాలి,ప్రతి పని ప్రదేశం దగ్గర కూలీలకు మంచినీరు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఉంచాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అత్యధిక కూలి కుటుంబాలు ఉపాధి హామీ పనిని వినియోగించుకోవాలి. ప్రస్తుతం పెంచుతున్నటువంటి నర్సరీల నర్సరీలలో ప్రాథమికంగా బెడ్స్ చెయ్యాలి. మొలకెత్తని బ్యాగుల స్థానంలో విత్తనాలు నాటి 100% జెర్మినేషన్ ఉండే విధంగా చూడాలి, ఎండలను దృష్టిలో ఉంచుకొని షెడ్డు నెట్టు ఏర్పాటు చేయాలని సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరినాథ్, ఏపీవో స్వామి, ఈసీ నాగరాజు, ఏపీఎం సాంబశివుడు, పంచాయతీ కార్యదర్శులు రామిరెడ్డి, బసిరెడ్డి టి ఏలు ఉమేరా, ఇబ్రహీం, ఫీల్డ్ అసిస్టెంట్ రఘుపతి, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలి

- సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 (జనంసాక్షి)

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని జిల్లా ఎస్పీ రక్షిత మూర్తి అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా పోలిస్ కార్యాలయంలో గల సమావేశ మందిరం నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని జిల్లా ఎస్పీ ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు భరోసా కల్పించి,పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.గంజాయి,పీడీఎస్ బియ్యం అక్రమరవాణా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గంజాయి , ఇతర మత్తు పదార్థాలకు బానిసలై యువత తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్‌ను గుర్తించి గంజాయిని అమ్మే వ్యక్తులతో పాటు గంజాయికి అలవాటుపడిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరగాళ్లు అమాయకుల వద్ద నుండి డబ్బులు దోచుకోవడానికి కొత్త పుంతలు తొక్కుతున్నారని,సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్), వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు.మహిళలపై అఘాయిత్యాలను

అరికట్టటానికి ఏర్పాటు చేసిన షీ టీమ్స్ ఆవశ్యకతను గురించి వివరిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో సజావుగా జరిగేందుకు ప్రతిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ డిఎస్పీ జె. వెంకటేశ్వరరావు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ మధుసూదన్, జిల్లాలోని సిఐలు,ఎస్సైలు డిస్ట్రిక్ క్రైమ్ బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా చూడాలి

విద్యుత్ శాఖ డీఈఈ లక్ష్మీనారాయణ

జహీరాబాద్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)

డివిజన్ పరిధిలో రాబోయే వేసవికా లాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలుగకుండా అధికా రులు, సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ డిఈ లక్ష్మీనారాయణ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని పివిఆర్ గార్డెన్లో శుక్రవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ఉద్యో గుల సమావేశంలో అయన మాట్లాడుతూ... రాబోయే వేసవికాలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా అధికారులు, సిబ్బం ది నిరంతర పర్యవేక్షణ ఉండాలి అన్నారు. సరఫ రాలో అంతరాయం ఏర్పడిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలి అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలి అన్నారు. లోటపాట్లు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మండల అధికారి ఏఈల పై ఉందన్నారు. ప్రజల నుండి విద్యుత్ సమస్యపై ఏవైనా పిర్యాదులు అందితే వెంటనే స్పందించాలని, విధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ మధుసూదన్, రజనీకాంత్, ఆయా మండలాల ఏ. ఈలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి చాలా బాధాకరం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి
- లాస్య నందిత పార్థీహ దేహాన్ని సందర్శించి పూలమాల సమర్పణ

మక్తల్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి)

సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత శుక్రవారం తెల్లవారుజామున హైద్రాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచదవడం చాలా బాధాకరమని, అతి చిన్న వయసులో ఎమ్మెల్యేగా రాణించిన లాస్య నందిత మృతు వెంటాడడం ఎంతో బాధాకరంగా ఉందని మక్తల్ ఎమ్మెల్యే వాకిలి శ్రీహరి అన్నారు.ఈ సందర్భంగా శు క్రవారం మంత్రి వర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో కలసి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లాస్య నందిత పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా ఎన్నికైన రెండు నెలలకే వరస ప్రమాదాలకు గురై చివరికి నందితా లాస్యను మూడోసారి ఆ మృతి వదలకపోవడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి వాపోయారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న గత సంవత్సరం ఫిబ్రవరి 19న మృతి చెందడం జరిగింది. ఆయన స్థానంలో వారసురాలు ఎమ్మెల్యేగా ఎన్నికైన లాస్య నందిత అదే ఫిబ్రవరిలో 23 తేదీన మృతి చెందడం ఏడాదిలోగా తండ్రి కూతుళ్లు ఈ చెందడం చాలా బాధాకరంగా ఉందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మృత్యుభారిన పడిన లాస్య నందిత ఎమ్మెల్యే ఆకస్మిక మరణం తీవ్ర బాధాకరమన్నారు.వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు.

ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజును పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 23 (జనంసాక్షి)

ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న ఆటో యూనియన్ మాజీ అధ్యక్షులు గంధం రాజును మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల అశ్రద్ద చేయవద్దని పని ఒత్తిడి ఉన్నా ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని అధైర్యపడోద్దని చెబుతూ ఆర్థిక సహాయం చేశారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న రాగి రామచంద్రయ్యకి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా గంధం రాజు, రామచంద్రయ్య నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నిరంజన్ రెడ్డి వెంట మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్ బండారు కృష్ణ, గంధం పరంజ్యోతి గంధం విజయ్, ధ్యానియాల్, రామ్ చందర్, మంద రాము ఉన్నారు.

జోరందుకున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర

- బాలానగర్, రాజాపూర్ మీదుగా జడ్చర్లకు చేరిన విజయ సంకల్ప యాత్ర
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీ కే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

దేశంతో పాటు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని , ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీ జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్‌లు అన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలను బిజెపి గెలవబోతుందని వారి భీమా వ్యక్తం చేశారు. కరోనా లాంటి విపత్తు నుండి దేశ ప్రజలను కాపాడుకున్న ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుందని, దేశ ప్రజల కోసం మోడీ కరోనా టీకాలు తయారు చేయిస్తే కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేసిందని వారు విమర్శించారు. రైతులకు, పేద ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. పుట్టిన బిడ్డకు పౌష్టిక ఆహారం మొదలుకొని, నిరుపేదలకు వృద్ధులకు ఆయుష్మాన్ భారత్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదుకుంటున్నదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్రను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

కృష్ణమ్మ క్లస్టర్ లోని మహబూబ్ నగర్ పార్లమెంట్ పరిధిలో ముగిసిన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ పేర్కొన్నారు. ఊరుకొండ మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డితో కలిసి శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్ర ద్వారా నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు దోహద పడిందని అన్నారు. ప్రజలంతా బిజెపికి ఓటు వేసి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారనేది ఈ యాత్ర ద్వారా తెలిసిపోయిందని శాంతికుమార్ గుర్తు చేశారు. ఈ సారి పాలమూర్ పార్లమెంట్ గడ్డపై బిజెపి జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రపంచ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన స్వప్న

మక్తల్ ఫిబ్రవరి 23 (జనం సాక్షి)

ప్రపంచ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు స్వప్న అనే విద్యార్థిని ఎంపికైనట్లు తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం తెలిపారు. ఈ సందర్భంగా గత నెల జనవరి 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు విజయవాడలో జరిగిన జాతీయస్థాయి సీనియర్ షూటింగ్ బాల్ మహిళ క్రీడలలో స్వప్న తెలంగాణ రాష్ట్రం తరఫున జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడల్లో పాల్గొని, అసమాన క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి ప్రపంచ స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు ఇండియా జట్టులో స్థానం సంపాదించినది తెలిపారు. స్వప్నను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం శుక్రవారం తన చాంబర్లో ఘనంగా సన్మానించి అభినందించినట్లు తెలిపారు. అలాగే ఉద్యోగ విరమణ చేసి కూడా షూటింగ్ బాల్ క్రీడల్లో మెరుగైన శిక్షణ ఇస్తూ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలకు పంపుచున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును ఎస్పి, యోగేష్ గౌతమ్ అభినందించి సన్మానించారు. అలాగే జాతీయస్థాయి క్రీడలకు ఎంపికై వచ్చే నెలలో ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లో జరుగు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనబోతున్న మధుప్రియ, మల్లేశ్వరిలను అలాగే గత నెల విజయవాడలో జరిగిన జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలలో పాల్గొన్న తిలక్సింగ్. ఏ. రంజిత్ కుమార్ లను కూడా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ శాలువాలతో సన్మానించి అభినందించారు.

బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్ అసెంబ్లీ కమిటీ రద్దు

బండారి చంద్రశేఖర్

మక్తల్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి):

బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొధిగెల శ్రీనివాస్ ఆదేశాల మేరకు మక్తల్ అసెంబ్లీ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారి చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతనంగా అసెంబ్లీ కమిటీ కొరకు తదుపరి తేదీని త్వరలో ప్రకటించడం జరుగుతుందని అన్నారు. నూతనంగా ఏర్పడబోయే అసెంబ్లీ కమిటీలో పనిచేయడానికి బహుజన సమాజ్ పార్టీలో క్రియాశీలకంగా పని చేసిన నీతి, నిజాయితీ గల వ్యక్తులకు మరియు పార్టీలో కొత్తగా చేరిన క్రమశిక్షణ కలిగిన వారికి కూడా అవకాశాలు ఉంటాయన్నారు.

ఓటు హక్కు వినియోగంలో యువత ముందుండాలి

డిఆర్డిఏ పిడి,జిల్లా స్వీప్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,

ఫిబ్రవరి 23(జనం సాక్షి):

పద్దెనిమిది యేళ్ళు నిండిన యువతీ, యువకులు నూతన ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కు వినియోగంపై ఆసక్తి పెంచుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి, పార్లమెంట్ ఎన్నికల స్వీప్ జిల్లా నోడల్ అధికారి పి. చిన్న ఓబులేసు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో క్రమబద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం అనే అంశంపై పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా స్వీఫ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డిఆర్డిఏ పిడి స్వీఫ్ నోడల్ అధికారి చిన్న ఓబులేష్ మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశం, ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానంలో ఓటు హక్కు విలువైనదని అన్నారు. ఓటుతో దేశాన్ని భవిష్యత్తును మార్చుకోవాలని చెప్పారు. ఓటు హక్కు ప్రజలందరికీ సమానంగా ఉంటుందన్నారు. 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఆన్లైన్ ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకునేలా అవగాహన కలిగిస్తూ తోటి వారిని ప్రోత్సహించాలని కోరారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం బూతు లెవల్ అధికారులకు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదుపై విద్యార్థులు విస్తృత అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఓటర్ ప్రతిజ్ఞను చేయించి, ఓటు

విశిష్టత నూతన ఓటు నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా, డిఆర్డిఏ అడిషనల్ పిడి లక్ష్మీనారాయణ, జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లికార్జున్, ఏపిడి శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు, డిఆర్డిఏ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మేడారంలో హిజ్రాల సందడి

అమ్మవారికి స్వాగతం పలుకుతూ ముగ్గులు

ములుగు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
మేడారం జాతర అంటేనే దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వస్తారు.. కోరిన కోర్కెలు తీర్చి కొంగు బంగారంగా నిలుస్తున్న వనదేవతల జాతరలో హిజ్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.. సమ్మక్క సారలమ్మల జాతర మొదలవగానే హిజ్రాలు వారి కుటుంబ సమేతంగా మేడారం చేరుకొని వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ సమ్మక్క తల్లి నీ ఆవాహన చేసుకుని కుటుంబ సభ్యులతో డప్పు చప్పుళ్ళు నడుమ మట్టితో అమ్మవార్ల గ్దదెలను ఏర్పాటు చేసి బంగారం , మద్యం సమర్పించి కోళ్ళను,మేకలను బలి ఇస్తు అమ్మవార్లను పూజిస్తారనీ తెలిపారు. చిలకల గుట్ట నుండి సమ్మక్క రాక సందర్భంగా దారి వెంట రంగు రంగుల ముగ్గులు వేసి అమ్మవార్లకు స్వాగతం పలుకుతారు. సమ్మక్క తల్లి గ్దదెలకు చేరుకున్న తర్వాత ఓడి బియ్యం,బంగారం (బెల్లం) , కొబ్బరి కాయలు సమర్పిస్తారని ,ఇలా మేడారం జాతరలో వనదేవతలకు పూజలు నిర్వహించడం వల్ల తాము కోరిన కోర్కెలు తీరుతాయని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు.

మేడారంలో భక్తుల కిటకిట

క్యూలన్లో తొక్కిసలాటలో ఇద్దరికి గాయాలు

ములుగు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
మేడారం మహాజాతరకు భక్తులు లక్షలాదిగా తరలివచ్చి తనివితీరా మొక్కులు చెల్లించుకొని తన్మయత్వం పొందుతున్నారు. కాగా, భక్తులు పోటెత్తడంతో మేడారం క్యూలైన్లలో తొక్కిసలాట నెలకొంది. సమ్మక్క భక్తులు-హిజ్రాలు ఘర్షణకు దిగారు. పరస్పరం దాడి చేసుకోవడంతో పదిమందికి తీవ్ర గాయాలయ్యాయి ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. బాధితుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిసింది. క్షతగాత్రులను ఆంబులెన్స్‌లో దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మేడారంలో అమ్మవార్లను దర్శించుకున్న గవర్నర్

గద్దెల వద్ద కేంద్రమంత్రి ముండాతో కలసి పూజలు

నిలువెత్తు బంగారం సమర్పణ

ములుగు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
మేడారం సమక్క – సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ , కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు. దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ.. దేశ, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. 'నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు రావడం నా అదృష్టం' అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను

దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. కాగా.. సమ్మక్క-సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గ్దదెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా.. నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరుగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.

మహాజాతరలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు

సురక్షిత త్రాగునీరు టాయిలెట్ లో సౌకర్యం

354స్నాన ఘట్టాలు, మహిళా దుస్తుల మార్పిడి కంపార్ట్‌మెంట్లు

ములుగు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
మేడారం జాతరకు వచ్చే భక్తులు జంపన్న వాగులో పుణ్యా స్నానాలు ఆచరించేందుకు గాను స్నాన ఘట్టాలతో పాటు షవర్ బాతులను ప్రభుత్వం నిర్మించింది. 6 కోట్ల 11 లక్షల రూపాయలు వ్యయంతో స్నాన ఘట్టాల మరమ్మత్తులు చేయడంతో పాటు నూతనంగా 354 స్నాన ఘట్టాలు నిర్మించడం, 132 మహిళల దుస్తుల మార్పిడి కంపార్ట్‌మెంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. జంపన వాగులో భక్తుల రక్షణార్థం 250 గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు నిరంతర త్రాగునీటి సరఫరా టాయిలెట్ల సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం 13 కోట్ల యాభై లక్షలు రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగింది. త్రాగునీటి కోసం 6 కోట్ల రూపాయలతో 17 ఇన్ ఫిల్టరేషన్ బావుల నిర్మాణం, 495 ప్రాంతాలను గుర్తించి నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు 5 వేల ట్యాపులను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ అంతరాయం కలగకుండా 40 జనరేటర్‌లను ఏర్పాటు చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 8400 టాయిలెట్లను 500 ప్రాంతాల్లో చేపట్టడం ద్వారా

జాతరకు విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్రాగునీటి కోసం 6కోట్ల రూపాయలతో17ఇన్ ఫిల్టరేషన్ బావుల నిర్మాణం, 495ప్రాంతాలను గుర్తించి నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు 5వేల ట్యాపులను ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ అంతరాయం కలగకుండా40జనరేటర్ లను ఏర్పాటు చేశారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ ద్వారా 8400టాయిలెట్లను 500ప్రాంతాల్లో చేపట్టడం ద్వారా జాతరకు విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తగ్ చేస్తున్నారు.

మేడారంలో జోరుగా మేకలు,కోళ్ల విక్రయాలు

ములుగు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):

మేడారం జాతర లో జోరుగా మేకలు, కోళ్ళ విక్రయాలు జోరుగా జరుగుతున్నాయి. మేడారం మహా జాతరలో సమ్మక్క సారలమ్మలకు భక్తులు తాము కోరిన కోర్కెలు తీర్చితే ఎత్తు బంగారం తో పాటు మేకలు, కోళ్లు బలి ఇచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటామని మొక్కుకుంటారు. అంతే కాకుండా భక్తులు అమ్మవార్ల దర్శనం అనంతరం కోళ్ళను ఎదురుఇచ్చి ఎదురు కోళ్ళు చేయడం ఆనవాయితీ. సమ్మక్క సారలమ్మలు గ్దదె కు చేరే సమయంలో సైతం ఉగ్రరూపంలో ఉన్న అమ్మవార్లను శాంత పరిచేందుకు కోళ్ళను ఎదురు ఇచ్చి బలిస్తూ ఉంటారు. జాతరకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమ్మక్క సారలమ్మ లకు మెక్కులు చెల్లించుకొని మేకలు,కోళ్ళను బలిచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. క్రమంలో మేడారం జాతర పరిసరాల లో మేకలు,కోళ్ళ విక్రయాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని వ్యాపారులు చెపుతున్నారు.

మేడారంలో మీడియా సెంటర్ ఏర్పాటు

ములుగు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర ను కవర్ చేసే ప్రింట్ , ఎలెక్ట్రానిక్ మీడియా కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. మేడారం మహా జాతర విశేషాలను ఎప్పటికప్పుడు బయట ప్రపంచానికి తెలియజేసేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర విశిష్టతను, ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రస్ఫుటించే విధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతో పాటు ప్రజలకు మధ్య అనుసంధానంగా సేవలు అందించడం జరుగుతుంది. మహా జాతర విశేషాలను ఎప్పటికప్పుడు తెలియజేసేందుకు ప్రత్యేకంగా మీడియా సెంటర్ ను ఐ.టీ.డీ.ఏ గెస్ట్ హౌస్ ఎదురుగా ఏర్పాటు చేసింది. మీడియా సెంటర్లో వీడియో ఫుటేజ్ ఫోటోలు పంపేందుకు 100 ఎంబిపిఎస్ వేగంతో ఇంటర్నెట్ సౌకర్యాలు కల్పించడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, జాతర ప్రాశస్త్యాన్ని తెలియజేసే విధంగా ఫోటో ప్రదర్శన వివిధ కళా బృందాలు చేసి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జాతర కవర్ చేసే జర్నలిస్టులకు అవసరమైన భోజన వసతి కంప్యూటర్లు హై స్పీడ్ ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది.

బయ్యారం.. అభివృద్ధికి ఆమడ దూరం

పాలకులు మారినా... ప్రభుత్వాలు మారినా యదాతథం

విప్లవ పార్టీ నుండి ఉద్యమ పార్టీ వరకు అందరూ అందరే!!

ప్రకృతి సిద్ధంగా ఉన్న పేరుతప్ప నాయకులతో ఒరిగిందేంటి!?

అభివృద్ధికి కావాల్సిన వనరులున్నా జాప్యమెందుకు..?

ఏజెన్సీ ప్రాంతంగా ఉండడమే శాపమా!?

కాలంతో దశబ్దాలుగా ప్రయాణిస్తున్న బయ్యారం బిడ్డల గాథ ఇది!

బయ్యారం,ఫిబ్రవరి23(జనంసాక్షి):
బయ్యారం...ఈ పేరు వినగానే ముందుగా గుర్తొచ్చేది పెద్ద చెరువు. చుట్టూరా గుట్టలు..మధ్య మన్యం వాగుల నీటిని ఒడిసిపట్టేలా కాకతీయ రాజులు నిర్మించిన బయ్యారం పెద్దచెరువు ఈ ప్రాంతంలో ప్రజలకు సాగు,తాగు నీరు అందిస్తోంది.మండలంలో సుమారు 10వేల ఎకరాలకు నీరందిస్తోంది.గార్ల మండలంలో మరో 5 వేల ఎకరాలకు సాగునీరందించేందుకు ఉపకరిస్తోంది. పెద్దచెరువు సాగునీటితో సిరులు పండుతున్న ఈ ప్రాంతానికి ఉమ్మడి ఖమ్మం,వరంగల్ జిల్లాల నుంచి వేల కుటుంబాలు జీనాధారం కోసం వలస వచ్చి స్థిరపడ్డాయి.

పాలకులు మారినా... ప్రభుత్వాలు మారినా.. పెద్దచెరువు స్థితి మారలేదు. ఆనాటి నుంచి పెద్దచెరువు అభివృద్ధి కేవలం ఎన్నికల హామీల అస్త్రంగానే మారింది.1994లో మీడియం ఇరిగేషన్ పథకంగా నాటి ప్రభుత్వం గుర్తించినా ఆమేరకు నిధులు మంజూరైన ఆనవాళ్లు లేవు.ఈ పరిస్థితిలో కనీస మరమ్మతులు నోచుకోక ముళ్లపొదలు,చెట్లతో చెరువు మత్తడి ప్రాంతాలు మూసుకుపోయి,కట్ట బలహీనపడి 2005 లో భారీ వర్షాలతో పెద్దచెరువుకు గండిపడి వేల ఎకరాల్లో పంట ఎండిపోయింది.దీంతో ఆగ్రహించిన అన్నదాతలు రోడ్డెక్కి నిరసన తెలపగా అప్పటి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వం తక్షణ మరమ్మతులకు రూ.11 కోట్లు మంజూరు చేసింది.ఆ నిధులతో గండిపూడ్చి,ప్రధాన కాల్వలకు సీసీ లైనింగ్ వేయాల్సి ఉన్నా...నామమాత్రంగా గండిపూడ్చి గుత్తేదారు తప్పుకున్నా ప్రభుత్వం అధికారులు పట్టించుకోలేదు.

ప్రధాన కాల్వలూ పెద్ద సమస్యే

దెబ్బతిన్న తూములు, ధ్వంసమైన మత్తళ్లు,శిథిలమైన కట్టతోపాటు ఆనవాళు కోల్పోయిన ప్రధాన కాల్వలతో ఆయకట్టుకు సమస్య ఏర్పడింది. పెద్దకాల్వ,గుండోరి కాల్వ, పెరుగుబుడ్డికాల్వ, కోటగడ్డకాల్వల నిర్మాణం జరిగిన నాటి నుంచి నామమాత్రం మినహా శాశ్వత మరమ్మతులకు నిధులు వచ్చిన దాఖలాలు లేవు.దీంతో ప్రధాన కాల్వలు, తూములన్నీ ధ్వంసమై సాగునీరు వృధాగా మారి చివరి ఆయకట్టుకు నీరందక పంటలు ఎండిపోతున్నాయి.

మండలంలోని సుమారు 12 గ్రామాల రైతులు, కూలీలకు జీవనాధారం. మండల జనాభాలో 50 శాతం మందికి ప్రధాన ఆదాయవనరుగా బయ్యారం పెద్దచెరువు ఉంటుంది. మత్స్యకారులకు సైతం ఉపాధి కల్పించడంతోపాటు అభివృద్ధి చేస్తే ప్రముఖ పర్యాటక ప్రాంతంగా వెలుగొందే అవకాశాలున్నాయి.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటైన అనంతరం 2016లో ముఖ్యమంత్రి కేసీఆర్ సీతారామా ప్రాజెక్ట్ లో భాగంగా టేకులపల్లి మండలం రోళ్లపాడు ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు. అక్కడ నుంచి బయ్యారం పెద్దచెరువుకు నీరందించి, రిజర్వాయర్ గా మార్చేందుకు ఆనాడు డిజైన్ రూపొందించి,ఈ ప్రాంత ప్రజలకు ఆశలు కల్పించారు. ఉన్నట్లుండి ప్రాజెక్ట్ డిజైన్ మార్చి రోళ్లపాడు ప్రాజెక్టే లేకుండా నేరుగా పాలేరుకు నీరందించేందుకు నిర్మాణం చేపట్టారు.ఇక్కడి రైతులు, రాజకీయ పార్టీలు ఆందోళన చేపట్టడంతో దీనిపై పునరాలోచన చేస్తామని,పెద్దచెరువుకు నీరందించేందుకు సర్వే పూర్తి చేస్తున్నామని గత ప్రభుత్వ మంత్రులు,ఎమ్మెల్యే హామీ ఇచ్చినా అది కార్యరూపం దాల్చలేదు.

అభివృద్ధి చేస్తే అద్భుత ఫలితాలే...

పెద్దచెరువును రిజర్వాయర్ గా అభివృద్ధి చేస్తే ఆయకట్టులో రెండు పంటలు పండి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. సుమారు 12 గ్రామాల్లో 25 వేల జనాభాకు ఆర్థికంగా తోడ్పాటు అవుతుంది.ఈ ప్రాంతంలో భూగర్భజలాలు పెరిగి కరవు కాటకాలు దూరమవుతాయి. ఉక్కు పరిశ్రమకు నీటి వసతి ఉంటే పరిశ్రమ ఏర్పాటుకు అవకాశం ఉంటుంది. బయ్యారం అపార ఖనిజ సంపద ఉన్న ప్రాంతం.భూమి పొరల్లో అత్యంత విలువైన ఇనుప ఖనిజం,సున్నపురాయి నిక్షేపాలు, బెరైటీస్ గనులు.వాటిని

వెలికితీసి పరిశ్రమలు నెలకొల్పితే.. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించే అవకాశం.కానీ, ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా ఖనిజ సంపద భూమి పొరల్లో మూలుగుతోంది. ఉపాధి అవకాశాలు లేక యువత నిరాశానిస్పృహలకు లోనవుతోంది.ఉమ్మడి రాష్ట్రంలో సమైక్య పాలకులు నిర్లక్ష్యం చేశారని,తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే ఖనిజాలను వెలికితీద్దామని, పరిశ్రమలు నెలకొల్పి మన యువతకు ఉపాధి కల్పించుకుందామని చెప్పిన నేతలు.. పాలకులయ్యాక ఆ విషయాన్నే మరిచిపోయారు.దీంతో బయ్యారం మండల పరిస్థితి 'అంగట్లో అన్నీ ఉన్నా...' అన్నట్లు తయారైంది.రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన ఉక్కు చుట్టే రాజకీయాలు పరిభ్రమిస్తున్నాయి.కేంద్రం చేయడం లేదని రాష్ట్రం,రాష్ట్ర వైఫల్యమని కేంద్రం పరస్పర విమర్శలతో కాలం గడుపుతున్నాయే తప్ప..ఉక్కు మినహా ఇతర వనరులను పట్టించుకునే దిశగా ప్రయత్నలేవీ చేయడంలేదు.

తెలంగాణకు రావాల్సిన ఏకైక ఉక్కు పరిశ్రమ అంశాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మరుగున పడేశాయి. బయ్యారం ఇనుప ఖనిజం నిక్షేపాల వెలికితీతకు ఆరు దశాబ్దాల కిందటి చరిత్ర ఉంది.1952లో తొలిసారిగా బయ్యారంలో మినీ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేసి కొంతకాలంపాటు ఇనుప ఖనిజాన్ని వెలికితీశారు.ఆ ఖనిజాన్ని ఇతర రాష్ట్రాలతోపాటు జపాన్ కు ఎగుమతి చేసేవారు.అయితే ఏ కారణం వల్లనో గానీ ఇనుప ఖనిజం వెలికితీత పనులు నిలిచిపోయాయి. అనంతరం ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 2004 నుంచి 2009 వరకు ఐదేళ్లపాటు ఖనిజాన్ని మళ్లీ వెలికితీసి ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో బయ్యారం ఉక్కు అంశం కీలకంగా మారడంతో అప్పటి యూపీఏ ప్రభుత్వం.. రాష్ట్ర విభజన చట్టంలో ఖమ్మం జిల్లాలో స్టీల్ పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని చేర్చింది. ఆ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు మార్లు సర్వేలు నిర్వహించాయి.పలు సంస్థలు చేపట్టిన సర్వేల్లో కూడా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు దిశగానే సానుకూల నివేదిక వచ్చినట్లు ప్రకటనలు వెలువడ్డాయి.కానీ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఉక్కు ఫ్యాక్టరీపై నాన్చుతూ వచ్చిన కేంద్ర ప్రభుత్వం.. చివరికి ఏర్పాటు కుదరదని సుప్రీంకోర్టులో తేల్చిచెప్పింది.దీంతో అప్పటి సీఎం కేసీఆర్, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు.. కేంద్రం ఒప్పుకోకపోయినా స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి తీరతామని ప్రకటించారు.సింగరేణి సంస్థతోపాటు టీఎస్ఎండీసీతో ఖనిజ నాణ్యత, పరిమాణంపై సర్వేలు కూడా చేయించారు.ఇక్కడ సరిపడా ఖనిజం లేకపోయినా పొరుగు రాష్ట్రం ఛత్తీస్ గఢ్ లోని బైలడిల్లా నుంచైనా ముడిసరుకును దిగుమతి చేసుకొని బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు.ఒకానొక సందర్భంలో హైదరాబాద్ వచ్చిన కేంద్ర మంత్రి బీరేందర్ సింగ్ కూడా తెలంగాణవాదులకు తీపి కబురంటూ ఖమ్మం జిల్లా స్టీల్ ఫ్యాక్టరీపై ఊరించేలా ప్రకటనలు చేశారు.అయితే ఆ తరువాత అదంతా వట్టిదే అయిపోయింది. బయ్యారంలో సుమారు 300 మిలియన్ మెట్రిక్ టన్నుల అపార ఇనుప ఖనిజ నిక్షేపాలున్నాయని జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదికలు చెబుతున్నా.. కేంద్రం నాణ్యమైన ఐరన్ ఓర్ బయ్యారంలో లేదని చెప్పడంతో ఉక్కు సంకల్పం ఉట్టికెక్కింది.

అభివృద్ధికి నోచుకోని బయ్యారం గట్టుముసలమ్మ దేవాలయం

మండల కేంద్రానికి సుమారు ఏడు కిలోమీటర్ల దూరంలో వందల సంవత్సరాల నుండి కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా గట్టు ముసలమ్మ తల్లి కొలువై ఉందని ఇక్కడి ప్రజలు విశ్వసిస్తారు.చుట్టూ పచ్చని అరణ్యం, ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య, పాండవులగుట్ట గా పిలువబడే బయ్యారం గుట్టలో వెలసిన గట్టు ముసలమ్మ తల్లి దేవాలయం,దశాబ్దాలు గడుస్తున్నా,పాలకులు మారుతున్నా అభివృద్ధికి మాత్రం నోచుకోలేదు.భక్తుల కానుకల మీద మాత్రమే ఆధారపడి నడుస్తున్న పరిస్థితి నెలకొన్నది.కొందరు దాతల ఆర్థిక సహాయంతో గుడిలో మరమ్మతులు చేయించినప్పటికీ,ప్రభుత్వ అండ లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు తప్పట్లేదు.అన్ని వసతులు సరిగా ఉన్నట్లయితే నిత్యం పూజలు,అభిషేకాలతో ప్రసిద్ధి చెందేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా కేంద్రానికి అతి సమీపంలో ఉన్న బయ్యారంకు చెందిన గుడులు,ఎన్నో ఖనిజ నిక్షేపాలు నిగూడమై ఉన్న బయ్యారం మీద స్థానిక ప్రజా ప్రతినిధులకు మాత్రం సీత కన్ను ఉంది.ఏజెన్సీ ప్రాంతం కావడంతో అధికారులు పట్టించుకోని పరిస్థితుల్లో ఆలయ పర్యవేక్షణ లోపం కళ్ళముందే కనిపిస్తుంది.బయ్యారం నుండి గట్టుముసలమ్మ దేవాలయం దాటుతూ మిషన్ భగీరథ లైను వెళుతున్నప్పటికి భక్తుల సౌకర్యార్థం కనీసం నీటి ట్యాంక్ ను కూడా ఏర్పాటు చేయడంలో పాలకవర్గం లోపం తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పురాతన దేవాలయాలల్లో గట్టుముసలమ్మ దేవాలయం ఒకటి..ఇతర ప్రాంతాల్లో ఆలయాలు తెలంగాణ ఏర్పడ్డాక అభివృద్ధికి నోచుకున్నప్పటికీ బయ్యారం గట్టుముసలమ్మ దేవాలయంకు మాత్రం మొండిచేయి చూపిస్తున్నారెందుకో మరి. దర్శనం కోసం ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి ఎందరో భక్తులు వస్తుంటారు.వచ్చే భక్తులకోసం కనీస రవాణా సదుపాయాలు లేకుండా, నీటి వసతులు, మహిళా భక్తుల కోసం ఎటువంటి గదులూ ఉండవు. దీనితో దూరప్రాంత భక్తులు బయ్యారం గట్టు ముసలమ్మ దేవాలయం కు రావడానికి ఇబ్బంది పడే పరిస్థితి.

ప్రకృతి సిద్ధ జలపాతాలు...

చుట్టూ కొండలు..పచ్చని అటవీప్రాంతం.. కనువిందు చేసే అందమైన జలపాతాలు.. బయ్యారం అడవులసొంతం.బయ్యారంలోని మిర్యాలపెంటలో, సహజ సిద్ధంగా పాండవుల గుట్టపై ఏర్పడిన ఏడుబావుల జలపాతం పర్యాటకులను కనువిందు చేస్తోంది.ఒక బావి నుంచి మరోబావిలోకి ప్రవహిస్తున్న నీటితో ఈ బావులు ప్రత్యేకతను చాటుకుంటున్నాయి.

సహజ సిద్ధంగా.. ఎత్తైన గుట్టల నడుమ..దట్టమైన అభయారణ్యంలో అద్భుత జలపాతాలు కనువిందు చేస్తున్నాయి.ఎత్తైన గుట్టలపై నుంచి ఏడు వరుసలుగాపారుతున్న నీరు జలపాతాలుగా జాలువారుతూ ఆహ్లాదాన్ని పంచుతుంటాయి.గుట్టలపై భాగాన ఒక బావి నుంచి మరోబావి, ఆ బావి నుంచి ఇంకో బావికి జలధార పరవళ్లు తొక్కుతోంది.ఒకదాని తర్వాతఒకటి.. వరుసగా ఉండటం, గుట్టపై నుంచి ప్రవహించే ప్రవాహం వల్ల ఆయా ప్రదేశాల్లో రాతిపొరలు కోతకు గురై ఏడు బావులుగాఏర్పడ్డాయనే అభిప్రాయం ఉంది.పరవళ్లు తొక్కుతూ నీళ్లన్నీ సెలయేరులా ఏర్పడి కనువిందు చేస్తాయి.ఇక్కడి అడవి అందాలు, పక్షుల కిలకిల రావాలు, అరుదైన వన్యప్రాణులు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటాయి.

ఈ ఏడు బావుల్లోకి నీరు ఎక్కడ నుంచి వచ్చిచేరుతుందనేది ఇప్పటికీ రహస్యమే. దేవతలకాలంలో పాండవులు వనవాసం చేసినప్పుడు ఈ బావులను తవ్వించినట్లు, అందులో స్నానాలు చేసినట్లు చరిత్ర చెబుతోంది.ఏడు బావుల్లో వర్షపు నీరు వచ్చి చేరినా.. కలుషితం కాదు. స్వచ్ఛమైన పాల లాంటి నురగలను తలపిస్తాయి.ఇన్ని ప్రత్యేకతలు ఉండబట్టే తెలంగాణ నలుమూలల నుంచి పర్యాటకులు ఇక్కడకు వస్తుంటారు. నీటి అందాలను తిలకించి మైమరిచి పోతుంటారు.ఈ ఏడు జలపాతాల్లోఐదు జలపాతాలు వంద అడుగులకు పై నుంచి కిందకు పడుతూ కనువిందు చేస్తున్నాయి.సుమారు 900 మీటర్ల ఎత్తు నుంచి నీళు కిందికి పడుతుంటాయి.వీటిని చూడాలంటే పర్యాటకులు పర్వతాన్నిఅధిరోహించక తప్పదు.సుమారు నాలుగు కిలోమీటర్లు అటవీ ప్రాంతంలో కాలిబాటన ప్రయాణిస్తే ఈ జలపాతాలు కనిపిస్తాయి.మరొక జలపాతం ఇర్సులాపురం పరిసరాలలో సుమారు 60 అడుగుల ఎత్తునుండి జాలువారుతూ అద్భుతమైన జలపాతం పర్యాటకుల కనువిందు చేస్తుంది.ఇలాంటివి బయ్యారం అడవులలో ఎన్నో ప్రకృతి సిద్ధ జలపాతాలు ఉనప్పటికీ సరైన ప్రభుత్వ గుర్తింపు లేక మరుగున పడిపోతున్నాయి.జలపాతాలకు సరైన రహదారిలేక పర్యాటకులు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఇక ఏజెన్సీ మండలమవడంతో అధికారులకు సాకులు చాలానే ఉన్నాయి.మండల కేంద్రం నుండి ఏజెన్సీ ప్రాంతాలోకి రహదారి సరిగా లేక,మొబైల్ సిగ్నల్ సదుపాయాలు, ఇంటర్నెట్ సదుపాయాలు లేక దేశమంతా అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతుంటే బయ్యారం మాత్రం అదే తీరు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
24 ఫిబ్రవరి 2024

అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం..

- తహసిల్దార్ ముజాహిద్..
- ట్రెంచ్ కొట్టించిన రెవిన్యూ అధికారులు..

బూర్గంపహాడ్ ఫిబ్రవరి 23 (జనంసాక్షి)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో అక్రమ ఇసుక, మట్టి రవాణా పై స్థానిక తహసీల్దార్ ముజాహిద్ ఉక్కు పాదం మోపారు. అక్రమ తోలకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక తహసిల్దార్ అన్నారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలియజేశారు. ఇసుక రవాణా చేసిన, స్టాక్ పాయింట్లు పెట్టిన సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు. అనధికారంగా ఉన్న రాంపులకు సిబ్బంది ట్రంచ్ కొట్టిస్తున్నారని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

– ట్రెంచ్ కొట్టించిన రెవిన్యూ అధికారులు..
బూర్గంపహాడ్ మండలం సారపాక బ్రిడ్జి ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా సాగకుండా స్థానిక తహసిల్దార్ ముజాహిద్ ఆదేశాల మేరకు ఆర్ ఐ లు ముత్యం, నరసింహారావు ట్రెంచ్ కొట్టించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇష్టారాజ్యం

- సెలవు రోజూ విద్యార్థులకు తప్పని తిప్పలు
- పస్తులతో సేవలెలా?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) : సబ్ డివిజన్లో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధికారుల తీరుతో విద్యార్థుల భవిష్యత్ అయోమయం జగన్నాథం అన్న విధంగా తయారైంది. ఎన్ఎస్ఎస్ పేరుతో ఫిబ్రవరి 12 నుంచి 18 వరకు జరిగిన సేవ మణుగూరు డిగ్రీ కాలేజీ విద్యార్థులు చేసిన సేవ పక్క మండలానికి చేరింది. ఎన్ఎస్ఎస్ అంటూ పుర ప్రముఖుల దగ్గర చెప్పిన మాటలు కోటలు దాటాయి. పబ్లిసిటీ జిల్లాలు దాటింది. దాతల సహాయంతో జేబులు నిండాయి. కానీ పరిసరాల పరిశుభ్రతకు తోడ్పడిన విద్యార్థులకు మాత్రం కడుపు నింపడం లేదు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంను మేడారం సమ్మక్క సారలమ్మ జాతర అయిన ప్రభుత్వ సెలవు రోజు కూడా హాజరుకావాలి అని విద్యార్థులను రప్పించడం అధికారులు అను'మతి' లేని పనులకు నిదర్శనంగా మారింది. రోజంతా పని చేసినా పస్తులుంచి విద్యార్థులను తిరిగి పంపడం వెనుక ఎన్ఎస్ఎస్ కార్యక్రమం లక్ష్యాలు చేరువ కాలేకపోతోందనే ఆరోపణలున్నాయి. కాలేజి యాజమాన్యం ఒంటెద్దు పోకడతో దాతలు సాయం అందించినా దరి చేరడం లేని చందంగా తయారైంది విద్యార్థుల పరిస్థితి. అదేంటి అని ఆలోచిస్తున్నారా... అవును కాకతీయ యూనివర్శిటీ ఆధ్వర్యంలో మణుగూరు డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంకు యూనివర్శిటీ కొంత నిధులు కేటాయిస్తుంది. అంతేకాకుండా ప్రోగ్రాంకు ప్రిన్సిపాల్ కాకుండా ఒక పీవో స్థాయి అధికారి పర్యవేక్షణ ఉండాలి. కేవలం ఒక వారం మాత్రమే నిర్వహించాలనే నిబంధనలు ఉన్నాయి. వారం దాటినా ఇక్కడ ప్రోగ్రాం జరుగుతోందని తెలుస్తోంది. దీనికి విద్యార్థులను పండగ రోజుల్లోనూ సెలవు రోజుల్లోనూ మండలాలు దాటిస్తూ ఇష్టారాజ్యంగా తిప్పుతూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యవేక్షణ కరువవడంతోనే స్థానిక ఉపాధ్యాయుల తీరు ఇష్టారాజ్యంగా మారిందని, ఇప్పటికైనా ఐటీడీఏ పీవో, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి వారంకి ఒకసారైనా క్షేత్రస్థాయిలో కాలేజ్ పరిస్థితిని పర్యవేక్షించి తనిఖీ చేసి కాలేజీని గాడీలో పెట్టాలని పలువురు కోరుతున్నారు.

ప్రగతి పనులతో దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం

- ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తా
- కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా
- 40 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మావతి శంకుస్థాపన

కోదాడ టౌన్ ఫిబ్రవరి 23 (జనంసాక్షి): కోదాడ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణ పరిధిలోని సుమారు 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని. ప్రమీలతో కలిసి శంకుస్థాపన చేశారు. ముందుగా పట్టణంలోని విజయవాడ హైవేను అనుకొని దుర్గాపురం, కోమరమండ వై జంక్షన్ ల వద్ద స్వాగత ఆర్చి నిర్మాణానికి కోటి రూపాయల పనులకు, శ్రీరంగపురం, బాలాజీ నగర్ లో 2 కోట్ల 86 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద కూడలి అభివృద్ధికి 50 లక్షల రూపాయలతో, చెరువు కట్ట సుందరీకరణకు 8 కోట్ల రూపాయలతో, శ్రీమన్నారాయణ కాలనీలో అమృత్ 2.0 పథకం కింద త్రాగునీటి కొరకు 25 కోట్ల 80 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పట్టణంలోని 18 వ వార్డులో 8 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను, ఆరో వార్డులో 4 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును , శ్రీమన్నారాయణ కాలనీలో 6 లక్షలతో నిర్మించిన పార్కు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని నిధులైన తీసుకువచ్చి మోడల్ పట్టణంగా తీర్చిదిద్ది ఒక ప్రణాళిక ప్రకారం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు,ఆర్డీవో సూర్యనారాయణ, డీఎంహెచ్వో, కోటాచలం, మున్సిపల్ వైస్ చైర్మన్ కందులకోటేశ్వరరావు, నాయకులు చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, పార సీతయ్య, కౌన్సిలర్లు కర్రీ. శివ, సుబ్బారావు, గంధం. యాదగిరి, షాబుద్దీన్, కట్టెబోయిన జ్యోతి, శ్రీనివాస్ యాదవ్,సుశీల, రాజు, కోటిరెడ్డి, రమా,నిరంజన్ రెడ్డి, కందుల చంద్రశేఖర్, పుల్లారెడ్డిడాక్టర్ సుబ్బారావు, పబ్బా గీత కమిషనర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

లాస్యనందిత మృతి పై విచారణ జరపాలి : బండి

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి): కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంపై సమగ్ర దర్యాప్తు జరపాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. లాస్య మరణంపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను తొలగించాలని పోలీసులను కోరారు. యువ మహిళా ఎమ్మెల్యే ప్రమాదానికి గురి కావడం బాధాకరమని కుటుంబ సభ్యుల ఆందోళనను పరిగణలోకి తీసుకురావాలని సూచించారు. నిక్కచ్చిగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు బండి సంజయ్. డ్రైవర్ ఆకాష్ నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అడిషనల్ ఎస్పీ సంజీవ రావు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్రలు, అనుమానాలు లేవని వెల్లడించారు. ఎమ్మెల్యే లాస్య మరణం రోడ్డు ప్రమాదం వల్లనే జరిగిందని.. ఇందులో ఎలాంటి అనుమానాలు లేవని వెల్లడించారు.

పాతగుట్టలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. స్వస్తి వాచనంతో ప్రారంభమైన వార్షిక బ్రహ్మోత్సవాలు.. ఐదో రోజు బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ గరుడ వాహన అలంకార సేవల్లో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చాడు.కాగా, ఈ కార్యక్రమం ఫిబ్రవరి 25వ తేదీ వరకు కొనసాగనుంది. అలాగే బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21 తేదీన ఎదుర్కోలు, 22వ తేదీన తిరు కల్యాణం, 23 తేదీన దివ్య విమాన రథోత్సవం జరగనున్నాయి. ఫిబ్రవరి 25 తేదీన అష్టోత్తర శత ఘటా భిషేకంతో ముగియనున్నాయి.

మహాశివరాత్రి జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు

మేళ్లచెరువు మండలం (జనంసాక్షి): మేళ్లచెరువులోని శంభు లింగేశ్వర స్వామి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఈ శివరాత్రికి దర్శించుకునే భక్తుల సంఖ్య అధికంగా ఉంటుంది కావున ఏర్పాట్లు పగడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. బారికెడ్స్ నిర్మించి భక్తుల కొరకు ప్రత్యేక క్యూ లైన్ ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయానికి చుట్టుపక్కల మేళ్ల చెరువు గ్రామానికి వచ్చే రహదారుల వెంట ఉన్న పొదలను క్లియర్ చేయాలన్నారు. దేవాలయం ప్రాంగణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు త్రాగునీటి విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని IWS ధికారులకు ఆదేశించారు. ముఖ్యమైన ప్రాంతాలలో ఫెడ్ లైట్స్ ఏర్పాటు, అలాగే దేవాలయ ఆవరణ వద్ద కూడా ఫెడ్ లైట్ ఏర్పాట్లు చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. గ్రామంలో అంతర్గత రోడ్లు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జగదీష్ రెడ్డి ,జెడ్పిటిసి పద్మా గోవిందరెడ్డి, ఎంపీపీ కొట్టే పద్మ ,తాసిల్దార్ జ్యోతి ,దేవాలయ ఈవో కొండారెడ్డి, ఎంపీడీవో హుస్సేన్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ మహాశివరాత్రి జాతరను దృష్టిలో పెట్టుకొని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండాలని దానికి అధిక మొత్తంలో ఖర్చు అవ్వడం జరుగుతుంది కోరిన వెంటనే మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రభుత్వ నుండి కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగినది.

కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మునగాల, ఫిబ్రవరి 23(జనంసాక్షి):
మండలంలోని 43 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి చేతులమీదుగా శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకానికి అర్హులైన వారిని గుర్తించి లబ్ధి చేసేందుకు వెనకాడబోదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ వి.ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్ రెడ్డి, కాసర్ల శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సమక్క-సారలమ్మల దీవెనలు భక్తులందరిపై ఉండాలి : మంత్రి సీతక్క

మేడారం ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
సమక్క-సారలమ్మల దీవెనలు భక్తులందరిపై ఉండాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. దక్షిణ తెలంగాణ కుంభమేళా మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 110 కోట్ల నిధులు కేటాయించి అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు మమ్మల్ని ప్రోత్సహించారని జాతర ఏర్పాట్లపై నిరంతరం కృషి చేసిన జిల్లా కలెక్టర్,ఎస్పీ ల సహకారంతో ఇతర జిల్లా యంత్రాంగం మొత్తాన్ని అభినందించారు.ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తమై జాతర నిర్వహణను విజయవంతం చేశారన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లకాలం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు.సమ్మక్క సారలమ్మ ల దీవెనలు ప్రజలందరికి మంచి ఆరోగ్యం, వారి కుటుంబానికి సంక్షేమం ఇవ్వాలని కోరుతున్నట్లు ఆమె తెలిపారు.అలాగే అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. తెలంగాణలోనే అతిపెద్ద జాతర ప్రతి రెండు సంవత్సరాలకొకసారి జరుగుతుందని అన్నారు. అమ్మవార్లపై విశ్వాసంతో రానురాను ఈ జాతరకు భక్తులు పెరుగుతున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు, అలాగే విఐపి ల దర్శనాలకు అన్ని చర్యలు తీసుకుంటూ మంత్రి సీతక్క ఎంతో కృషి చేశారు అని వారన్నారు.ఈ జాతర నిర్వహణ మొత్తం ఐటీడీఏ పరిధిలో జరుగుతుందని ఆలాగే జాతర నిర్వహణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే 110 కోట్లు విడుదల చేసి కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచారం పౌరసంబంధాలు,రెవిన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ,దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ సునీల్ కుమార్,ఐటీడీఏ పీవో అంకిత్ కుమార్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సామాన్యుడి సంక్షేమానికి కెసిఆర్ పెద్దపీట

వ్యవసాయరంగంలో తిరుగులేని ఆధిక్యం

విమర్శలతో నిజాలు కప్పిపుచ్చలేరు : వేముల

నిజామాబాద్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి):
బిఆర్ఎస్ పాలనలో వ్యవసాయం బాగుపడిందని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దానిని కొనసాగించే విషయంలో ప్రస్తుత ప్రభుత్వానికి స్పష్టత లేదన్నారు. ఉన్న జలాశయాలను వాడుకుని నీటిని పొలాలకు మళ్లించాలన్న దృష్టి పెట్టడం లేదన్నారు. కేవలం చిన్నిచిన్న పొరపాట్లను చూపి, గత పాలనను విమర్శించడం పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు. నిజానికి మల్లన్న సాగర్ సాకారంతో కాళేశ్వరం కల పూర్తిగా సాకారం అయ్యిందన్నారు. తెలంగాణను కోటిఎకరాల మాగాణిగా తీర్చిదిద్దాలని నాటి సీఎం కేసీఆర్ కృషి చేసారని, అద్భుత పాలనతో దేశానికే రోల్ మోడల్గా నిలిచారన్నారు. ప్రస్తుత అధికార కాంగ్రెస్ నేతలు అదేపనిగా విమర్శలు మాని,మల్లన్న సాగర్ను, కొండపోచమ్మ సాగర్ను చూస్తే నీటి రాక ఎలా ఉందో తెలుస్తుందన్నారు. ప్రాజెక్టులకు నిధులతో సమస్యలు పరిష్కారం అవుతాయని పేర్కొన్నారు. కాగితం పులులు, సోషల్మీడియాలో దుష్ప్రచారంతో పబ్బం గడుపుతున్న అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల కోసమే ఆలోచించే ప్రభుత్వమని రుజువైందని తెలిపారు. అనేక సంక్షేమకార్యక్రమాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ఐటీ రంగంలో మెరుగైన ప్రగతిని సాధించుకున్నామని తెలిపారు. హైదరాబాద్ను దేశంలోనే సురక్షితమైన నగరంగా తీర్చిదిద్దామన్నారు. విమర్శలు చేస్తున్న బిజెపి,కాంగ్రెస్ నేతలు తమ పాలనలో ఏం చేసిందో చెప్పాలన్నారు. పెట్రో ధరలు పెంచడం తప్ప బిజెపి చేసిందేమీ లేదన్నారు. కెసిఆర్ హయాంలో పేదల సంక్షేమం కోసం ప్రతి ఏటా రూ. 40వేల కోట్లు కేటాయింపులు చేసినట్లు తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ అర్హత 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గింపు చేయడం జరిగిందని, ఒంటరి మహిళలు, దివ్యాంగుల, వితంతువుల పెన్షన్లు రెట్టింపు చేశామన్నారు. రైతులకు ఏడాదికి రూ. పదివేల పంట పెట్టుబడి ఇచ్చామని, అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిపామని అన్నారు. అయితే ఈ పదేళ్ల కాలంలో ఏమీ చేయలేదన్న రీతిలో బురదజల్లే కార్యక్రమం చేపట్టడం తగదని అన్నారు. ఇది ప్రజలు కూడా జీర్ణించుకోలేరని అన్నారు. కుల, మతాలతో సంబంధం లేకుండా డబుల్బెడ్ రూం ఇండ్లు ఇచ్చిన ఘనత తమ ప్రభుత్వం దని మాజీమంత్రి అన్నారు. రైతుల అభివృద్ధి కోసం రూ. 50 వేల కోట్లకు పైగా కేటాయించడం గొప్ప విషయమని, తద్వారా రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు నిర్మూలించ గలిగామని అన్నారు. వ్యవసాయాన్ని పండగలా మార్చిన ఘనత కేసీఆర్దేనని, తెలంగాణ ఏర్పడితే కరెంట్ ఉండదని సమైక్య పాలకులు భయపెట్టారని, కేసీఆర్ కృషితో 24 గంటల నిరంతర నాణ్యమైన కరెంట్ అందివ్వగలిగామని అన్నారు. చిన్న మండలాలు, జిల్లాల ఏర్పాటుతో అభివృద్ధి ఫలాలు ప్రతిఒక్కరికి అందుతున్నాయని అన్నారు.

దేశంలో కాంగ్రెస్ పార్టీ పనైపోయింది..

- పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాహుల్ విదేశాలకు వెళ్లక తప్పదు
- తెలంగాణ రాష్ట్రాన్ని దోసుకున్న కేసీఆర్ కుటుంబాన్ని ప్రజలు తిరస్కరించారు
- కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి కిషన్ రెడ్డి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :
దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కతమైపోయిందని రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఆపార్టీ దేశంలో తుడిచి పెట్టుకో పోతుందని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బి కిషన్ రెడ్డి అన్నారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం లోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన బీజేపీ విజయ్ సంకల్పయాత్ర బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లక తప్పదని కేంద్రమంత్రి బి కిషన్ రెడ్డి జ్యోస్యం చెప్పారు. దేశాన్ని డెబ్భై ఐదు సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ 12 లక్షల కోట్ల రూపాయల దోపిడీకి పాల్పడిందని కేంద్ర మంత్రి ఆరోపించారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన ముఖ్యమంత్రి కేసీఆర్ అతని కుటుంబం లక్షలాది కోట్ల రూపాయలు దోసుకున్నారని దీంతో కెసిఆర్ కుటుంబాన్ని తెలంగాణ ప్రజలు గత ఎన్నికల్లో తిరస్కరించారని అన్నారు. కెసిఆర్ కుటుంబం లిక్కర్, ఇసుక, ల్యాండ్ మాఫియాలను పెంచి పోషించారని విమర్శించారు. తెలంగాణలో మనం పెనం నుంచి పొయ్యి లో పడ్డామని కేంద్ర మంత్రి తెలిపారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీ 40 సీట్లకు పరిమితం అవుతుందని, బిజెపి 375 పార్లమెంటు స్థానాలు గెలుస్తుందని అన్నారు. దేశంలో పాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఒక పైసా అవినీతి జరగకుండా దేశాన్ని పాలించిందని అన్నారు. పేదలకు ఐదు కిలోల బియ్యం అందిస్తుందని, ప్రపంచంలో దేశాన్ని అభివృద్ధిలో ఐదవ స్థానంలో నిలబెట్టిన ఘనత ప్రధాని మోడీ దేనన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని గెలుచుకునేందుకు ప్రజలు బిజెపికి ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

– గతంలో రాష్ట్రంలో కుటుంబ పాలన సాగింది..
– నేడు పెద్దపల్లి పార్లమెంట్లో కూడా కుటుంబ పాలనే..
తెలంగాణ రాష్ట్రంలో గతంలో కేసీఆర్ కుటుంబ పాలన సాగింది. పెద్దపల్లి పార్లమెంట్లో మాజీ కేంద్రమంత్రి కాకా వెంకటస్వామి కుటుంబ పాలన సాగిస్తున్నారన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యేగా, చెన్నూరు ఎమ్మెల్యేగా, మళ్లీ కొడుకును పెద్దపల్లి పార్లమెంటు సభ్యునిగా టికెట్ కావాలని కోరడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ పాలన ఎలా సాగిందో నేడు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాకా వెంకటస్వామి కుటుంబ పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పెద్దపెల్లి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఆ కుటుంబం ఇక్కడ ఎమ్మెల్యేలు చేస్తూ వారి వ్యాపారాలను హైదరాబాదు లాంటి సిటీలో చేస్తున్నారని ఇక్కడి ప్రజలకు వారు చేసింది ఏమీ లేదని అన్నారు. మంచిర్యాల జిల్లాకు నరేంద్ర మోడీ నాయకత్వంలో 26 కోట్లతో మంచిర్యాల రైల్వే స్టేషన్ అమృత్ భారత్ పేరుతో సుందరీకరణ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నాలుగు వరసల రోడ్లను అందించిన ఘనత మోడీ ప్రభుత్వందే అని, సింగరేణి కార్మికుల కోసం కొల్ లిండియా పథకాలను అందిస్తున్నారని, నిరుపేదలకు ఉచితంగా ప్రతి ఒక్కరికి రేషన్ బియ్యం, ఐదు లక్షల ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అందిస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటులో బిజెపి అభ్యర్థిని గెలిపించి మోడీ ప్రధాని కావడానికి దోహదపడాలన్నారు. ఈ సభలో బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, చొప్పదండి మాజీ బడిగె శోభ, బిజెపి పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, జిల్లా ఇన్చార్జి పల్లె గంగారెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చ జాతీయ ఉపాధ్యక్షుడు ఎస్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజి, బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, పులుగం తిరుపతి, కోయిల్కార్ గోవర్ధన్, రాచర్ల సంతోష్, రాజు లాల్ యాదవ్, డాక్టర్ సజ్జనపు బ్రహ్మానందం, చిరంజీవి, పెద్ద సంఖ్యలో బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

జియో ఫిన్ మార్కెట్ క్యాప్ ఏ 2 లక్షల కోట్లు

ముంబయి జనం సాక్షి:

జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.2 లక్షల కోట్లు దాటింది. కంపెనీ షేర్లు వరుసగా ఐదో రోజైన శుక్రవారమూ దూసుకెళ్తున్నాయి. నేడు ఓ దశలో షేరు విలువ పది శాతానికి పైగా పెరిగి రూ.347 దగ్గర జీవనకాల గరిష్ఠాన్ని నమోదు చేసింది. ఈ ఏడాది 41 శాతం రిటర్న్స్ ఇవ్వడం విశేషం. గత ఐదు రోజుల్లోనే షేరు విలువ 17 శాతం మేర పుంజుకుంది. మరోవైపు జియో మాతృసంస్థ రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటాలు సైతం శుక్రవారం దూసుకెళ్తున్నాయి. ఓ దశలో దాదాపు 0.60 శాతం మేర ఎగసి రూ.2,988 దగ్గర రికార్డు గరిష్ఠాన్ని తాకింది. కంపెనీ మార్కెట్ విలువ రూ.20.14 లక్షల కోట్లు దాటింది. ప్రస్తుతం దేశీయ స్టాక్ ఎక్స్ఛేంజీల్లో రూ.2 లక్షల కోట్ల మార్కెట్ విలువ కలిగినవి 13 కంపెనీలు ఉన్నాయి. రిలయన్స్ అగ్ర స్థానంలో ఉండగా.. టీసీఎస్ (రూ.14.78 లక్షల కోట్లు), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (రూ.10.78 లక్షల కోట్లు) తర్వాత స్థానాల్లో కొనసాగుతు న్నాయి. డిసెంబర్ త్రైమాసికంలో జియో ఫైనాన్షియల్ నికర లాభం రూ.293 కోట్లుగా నమోదైంది. నికర వడ్డీ ఆదాయం రూ.269 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం రూ.413 కోట్లుగా కంపెనీ నివేదించింది. ప్రస్తుతం భారత విపణిలో ఆర్థిక సేవలు, ఫిన్‌టెక్ సంస్థలు పలు నియంత్రణాపరమైన చిక్కుల్లో పడ్డ విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జియో ఫిన్ సెక్యూర్డ్ రుణాలపై దృష్టి సారించింది. అన్‌సెక్యూర్డ్ లోన్ల విషయంలో అప్రమత్తతో కూడిన వ్యూహాన్ని అనుసరిస్తోంది. మరోవైపు జనవరిలో ఈ కంపెనీతో పాటు బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్.. మ్యూచువల్ ఫండ్ బిజినెస్ ప్రారంభించేందుకు సెబీకి దరఖాస్తు చేసుకున్నాయి.

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్‌కు భారీ ఆర్డర్

హైదరాబాద్ జనం సాక్షి:

ఒలెక్ట్రా గ్రీన్‌టెక్, ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బృందం (కన్సార్టియమ్), బీఈఎస్‌టీ (బృహన్ ముంబయి ఎలక్ట్రిక్ సప్లై అండ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్) నుంచి 2,400 విద్యుత్తు బస్సుల సరఫరా ఆర్డర్ సంపాదించింది. ఈ బస్సుల కార్యకలాపాల నిర్వహణ, మెయింటెనెన్స్ బాధ్యతలు కూడా ఒలెక్ట్రా కన్సార్షియమ్ నిర్వహిస్తుంది. గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు/ఆపెక్స్ పద్ధతిలో 12 ఏళ్ల కాలానికి ఈ ఆర్డర్ లభించినట్లు ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ వెల్లడించింది. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ తయారు చేసే విద్యుత్తు బస్సులను ఈవీ ట్రాన్స్ తీసుకుని బీఈఎస్‌టీకి అందజేస్తుంది. 18 నెలల వ్యవధిలో సరఫరా చేయాల్సిన ఈ బస్సుల విలువ రూ.4,000 కోట్ల వరకు ఉంటుందని ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ వెల్లడించింది.

ఆల్‌టైం గరిష్ఠానికి నిఫ్టీ..

73,200 పైకి సెన్సెక్స్

ముంబయి జనం సాక్షి:

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం లాభాలతో ప్రారంభమయ్యాయి. నిఫ్టీ ఆరంభంలోనే జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. అంతర్జాతీయంగా సానుకూల సంకేతాలు మన సూచీలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఉదయం 9:31 గంటల సమయంలో సెన్సెక్స్ 54 పాయింట్ల లాభంతో 73,212 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 17 పాయింట్లు పెరిగి 22,235 దగ్గర కొనసాగుతోంది. ఆరంభంలో ఈ సూచీ 22,297.50 దగ్గర ఆల్‌టైం గరిష్ఠానికి చేరింది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.82.86 వద్ద ప్రారంభమైంది. సెన్సెక్స్-30 సూచీలో టైటన్, టెక్ మహీంద్రా, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎస్‌బీఐ, టాటా స్టీల్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. భారతీ ఎయిర్‌టెల్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, మారుతీ, పవర్‌గ్రిడ్, నెస్లే ఇండియా, ఎన్‌టీపీసీ, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్,

బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు గురువారం రికార్డు గరిష్ఠాల వద్ద ముగిశాయి. నేడు ఆసియా పసిఫిక్ ప్రధాన సూచీలు లాభాల్లో ట్రేడవుతున్నాయి. జపాన్ మార్కెట్లు ఈరోజు పనిచేయడం లేదు. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 83.30 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. 'విదేశీ సంస్థాగత మదుపర్లు ' గురువారం నికరంగా రూ.1,410.1 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. 'దేశీయ సంస్థాగత మదుపర్లు' రూ.1,823.7 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు.

తేలనున్న బైజూస్ సీఈఓ రవీంద్రన్ భవితవ్యం!

దిల్లీ జనం సాక్షి:

ప్రముఖ ఎడ్‌టెక్ సంస్థ బైజూస్ సీఈఓ రవీంద్రన్ భవితవ్యం నేడు తేలనుంది. కంపెనీ ఇన్వెస్టర్లు పిలుపునిచ్చిన అసాధారణ వాటాదార్ల సమావేశం శుక్రవారం జరగనుంది. ఆయన్ని పదవి నుంచి తొలగించి కొత్త బోర్డును ఎన్నుకోవాలనే లక్ష్యంతో వారు భేటీ అవుతున్నారు. అయితే, దీన్ని నిలిపివేయాలంటూ కర్ణాటక హైకోర్టును సంస్థ ఆశ్రయించగా.. చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈజీఎం నిలుపుదలకు నిరాకరించిన న్యాయసాధనం.. అందులో తీసుకున్న నిర్ణయాలను మాత్రం తదుపరి విచారణ వరకు అమలు చేయొద్దని ఆదేశించింది. బైజూస్‌లో ఇన్వెస్టర్లుగా ఉన్న ప్రోసస్, పీక్ ఎక్స్‌వీ, సోఫినా, లైట్‌స్పీడ్, జనరల్ అట్లాంటిక్, ఛాన్ జుకర్‌బర్గ్ ఇనీషియేటివ్ వంటి సంస్థలు ఈజీఎంకు పిలుపునిచ్చినట్లు సమాచారం. అయితే, వీరంతా వాటాదారుల ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు కంపెనీ ఆరోపిస్తోంది. ఒకప్పుడు భారత్‌లో అత్యంత విలువైన అంకుర సంస్థగా వెలుగొందిన బైజూస్.. తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. సకాలంలో వేతనాలు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో రవీంద్రన్ పైనా ఆరోపణలు వచ్చాయి. రూ.9,300 కోట్లకు పైగా విదేశీ మారకద్రవ్య ఉల్లంఘనలకు పాల్పడినట్లు గత నవంబరులో ఈడీ అభియోగాలు మోపింది. ఈ నేపథ్యంలో పాలనాపరమైన అవకతవకలను కారణంగా చూపుతూ ఆయన్ని తప్పించాలని ఇన్వెస్టర్లు యోచిస్తున్నట్లు సమాచారం. మరోవైపు రవీంద్రన్ దేశం విడిచి వెళ్లకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఏడాది క్రితమే జారీచేసిన లుకౌట్ సర్క్యులర్ స్థాయిని ఈ మేరకు పెంచింది. రవీంద్రన్ కదలికలపై ఇమ్మిగ్రేషన్ అధికారులు కేవలం సమాచారం ఇవ్వాలని తెలిపే ఎల్‌సీ ఇప్పటి వరకు అమల్లో ఉంది. తాజా మార్పుతో ఆయన మన దేశ భూభాగం నుంచి ఏ మార్గంలోనూ విదేశాలకు వెళ్లకుండా నిలువరించాల్సి ఉంటుంది.

జాతీయం అంతర్జాతీయం

'హైపోథెర్మియా'తోనే అమెరికాలో

భారత సంతతి విద్యార్థి మృతి!

వాషింగ్టన్ జనం సాక్షి:

అమెరికాలో భారత సంతతి విద్యార్థి అకుల్ ధావన్ మృతికి గల కారణాన్ని ఇల్లినాయిస్ విశ్వవిద్యాలయం వెల్లడించింది. ఆల్కహాల్‌ను అధిక మోతాదులో తీసుకోవడం, గడ్డకట్టే చలిలో ఎక్కువసేపు ఉండడం వల్ల తలెత్తిన హైపోథెర్మియాతోనే అతడు మృతి చెందినట్లు ఇల్లినాయిస్ ఛాంపెయిన్ కౌంటీ కార్నర్స్ ఆఫీస్ ప్రాథమికంగా ధ్రువీకరించింది. దీనిపై లోతైన విచారణ జరుపుతున్నట్లు తెలిపింది. జనవరి 20న అకుల్ తన మిత్రులతో కలిసి క్యాంపస్‌కు సమీపంలోనే ఉన్న కెనోపి క్లబ్‌కు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. కానీ, అక్కడి సిబ్బంది అతడి ప్రవేశాన్ని నిరాకరించారని పేర్కొన్నారు. అనేకసార్లు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించినప్పటికీ.. వారు అనుమతించలేదని చెప్పారు. క్యాబ్‌లు బుక్ చేసినా.. అక్కడి నుంచి వెళ్లడానికి అకుల్ నిరాకరించినట్లు పేర్కొన్నారు. సాధారణంగా ఇల్లినాయిస్‌లో జనవరిలో ఉష్ణోగ్రతలు-30 డిగ్రీల సెల్సియస్ వరకు పడిపోతుంటాయి. సిబ్బంది నిరాకరించటంతో అకుల్ క్లబ్ దగ్గరి నుంచి వెళ్లిపోయాడని పోలీసులు చెప్పారు. తర్వాత మిత్రులు

అతణ్ని సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలిపారు. దీంతో వారిలో ఒకరు తమకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. వెంటనే గాలింపు చేపట్టగా.. కొన్ని గంటల వ్యవధిలోనే మృతదేహాన్ని గుర్తించినట్లు చెప్పారు. అతడిలో హైపోథెర్మియా లక్షణాలు కనిపించినట్లు తెలిపారు.

అర్ధరాత్రి వేళ.. వారణాసి రోడ్డును తనిఖీ చేసిన మోదీ

వారణాసి జనం సాక్షి:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఉత్తర్‌ప్రదేశ్‌లో పర్యటిస్తున్నారు. గురువారం రాత్రి తన సొంత నియోజకవర్గం వారణాసి చేరుకున్న ఆయన.. వచ్చీ రాగానే స్థానికంగా ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. కొత్తగా నిర్మించిన శివ్‌పుర్- ఫుల్‌వరియా - లహ్‌రతారా మార్గ్‌ను అర్ధరాత్రి వేళ తనిఖీ చేశారు. ఆయన వెంట రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని సోషల్ మీడియాలో పంచుకున్నారు. రూ.360 కోట్లతో నిర్మించిన ఈ మార్గ్‌ను ఇటీవలే ప్రారంభించారు. దీని వల్ల దక్షిణ వారణాసి ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గాయని మోదీ తెలిపారు. ఈ రహదారి మార్గంతో బనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి వారణాసి ఎయిర్‌పోర్టుకు వెళ్లే సమయం దాదాపు సగం తగ్గినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ తనిఖీలకు ముందు వారణాసి వీధుల్లో మోదీ రోడ్‌షోలో పాల్గొన్నారు. రాత్రి వేళ అయినప్పటికీ.. ఆయనను చూసేందుకు ప్రజలు రహదారుల వెంట బారులు తీరారు. ప్రధానిపై పూలవర్షం కురిపించారు. పర్యటనలో భాగంగా వారణాసిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. బనారస్ హిందూ యూనివర్సిటీలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. సంత్ గురు రవిదాస్ జన్మస్థలిని దర్శించుకున్నారు.

ప్రజాధనంతో జగన్ హెలికాప్టర్లు ఎలా సమకూర్చుకుంటారు?నాదెండ్ల

తాడేపల్లిగూడెం జనం సాక్షి:

ఈ నెల 28న జనసేన-తెదేపా సభ నిర్వహిస్తోందని.. ఉమ్మడి ప్రణాళికలను సభ ద్వారా వెల్లడించబోతున్నామని జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసమే తమ పొత్తు అని వివరించారు. ప్రజాధనంతో జగన్ హెలికాప్టర్లు ఎలా సమకూర్చుకుంటారని ప్రశ్నించారు. 'దిగిపోయే ముందు కూడా జగన్ ఖజానా ఖాళీ చేస్తున్నారు. వైకాపా ప్రచారం కోసం ప్రభుత్వ ధనం ఎలా వాడతారు? హెలికాప్టర్లను అద్దెకు తీసుకోవడంపై విచారణ చేపట్టాలి. జనసేన, తెదేపాతో భాజపా కలవాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షిస్తున్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సాయం అవసరం" అని నాదెండ్ల అన్నారు.

నావల్నీ కుటుంబాన్ని పరామర్శించిన బైడెన్

రష్యా అధ్యక్షుడు పుతిన్ రాజకీయ ప్రత్యర్థి అలెక్సీ నావల్నీ అనుమానాస్పద మృతి సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన కుటుంబాన్ని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పరామర్శించారు. కాలిఫోర్నియాలోని ఒక హోటల్‌లో నావల్నీ సతీమణి యులియా, కుమార్తె దాశా.. బైడెన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన వారిని ఓదార్చారు. ఈ మీటింగ్ గురించి ఎక్స్(ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. 'నావల్నీ మృతి వారికి తీరని లోటు. ఆయన ధైర్యం వారిలో కొనసాగుతుంది' అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నావల్నీ మృతితో రష్యాపై అమెరికా కొత్తగా మరిన్ని ఆంక్షలు విధించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

'కేజీబీ వన్-పంచ్' టెక్నిక్‌తో నావల్నీని చంపేశారా?

తన కుమారుడి మృతదేహాన్ని రహస్యంగా ఖననం చేయాలని రష్యా అధికారులు ఒత్తిడి తీసుకువచ్చారని నావల్నీ తల్లి లియుడ్మిలా వాపోయారు. ఈ మేరకు ఆమె వీడియో సందేశం విడుదల చేశారు. 'ఎలాంటి అంతిమయాత్ర లేకుండా అంతా రహస్యంగా జరగాలని అధికారులు చెప్తున్నారు' అని ఆరోపించారు. దీనిపై రష్యా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. తన కుమారుడిని కడసారి చూసేందుకు అవకాశం ఇవ్వాలని ఆమె ఇప్పటికే అధ్యక్షుడు పుతిన్‌ను వేడుకున్న సంగతి తెలిసిందే.

మెట్రో విస్తరణకు జపాన్ నిధులు

ప్రాజెక్ట్ వ్యయంలో 45 శాతం జైకా రుణాలకు సర్కారు యోచన

హైదరాబాద్ జనం సాక్షి:

మెట్రోరైలు రెండోదశలో నిధుల సమీకరణకు సంబంధించి జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా)తో తెలంగాణ ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతోంది. ప్రభుత్వం ప్రతిపాదించిన ఆరు మార్గాల్లో 70 కి.మీ.మేర మెట్రో విస్తరణకు భారీగా నిధుల అవసరం. ప్రాథమిక లెక్కల ప్రకారం రూ.17,500 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా. సాధారణంగా కేంద్రం 15 శాతం, రాష్ట్రం 35 శాతం నిధులు వెచ్చిస్తుంది. మిగిలిన 50 శాతానికి రుణాలు తీసుకుంటారు. అయితే ఈసారి మెట్రో విస్తరణను కొత్త మోడల్‌లో చేపట్టబోతున్నారు. 5 శాతం ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ)కు అవకాశం ఇస్తారు. మిగిలిన 45 శాతానికి దీర్ఘకాలానికి రుణం తీసుకోవాలని సర్కారు భావిస్తోంది. ఆ ప్రకారం దాదాపుగా రూ.8 వేల కోట్ల వరకు రుణం అవసరం ఉంటుంది. డీపీఆర్ పూర్తయ్యాక వ్యయ అంచనాలు ఖరారవుతాయి. డీపీఆర్ ఆమోదం తర్వాత కేంద్రం ఇచ్చే నిధులపై స్పష్టత వస్తుంది. తక్కువ వడ్డీరేట్లకు రుణాలు ఇచ్చే జైకా ఇండియా చీఫ్, ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి, అధికారులు చర్చించారు.

పలు ప్రాజెక్టులకు రూ.లక్ష కోట్లపైగా..

దేశంలో పలు నగరాల్లో మెట్రోప్రాజెక్ట్‌లు నిర్మాణంలో ఉన్నాయి. చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, దిల్లీ, ముంబయి, అహ్మదాబాద్, పట్నా మెట్రోరైలు ప్రాజెక్ట్‌లకు 1.07లక్షల కోట్ల రుణాలను జైకా మంజూరు చేసింది. వీటిని దీర్ఘకాలానికి చెల్లించాలని.. వడ్డీకూడా 2, 3 శాతానికి మించదని అధికారులు చెబుతున్నారు.

లాస్య నందిత దవడ ఎముక విరిగింది: 'గాంధీ' వైద్యులు

హైదరాబాద్ జనం సాక్షి:

సికింద్రాబాద్ కంటోన్మెంట్ భారాస ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతికి సంబంధించిన వివరాలను గాంధీ ఆస్పత్రి వైద్యులు వెల్లడించారు. ప్రమాదంలో ఆమె తలకు తీవ్ర గాయాలైనట్లు పోస్టుమార్టం పూర్తిచేసిన అనంతరం వైద్యులు మీడియాకు తెలిపారు. లాస్య నందిత దవడ ఎముక విరిగిందని.. ఎడమ కాలు ఎముక, ఛాతీ ఎముకలు సైతం విరిగాయని పేర్కొన్నారు. మరోవైపు, ఈ ప్రమాద ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నందిత మృతిపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామునే ప్రమాదం జరిగిందని.. డ్రైవర్ నిద్రమత్తు, వేగమే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. రెయిలింగ్‌ను ఢీకొట్టడంతో ఆమె ప్రయాణించిన కారు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
24 ఫిబ్రవరి 2024

ఆర్ఎఫ్‌సీఎల్ బాధితులకు న్యాయం చేయాలి..

- అఖిలపక్ష నాయకులు శ్వేతపత్రం విడుదల చేయాలి..
- సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్..

గోదావరిఖని, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కొత్తగా ఏర్పాటైన ఆర్ఎఫ్‌సీఎల్‌లో ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువత ఎంతో ఆశతో ఎదురుచూశారని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కె.విశ్వనాథ్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వస్తాయని కలలు కన్న నిరుద్యోగుల వద్ద లక్షలాది రూపాయలు లంచాలు తీసుకొని రోడ్డున పడేశారని ఆరోపించారు. సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు దళారులపైన చర్యలు తీసుకోలేదని, బాధితులకు న్యాయం చేయడంలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే దృష్టి సారించాలని పేర్కొన్నారు.అఖిలపక్షం పేరుతో కొంతమంది వామపక్ష పార్టీలు, విప్లవ పార్టీలుగా చెప్పుకునే నాయకులు నేటికీ ఎంత మందికి డబ్బులు ఇచ్చారో.. ఎంతమందికి న్యాయం చేశారో.. ప్రకటించే పరిస్థితి లేదని విశ్వనాథ్ తెలిపారు.లక్షలాది రూపాయలు చేతులు మారినా..నిరుద్యోగ యువతకు మాత్రం న్యాయం జరగలేదని అన్నారు.ఆర్ఎఫ్‌సీఎల్‌లో పనిచేస్తున్న యువతకు సరిగా జీతాలు రావడం లేదని, పనివేళలు కూడా మార్చే పరిస్థితి లేదని, శ్రమ దోపిడి చేస్తున్న యాజమాన్యంపైన చర్యలు తీసుకోవాలని విశ్వనాథ్ డిమాండ్ చేశారు.విప్లవ పార్టీల ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని, కలిసొచ్చే ప్రగతిశీల శక్తులను కలుపుకొని ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తామని విశ్వనాథ్ తెలిపారు.

నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రజా పాలన వచ్చింది

వీణవంక మినీ మేడారం సమ్మక్క - సారలమ్మలను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వీణవంక, ఫిబ్రవరి 23 (జనంసాక్షి): వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ లను, శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాగా కాంగ్రెస్ నాయకులు వీణవంక మండల కేంద్రానికి పెద్ద ఎత్తున తరలివచ్చి కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు గజమాలతో సత్కరించి, పూలమాలలు వేసి,శాలువతో ఘనంగా సత్కరిస్తూ స్వాగతం పలుకగా ఆలయ ప్రాంగణంలో మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ధర్మకర్త,యఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ్ నందన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మినీ మేడారం వన దేవతలు సమ్మక్క-సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... వీణవంక వన దేవతలు సమ్మక్క- సారలమ్మలను ఆశీర్వాదంతో వర్షాలు బాగా కురవాలని, రైతన్నలు సంతోషంగా ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వ్యవసాయానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దని,ఆవన దేవతల ఆశీర్వాదంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను దర్శించు కున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నియంతృత్వ పోకడకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పాలన వచ్చిందని అన్నారు.ప్రతిపక్షాలు కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు ఏం సాధించారో చెప్పాలని,ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని కూల్చే చేస్తామంటూ ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని కొందరు వ్యక్తులు నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, మండిపడ్డారు.ఈ దర్శన కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు,కర్ర భగవాన్ రెడ్డి.కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, జమ్మికుంట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి.కొమ్మిడి రాకేష్ రెడ్డి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యాంసుందర్ రెడ్డి.మాజీ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి.మేకల ఎల్లారెడ్డి. ఎండి సాహెబ్ హుస్సేన్.ఎండి ఎజాస్ పాషా రఘుపాల్ రెడ్డి, కోమ్మిడి రాకేష్ రెడ్డి,పంజాల సతీష్.మ్యాక వీరయ్య,నల్ల కొండల్ రెడ్డి, ఎండి రజాక్.అనిల్ రెడ్డి.వీరస్వామి,మద్దుల ప్రశాంత్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్‌యువనాయకులు,అభిమానులుతదితరులు పాల్గొన్నారు.

శ్రీసమ్మక్క-సారలమ్మను దర్శించుకున్న జీఎం..

గోదావరిఖని, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :

గోదావరినది పరివాహక ప్రాంతంలో శ్రీసమ్మక్క-సారలమ్మ జాతరలో అమ్మవార్లను ఆర్‌జీ-1 ఏరియా జీఎం చింతల శ్రీనివాసు, సేవా అధ్యక్షురాలు లక్ష్మి-శ్రీనివాసు కుటుంబ సభ్యులతో కలిసి సమ్మక్క-సారలక్క అమ్మవార్లను దర్శించుకొని..ముడుపులు చెల్లించారు.ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఆర్‌జీ-1 ఏరియా సహకారంతో భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క- సారలమ్మ జాతర ప్రాంగణంలో భక్తులకు మంచినీటి సౌకర్యం, అమ్మ వార్ల దర్శనానికి వెళ్ళు భక్తులకు ప్రత్యేక బ్యారికేడ్స్, విద్యుత్తు సౌకర్యం, స్నానఘట్టాలు, పరిసర ఆలయ ప్రాంగణమంతయు లైటింగ్ తదితర ఏర్పాట్లు నిర్వహించడం జరిగినదని అమ్మవారి సేవలో ఆర్‌జీ-1 ఏరియాలోని ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆర్‌జీ-1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జీఎంను జనగామ కార్పోరేటర్ జనగామ కవిత సమ్మక్క-సారక్క ఆలయ కమిటీ సభ్యులు జీఎంను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో యస్ అండ్ పిసి సెక్యురిటీ జూనియర్ ఇన్‌పెక్టర్స్ శ్రీనివాస్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుఖసంతోషాలు.. ఆయురారోగ్యాలతో ఉండాలి

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్‌ప్రసాద్‌లాల్..

గోదావరిఖని, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) :జిల్లాలోని ప్రజలంతా సుఖసంతోషా లతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రా ర్థించినట్లు అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్ తెలిపారు.శుక్రవారం అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ దంపతులు అంతర్గాం మండలం గోలివాడ, గోదావరిఖనిలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరను సందర్శించి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ, తల్లుల చల్లనిదీవెనలు భక్తులందరిపై ఉండాలని,జిల్లా ప్రజలంతా సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో జాతరలు నిర్వహిస్తారని, జిల్లాలో గోదావరిఖని జనగామ, అంతర్గాం మండలంలోని గోలివాడ సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొనడం సంతోషంగా ఉందని, జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని ఆయన తెలిపారు.అనంతరం జాతర నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు కలెక్టర్ దంపతులకు శాలువాతో సత్కరించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత దేవాదాయ, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దగ్ధమైన గుడిసెల బాధితులను పరామర్శించిన బండి సంజయ్..

- పునరావాసానికి అవసరమైన సహాయ సహకారలందిస్తానని హామీ..
- ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరిన ఎంపీ బండి సంజయ్ కుమార్..

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : అగ్ని ప్రమాదంలో గుడిసెల దగ్ధమై సర్వస్వం కోల్పోయిన వడ్డెర బాధిత కుటుంబాలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ శుక్ర వారం రోజు పరామర్శించారు. దగ్ధమైన గుడిసెలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలు సంజయ్ వద్దకు వచ్చి తాము సర్వస్వం కోల్పోయామని వాపోయారు. కష్టపడి దాచుకున్న బంగారంతోపాటు ఉపాధి కల్పిస్తున్న యంత్రాలను, వాహనాలు సైతం అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయని వాపోయారు. తినడానికి తిండి లేని పరిస్థితుల్లో తమకు తాత్కాలిక బసను కల్పించడంతోపాటు భోజన వసతిని మీరే (బండి సంజయ్) కల్పించారని, నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రి అందించారని పేర్కొన్న బాధితులు మీకు రుణపడి ఉంటా మని బండి సంజయ్‌కు చేతులెత్తి నమస్కరించారు. కోల్పోయిన గుడిసెలను మళ్లీ వేసుకోవాలనుకుంటున్నామని ఆదుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. గుడిసెలు వేసుకుని తిరిగి జీవనాన్ని కొనసాగించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం బాధితులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ లో గత రెండు దశాబ్దాలుగా గుడిసెలు వేసుకుని వడ్డెరలు నివసిస్తున్నరు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు బయలుదేరి వెళ్లిన సమయంలో వారు నివాసం ఉంటున్న గుడిసెలన్నీ సిలిండర్ పేలి దగ్ధమయ్యాయి. నిత్యావసర వస్తువులు, దాచుకున్న గోల్డ్ సహా సర్వస్వం కోల్పోయారు. విషయం తెలిసిన వెంటనే బీజేపీ పక్షాన వారికి అన్ని విధాలా సహాయ సహకారా లందించా మని వారికి తిరిగి గుడిసెలు వేసు కునేందుకు సాయం చేస్తామని ఉపాధికి అవసరమైన యంత్రాలను కోల్పోయారని వాటిని కూడా అవసరమైన మేరకు సమకూరుస్తామని ప్రభుత్వం వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నామని పేర్కొన్నారు.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌కు వినతీపత్రం..

గోదావరిఖని, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) : గోదావరి బ్రిడ్జి జనగామ శ్రీసమ్మక్క-సారలమ్మ జాతర ఆదాయం నుంచి 30శాతం ఆదాయం జనగామ గ్రామంలోని శ్రీత్రిలింగ రాజరాజేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కేటాయించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతీపత్రాన్ని శుక్రవారం అందించారు.ఆలయ ప్రాంగణం నుంచి కంకవణం గ్రామస్తులు సహకారంతో అంగరంగ వైభవంగా తీసుకెళ్తున్నారు.ఈ క్రమంలో మినీమేడారంగా పిలవబడే జనగామ సమ్మక్క-సారలమ్మ జాతంకు వస్తున్న ఆదాయంలో కొంత నిధులు శివాలయం అభివృద్ధికి కేటాయించకపోవటం జరుగుతుంది. ఆదాయం నుంచి 30శాతం నిధులను అభివృద్ధికి ఇవ్వాలని కోరుతున్నా ఇవ్వడం లేదని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌కు ఇచ్చిన వినతీపత్రంలో పేర్కొన్నారు.ప్రస్తుతం జాతర కమిటీ పదివేల రూపాయిల నుంచి 30వేల రూపాయిలు మాత్రమే ఇవ్వటం జరుగుతుందని తెలిపారు.జాతర ఆదాయం నుంచి 30శాతం నిధులు శ్రీత్రిలింగ రాజరాజేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి కేటాయించాలని వినతీపత్రంలో కోరారు. వినతీపత్రం ఇచ్చిన వారిలో బీఆర్ఎస్ నాయకులు తోకల రమేష్‌తో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు అర్కూటీ శంకర్, పార్టీ నాయకులు తుంగపిండి లింగస్వామి, ఊదరి రవీందర్, దుర్గం భూమయ్య, ఆరెళ్ల రవితేజ. తదితరులున్నారు.

నగరపాలక సంస్థ బడ్జెట్ అంకెలు మారుతున్నాయి..

- రామగుండం ప్రాంతం అభివృద్ధి జరగడం లేదు..
- యేటా నగరపాలక సంస్థకు రూ.100 కోట్లు కేటాయించాలి..
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..

గోదావరిఖని, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) : రామగుండం నగరపాలక సంస్థ ప్రతియేటా బడ్జెట్ భారీ ఊహాలు.. అంకెలగారడితో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. కానీ, అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందుతుందన్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ విమర్శించారు. ఊహా జనీతంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం మెజార్టీ సభ్యులతో ఆమోదింప చేసుకోవడం అలవాటుగా మారిందన్నారు. కనీసం బడ్జెట్‌పై చర్చ జరుపకపోవడం ప్రతిపక్షాల గొంతు నొక్కడం సరికాదన్నారు.రాష్ట్రంలోనే ప్రముఖ నగరాల్లో రామగుండంకు ప్రత్యేక పేరుఉందని, మాంచెస్టర్ ఆఫ్ ఇండియాగా పెరుగాంచినా.. అభివృద్ధిలో పూర్తిగా వెనకపడిపోయి అవినీతిలో అగ్రభాగాన నిలుస్తుందన్నారు. యేటా రెండు మూడు వందల కోట్ల రూపాయల బడ్జెట్ తయారు చేయడం, ప్రజానీకాన్ని నమ్మించడం, ప్రభుత్వాల నుండి నిధులు రావని తెలిసినా అంకెల గారడితో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.211 కోట్ల 22 లక్షల 27వేల అంచనాలతో బడ్జెట్ రూపొందించారని, వాటిని అన్ని రకాలుగా అభివృద్ధి పనులకు అమలు చేయాలని డిమాండ్ చేశారు.రామగుండం నగరంలో అభివృద్ధి పనులు జోరుగా కొనసాగుతాయని, నిరంతరం అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని, ఒకవైపు వారి నగరపాలక సంస్థలో అధికార పార్టీ కార్పొరేటర్లే పనులు జరగడంలేదని ప్రజలకు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడుతున్నామని ముఖ్యప్రజా ప్రతినిధులకే మొరపెట్టుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాల యంలో గురువారం నిర్వహించిన బడ్జెట్ 2024-25 ప్రత్యేక సమావేశం నిర్వహించి చురుగ్గా పనులు చేపడుతామని ప్రతి బడ్జెట్ సమావేశంలో పాడిందే పాటగా పడుతున్నారు తప్ప, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని,అభివృద్ధి ఎక్కడ జరుగుతుందని ప్రశ్నిం చారు.రాష్ట్ర బడ్జెట్‌లో కూడా ప్రతి ఏటా రామగుండం కార్పొరేషన్‌కు వంద కోట్లు రూపాయలు నిధులు తీసుకురావాలని ఎమ్మేల్యేకు దినేష్ సూచించారు. రాబోయే 20 ఏళ్లలో పరిస్థితులు అంచనా వేసి నగరాన్ని అభివృద్ధి దిశలో నడిపించడానికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నరని చెప్తున్నప్పటికి, కొంతమంది అధికారులు ముఖ్య ప్రజాప్రతినిదులు అవగాహన రాహిత్యం వల్ల మీకు అవినీతి మీద ఉన్న శ్రద్ధ, అభివృద్ధి మీద లేక 20 ఏళ్ళ అభివృద్ధి నిలిచిపోయిం దని ఆగ్రహం వ్యక్తం చేశారు.యాభై డివిజన్లలో అభివృద్ధి చేస్తున్నామని చెప్తున్నారు కానీ, ఏమీ చేశారో ప్రజలకి శ్వేతపత్రం విడుదల చేసి చూపించాలని హితువు పలికారు.గోదావరిఖనిలోని డివిజన్లలో ఎలాంటి ప్రగతి లేకున్నా 24గంటలు నగరాన్ని అద్భుతంగా హంగుఆర్భాటాలతో కొందరు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.

ముంపు గ్రామాల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం : ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 24 (జనంసాక్షి): మధ్యమానేరు ప్రాజెక్టులో సర్వం కోల్పోయి నిర్వాసులైన ముంపు గ్రామాల ఆర్థిక అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ముంపు గ్రామాలలోని మత్స్యకారులకు కేజ్ కల్చర్ లో భాగంగా రాహు, బొచ్చె, బంగారు తీగ తదితర చేప పిల్లల పెంపకంపై వారికి అవగాహన సదస్సును వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్యశాఖ అధికారులు మత్స్యకారులకు కేజ్ కల్చర్ చేపల పెంపకంపై వీడియో ద్వారా వివరించారు. ఈ యూనిట్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఉందన్నారు. తక్కువ స్థలంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాన్ని పొందడమే దీని లక్ష్యమన్నారు. అనంతరం మత్స్యకారులకు కేజ్ కల్చర్ పై అవగాహన కల్పించి, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతు ముంపు గ్రామాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి కేజ్ కల్చర్ చేపల పెంపకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో చేపల పెంపకంతో లాభాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ముంపు గ్రామాల సమస్యలు త్వరలో పరిష్కరించుకుందామని, ప్రజలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హులందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మధ్యమానేరు ప్రాజెక్ట్ పరిధిలో మొత్తం 1600 మత్స్యకారుల కుటుంబాలు రిజిస్టర్ అయి ఉన్నాయన్నారు. ప్రస్తుతం మొత్తం 1100 కుటుంబాలకు ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ- రాఘవరెడ్డి మాట్లాడుతూ పథకాన్ని సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా రాణించాలన్నారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ యూనిట్ మొత్తం విలువ రూ 3 లక్షలని, దానిలో పురుషులకు 40 శాతం, మహిళలకు 60 శాతం సబ్సిడీ ఉందన్నారు. గ్రామంలోనే నోడల్ బ్యాంక్ ఆధ్వర్యంలో రేపటి నుంచి శిబిరం ఏర్పాటు చేస్తామని, అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. చేపల పెంపకంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా టూర్ ప్రోగ్రాం ఏర్పాటు చేస్తామని, అర్హులందరూ వినియోగించుకోవాలన్నారు.. అనుపురంలోని శాలివాహన సంఘ భవనంలో మొదటి విడుత అనుపురం, రుద్రవరం, కోడుముంజ, చింతల్ ఠాణ గ్రామాల్లో డిఆర్డిఎ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ లోని వివిధ మాడల్లలో అధునాతన ఫ్యాషన్ డిజైనింగ్, మిల్లెట్స్ ఆధారిత ఆహార ఉత్పత్తుల తయారీపై శిక్షణ తరగతులు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి విప్ ఆది శ్రీనివాస్, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్, మిల్లెట్ ఆధారిత ఆహార పదార్థాల తయారీ ఫై 15 రోజులు శిక్షణ ఇస్తారని, ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల దాకా ఉంటుందన్నారు. మహిళలకు ఉదయం టిఫిన్, భోజనం, స్నాక్స్ ఉంటాయని, శిక్షణ కాలంలో రోజు రూ 50 ఇస్తారన్నారు. మహిళలు శిక్షణను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. స్కూల్ యూనిఫామ్లు కూడా వీరి ద్వారా కుట్టించే విధంగా చర్యలు చేపడతామని విప్ తెలిపారు. పేపర్ బ్యాగులు కుట్టిస్తే వేములవాడ ఆలయం, అలాగే పట్టణంలోని దుకాణాల్లో తీసుకునేలా ప్రయత్నం చేస్తామని వారికి భరోసా ఇచ్చారు.కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం అనుపురం లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పూజారి గౌతమి ప్రారంభించారు, మహిళలు శిక్షణ కాలంలో నేర్పించే అంశాలపై దృష్టి సారించాలని కోరారు. మీరందరూ చాలా మందికి ఆదర్శ ప్రాయంగా నిలువాలన్నారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్, డీఆర్డీఓ శేషాద్రి, నాబార్డ్ ఏజీఎం మోహన్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖా అధికారి శివప్రసాద్, ఎంపీపీ బూర వజ్రమ్మ, జడ్పీటీసీ మ్యాకల రవి, ఎంపీటీసీలు గాలిపెల్లి సువర్ణ స్వామి గౌడ్ బాస రాజశేఖర్, మత్స్యకారులు మహిళలు పాల్గొన్నారు.

విద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి..

- సీబీఎస్‌సీ సిలబస్ అనుమతులు లేకున్నా పాఠశాల రన్ చేశారు..
- శ్రీఅక్షర స్కూల్ పేరుతో అక్రమంగా నిర్వహించారు..
- జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం..
- ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ చీఫ్ మద్దెల దినేష్..

గోదావరిఖని, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా విద్యాధికారి పై చర్యలు తీసుకోవాలని ఫైట్ ఫర్ బీటర్ సొసైటీ చీఫ్ మద్దెల దినేష్ జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణశ్రీకి గురువారం వినతి పత్రం ఇచ్చారు. రావూస్ పాఠశాల యాజమాన్యం సీబీఎస్‌సీ సిలబస్ అనుమతులు లేకున్నా శ్రీఅక్షర స్కూల్ పేరుతో ఇంతకాలం అక్రమంగా పాఠశాల నిర్వహించారనీ వినతి పత్రంలో ఆరోపించారు. ప్రస్తుతం 10వ తరగతి బోర్డు పరీక్షలకు కూడా అదే అక్షర పేరుతో విద్యార్థులను హాజరు పరుస్తున్నారు.ఈ విషయమై గతంలోనూ అనేకసార్లు జిల్లా విద్యాధికారికి ఫిర్యాధు చేయటం జరిగిందనీ,సదరు విధ్యాధికారి మాధవి రావూస్ యాజమాన్యం నుండి రూ.5లక్షల ముడుపులు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయన్నారు.అందుకే రావూస్‌పై చర్యలకు ఉపక్రమించటంలేదని దినేష్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఈతరహా అవకతవకలకు పాల్పడుతున్న జిల్లాలోని మరికొన్ని పాఠశాలల యాజమాన్యాలను డిఇఓ మాధవి ఉద్దేశపూర్వకంగా ప్రోత్సహిస్తున్నారనీ, సదరు డిఇఓ మాధవిపై తగు చర్యలు తీసుకుని జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్టవేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.అదేవిధంగా పై విధంగా తప్పుడు సమాచారంతో అర్హతలు లేని ఆయా పాఠాశాలల్లో చేరి ఇబ్బందులకు గురవుతున్న వందలాది విద్యార్థుల భవిష్యత్తును కాపాడాల్సిందిగా కోరుతున్నామని దినేష్ తెలిపారు.అవినీతి డిఇఓపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో దినేష్ పేర్కొన్నారు.

ఖనౌరీ రైతులపై జరిపిన కాల్పులను ఖండించండి..

ప్రభుత్వ పాషవిక దాడులకు వ్యతిరేకంగా నిరసన..

గోదావరిఖని, ఫిబ్రవరి 23, (జనంసాక్షి) : కేంద్రంలో బీజేపీ నరేంద్ర మోడీ ప్రభుత్వం పాషవిక దాడులకు నిరసనగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర పిలుపులో భాగంగా శుక్రవారం గోదావరిఖని లేబర్ కోర్టు వద్ద పైలాన్ చౌరస్తాలో నల్లజెండాలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కే.రాజన్న, ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ మాట్లాడుతూ పంజాబ్, హర్యానా సరిహద్దుల్లోని ఖనౌరీ వద్ద 'కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) ఇతర రైతు డిమాండ్ల అమలుకు శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న రైతులపై రబ్బరు బుల్లెట్ కాల్పులు జరపాడాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం పాషవికంగా జరిపిన పోలీస్ కాలపుల్లో 23 ఏళ్ల శుభకరన్‌సింగ్ యువరైతు మరణించడం జరిగిందన్నారు.పాషవిక దాడిలో దాదాపు 160 మంది రైతులకు గాయాలయ్యాయని, నిరసనలు చేస్తున్న యువతను, రైతులను దేశ శత్రువులుగా మోదీ ప్రభుత్వం పరిగణిస్తున్నదని ఆరోపించారు. మోడీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వం భారతీయ రైతులను దోపిడీ చేయడానికి కార్పొరేట్, ఎంఎన్‌సీలు,విదేశీ శక్తుల ప్రయోజనాలకు సేవ చేస్తున్నాయన్నారు. 'కార్పొరేట్ అభివృద్ధి'లక్ష్యానికి ఎంతగానో అక్రమ ఒప్పందం చేసుకున్నారని, ఇది ఆర్ఎస్ఎస్, మోదీల ప్రజావ్యతిరేకతను, జాతీయ వ్యతిరేకతను మరోసారి బహిర్గతం చేసిందన్నారు.కాల్పులకు ఆదేశించిన పోలీసు ఉన్నతాధికారిని వెంటనే అరెస్టు చేయాలని, అమరవీరుడు శుభకరన్‌సింగ్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగావకాశం కల్పించి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఈ.నరేష్, ఏ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, ఎస్సీ బాబు, కే ధర్మేందర్, రాజేశం, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

జో రూట్ అరుదైన రికార్డు..

దిగ్గజ బ్యాటర్లకు సాధ్యం కానిది సాధించిన మాజీ సారథి

భారత పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ క్రికెట్ జట్టు మాజీ సారథి జో రూట్ ఎట్టకేలకు తన బ్యాట్‌కు పనిచెప్పాడు. ఈ సిరీస్‌లో భాగంగా గత మూడు టెస్టులలో అర్ధ సెంచరీ సాధించేందుకు నానా తంటాలు పడుతున్న రూట్.. రాంచీ టెస్టులో మాత్రం తనలోని అసలైన టెస్టు ఆటగాడిని బయటకు తీశాడు. 57 పరుగులకే 3, 112 రన్స్‌కు 5 వికెట్లు కోల్పోయిన ఇంగ్లండ్‌ను తన శతకంతో ఆదుకున్నాడు. రాంచీలో తొలి రోజు సెంచరీ చేయడం ద్వారా.. భారత్‌పై ప్రపంచ బ్యాటర్లలో ఎవరికీ సాధ్యం కాని రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. టెస్టులలో రూట్‌కు ఇది 31వ సెంచరీ కాగా.. భారత్‌పై పదో శతకం. తద్వారా అతడు టీమిండియాపై అత్యధిక శతకాలు (టెస్టులలో) నమోదుచేసిన ఆటగాడిగా రికార్డులకెక్కాడు. రూట్ కంటే ముందు ఈ రికార్డు ఆస్ట్రేలి యా మాజీ సారథి స్టీవ్ స్మిత్ పేరిట ఉండేది. స్మిత్.. భారత్ పై 37 టెస్టు ఇన్నింగ్స్‌లలో 9 సెంచరీ లు చేశాడు. రూట్ 52 ఇన్నింగ్స్‌లలో పది శతకాలు బాదాడు. ఈ జాబితాలో గ్యారీ సోబర్స్ (వెస్టిండీస్ - 8), వివ్ రిచర్డ్స్ (వెస్టిండీస్ -8), రికీ పాంటింగ్ (ఆసీస్ - 8)లు తదుపరి స్థానాల్లో ఉన్నారు.

కాగా టెస్టులు వన్డేలలో కలిపి రూట్‌కు భారత్‌పై ఇది 13వ శతకం. ఆస్ట్రేలియా మాజీ సారథులు రికీ పాంటింగ్, స్టీవ్ స్మిత్‌లు తలా 14 సెంచరీలతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. భారత్‌పై రూట్‌కు ఇది 20వ ఫిఫ్టీ ప్లస్ స్కోరు.

అత్యంత 'స్లో'గా..

గత కొన్నాళ్లుగా టెస్టులకే పరిమితమైన జో రూట్.. బెన్ స్టోక్స్ అండ్ కో. అలవరుచుకున్న బజ్‌బాల్ ఆటకు అలవాటుపడ్డాడు. కానీ ఇండియాలో రూట్ ప్లాన్ బెడిసికొట్టింది. బుమ్రా, అశ్విన్, జడేజాల దాటికి అతడు తొలి మూడు టెస్టులలో దారుణంగా విఫలమయ్యాడు. కానీ రాంచీ టెస్టులో బజ్‌బాల్‌ను పక్కనబెట్టి తన అసలైన టెస్టు ఆట ఆడాడు. తొలి రోజు అతడు.. 219 బంతుల్లో సెంచరీ పూర్తిచేశాడు. టెస్టులలో అతడికి ఇది మూడో నెమ్మదైన సెంచరీ. ఇంతకుముందు న్యూజిలాండ్‌పై 2019లో హామిల్టన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 259 బంతుల్లో సెంచరీ చేశాడు. 2013లో ఆస్ట్రేలియాతో లార్డ్స్ టెస్టులో సెంచరీ చేసేందుకు అతడు 247 బాల్స్ తీసుకున్నాడు. 2021లో లార్డ్స్‌లో భారత్‌తోనే జరిగిన మ్యాచ్‌లో 200 బంతుల్లో శతకం పూర్తి చేశాడు.

స్టోక్స్‌తో కలిపి రూట్ 'పింకీ ఫింగర్ సెలబ్రేషన్స్'

రాంచీ టెస్టులో సెంచరీ చేసిన తర్వాత ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్.. బౌండరీ లైన్ ఆవల ఇంగ్లీష్ జట్టు కూర్చునే డగౌట్‌లో ఉన్న సారథి బెన్ స్టోక్స్‌ను చూస్తూ తన చిటికెన వేలును చూపిస్తూ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఈ టెస్టు సిరీస్‌లో వరుసగా విఫలమవుతున్న రూట్.. సెంచరీ చేయగానే ఎంతో రిలీఫ్‌గా స్టోక్స్ వైపునకు చూస్తూ ఇలా చేశాడు. బెన్ స్టోక్స్ కూడా సెంచరీ చేసినా, మ్యాచ్ గెలిపించినా ఇలానే సెలబ్రేట్ చేసుకుంటాడు. ఇంగ్లండ్ క్రికెటర్లు 'పింకీ ఫింగర్ సెలబ్రేషన్స్' అని పెట్టుకున్న దీని వెనుకాల ఓ'చిత్ర కథ' ఉంది.

ఖాన్ బ్రదర్స్ సూపర్ షో

జాతీయ జట్టులో అన్న.. దేశవాళీలో తమ్ముడు..

దేశవాళీ క్రికెట్‌లో మూడు, నాలుగు సీజన్లుగా నిలకడగా రాణించి జాతీయ జట్టులోకి వచ్చిన తొలి టెస్టులోనే రెండు అర్ధ సెంచరీలతో రాణించాడు ముంబై బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్. రాజ్‌కోట్ వేదికగా జరిగిన తొలి టెస్టులో సర్ఫరాజ్.. బజ్‌బాల్ ఆటగాళ్లకు భారత్‌లో దూకుడుగా ఆడటమెలాగో తన రంజీ టీమ్ సహచర ఆటగాడు జైస్వాల్‌తో కలిసి చూపించాడు. ఆడిన తొలి టెస్టుతోనే విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న సర్ఫరాజ్.. రాంచీ టెస్టులోనూ సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నాడు. జాతీయ జట్టులో అన్న అదరగొడుతుంటే దేశవాళీలో తమ్ముడు ముషీర్ ఖాన్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో అతడు తొలి రోజు.. 216 బంతుల్లో 10 బౌండరీల సాయంతో 128 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.

శుక్రవారం బరోడాతో మొదలైన ఈ మ్యాచ్‌లో ముంబై ఓపెనర్లు పృథ్వీ షా (33), భుపెన్ లవానీ (19)లు విఫలమైనా.. కెప్టెన్ అజింక్యా రహానే (3), షామ్స్ ములాని (6)లు ఆదుకోకున్నా ముషీర్ ఖాన్ ముంబైని ఆదుకున్నాడు. ఇటీవలే ముగిసిన ఐసీసీ అండర్ - 19 వరల్డ్ కప్‌లో భాగంగా రెండు శతకాలతో పాటు బౌలర్‌గా భారత్ జట్టు తరఫున మెరుపులు మెరిపించిన ముషీర్.. దేశవాళీలో రీఎంట్రీ మ్యాచ్‌లో సెంచరీ కొట్టాడు. సుయాన్స్ షెడ్గె (20), హార్ధిక్ తమోర్ (30 నాటౌట్)ల అండతో ముంబైని నిలబెట్టాడు. ముషీర్ సెంచరీతో ముంబై.. తొలి రోజు 90 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 248 పరుగులు చేసింది.

అయ్యర్, కిషన్‌లకు షాకివ్వనున్న బీసీసీఐ

టీమిండియా యువ క్రికెటర్లు ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్‌లకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) షాకివ్వనుందా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. జాతీయ జట్టు నుంచి తప్పుకున్న ఈ ఇద్దరూ దేశవాళీలో ఆడాలని బీసీసీఐ పదే పదే ఆదేశించినా ఈ ఇద్దరూ పెడచెవిన పెట్టారు. దీంతో ఈ ఇద్దరి సెంట్రల్ కాంట్రాక్టులను తొలగించనున్నట్టు బోర్డు వర్గాల సమాచారం. ఈ మేరకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ.. ఈ ఏడాది సెంట్రల్ కాంట్రాక్టులు పొందబోయే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి అందించిందని.. బీసీసీఐ త్వరలోనే దానిని వెల్లడించనున్నట్టు తెలుస్తోంది. ఇషాన్ గతేడాది డిసెంబర్‌లో భారత్ తరఫున ఆఖరి మ్యాచ్ ఆడగా శ్రేయస్ అయ్యర్.. ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో భాగంగా తొలి రెండు టెస్టులు ఆడాడు. ఈ ఇద్దరూ జాతీయ జట్టు నుంచి తప్పుకున్నా దేశవాళీలో ఆడాలని బీసీసీఐ, టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్ ద్రావిడ్ పదే పదే కోరినా పట్టించుకోలేదు. దక్షిణాఫ్రికా పర్యటన నుంచి అర్ధాంతరంగా స్వదేశానికి వచ్చిన ఇషాన్.. రెండు నెలల నుంచి బోర్డుతో పాటు సెలక్టర్లకు, తన స్టేట్ రంజీ టీమ్ మెంబర్స్‌తో అంటీముట్టనట్టుగా ఉంటున్నాడు. స్వయంగా రాహుల్ ద్రావిడ్ కూడా ఇషాన్ జాతీయ జట్టులోకి రావాలంటే దేశవాళీలో ఆడాలని కోరినా అతడు వినిపించుకోలేదు. ఇషాన్ వ్యవహారంతో బీసీసీఐ గుర్రుగా ఉంది. అతడి వివాదం నడుస్తున్నప్పుడే బీసీసీఐ కూడా జాతీయ జట్టులో నేరుగా రావడం కుదరదని, కచ్చితంగా దేశవాళీలు ఆడాలని ప్రతి ప్లేయర్‌కు ఈమెయిల్ ద్వారా ఆదేశాలిచ్చింది. రంజీలలో భాగంగా జార్ఖండ్ జట్టు ఇటీవలే ఆఖరి లీగ్ మ్యాచ్ ఆడినా ఇషాన్ అందులో పాల్గొనలేదు. బరోడాలో హార్ధిక్ పాండ్యాతో కలిసి కిరణ్ మోరే అకాడమీలో ట్రైనింగ్ తీసుకుంటున్న వీడియోను గురువారం తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పోస్ట్ చేశాడు.

ఏడుపు రానిది ఎలా ఏడవాల్రా..పంత్ ?

- గుజరాతీ ఫుడ్ నచ్చదన్న హార్ధిక్..
- ప్రమోషనల్ స్టంట్సే అంటున్న ఫ్యాన్స్

ఐపీఎల్ -17 సీజన్‌లో తొలి విడత షెడ్యూల్‌ను బీసీసీఐ విడుదల చేసిన వెంటనే దేశంలో ఈ లీగ్ హంగామా మొదలైంది. నేటికి సరిగ్గా 29 రోజులు మాత్రమే ఉన్న ఐపీఎల్‌కు హైప్ తీసుకొచ్చేందుకు బ్రాడ్‌కాస్టర్లు పడరాని పాట్లు పడుతున్నారు. భారత స్టార్ క్రికెటర్లతో యాడ్స్ చేయిస్తూ హైప్ తీసుకొస్తున్నారు. ఇందులో భాగంగా ఐపీఎల్ -17 ద్వారా ఈ లీగ్‌లోకి రీఎంట్రీ ఇవ్వబోతున్న ఢిల్లీ క్యాపిటల్స్ సారథి రిషభ్ పంత్, ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్ధిక్ పాండ్యాతో ఈ లీగ్ టెలివిజన్ హక్కులు పొందిన స్టార్ స్పోర్ట్స్ ప్రోమో వీడియోలు చేయిస్తోంది. తాజాగా ఈ ఇద్దరికీ సంబంధించిన లీక్డ్ వీడియోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. స్టార్ స్పోర్ట్స్ ప్రోమో షూట్‌లో భాగంగా పంత్ అసిస్టెంట్ డైరెక్టర్‌తో.. 'ఇక్కడ ఏడవాలని రాసి ఉంది. నేను ఏడవడం, ఎమోషనల్ అవ్వడం ఎప్పుడైనా చూశావా..? మరి ఉన్నఫళంగా ఏడుపు రమ్మంటే ఎలా వస్తుంది..? నాకు కన్నీళ్లు రావడం లేవు. ఈ యాడ్‌లో ఆ ఏడ్చే సీన్‌ను మార్చేయండి. కొత్త ఐడియాతో రమ్మని మీ డైరెక్టర్‌కు చెప్పు..' అని అంటున్నాడు.



స్వదేశంలో సాకర్ పండుగ.. యూ టర్న్ తీసుకున్న స్టార్ ఫుట్‌బాలర్

ప్రతిష్ఠాత్మక యూరో చాంపియన్‌షిప్ ముందు జర్మనీ మిడ్‌ఫీల్డర్ టోని క్రూస్ రిటైర్మెంట్ నిర్ణ యం వెనక్కి తీసుకున్నాడు. మూడేండ్ల క్రితం ఆటకు వీడ్కోలు పలికిన అతడు యూరో కప్ 2024లో దేశం తరఫున ఆడాలని ఈ నిర్ణయ ం తీసుకున్నట్టు చెప్పాడు. ఈ విషయాన్ని అతడు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించాడు. 'ఫెడరల్ కోచ్ అభ్యర్థన మేరకు మళ్లీ జట్టులో కి వస్తున్నా' అని క్రూస్ పోస్ట్ పెట్టాడు. దాం తో, జర్మనీలోని ఫుట్‌బాల్ అభిమానులు హర్ష ం వ్యక్తం చేస్తున్నారు. యూరో కప్ 2021లో ఇంగ్లండ్ చేతిలో జర్మనీ 2-0తో ఓడిపోయిం ది. ఆ ఓటమిని భరించలేక క్రూస్ రిటైర్మెంట్ ప్రకటించాడు. అక్కడితో అతడి కెరీర్ ముగి సిందని అనుకున్నారంతా. కానీ, అనూహ్యం గా యూరో చాంపియన్‌షిప్ ముందు క్రూస్ మళ్లీ తెరపైకి వచ్చాడు.

మా సినిమాకు పిల్లా బచ్చాలు రావద్దు

ఎ సర్టిఫికెట్‌ను ప్రమోట్ చేస్తున్న తంత్ర

ఏ దర్శకనిర్మాత అయినా.. తమ సినిమా అందరూ చూడాలని కోరుకుంటారు. కానీ.. ఈ దర్శక నిర్మాతలు ముందే వార్నింగ్ ఇస్తున్నారు. కారణం.. ఈ సినిమాకు వచ్చిన సెన్సార్ సర్టిఫికేట్ అలాంటిది మరి. తమ సినిమాకి ఎ సర్టిఫికేట్ రావడంపై 'తంత్ర' టీమ్ వెరైటీగా రియాక్ట్ అయ్యింది. మా సినిమాకి పిల్ల బచ్చాలు రావద్దని హెచ్చరిస్తూ 'ఎ ని పెద్దగా హైలైట్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేసింది. నిజానికి ఇదొక సరికొత్త క్రియేటివ్ ప్రమోషనల్ స్ట్రాటజీ అని చెప్పుకోవాలి. అలానే తమ సినిమా మంచి హార్రర్ ఎలిమెంట్స్‌తో థ్రిల్ చేస్తుందని కాన్ఫిడెంట్‌గా ఉన్న మేకర్స్.. చిన్నపిల్లలు రావద్దని వారిస్తూ.. వార్నింగ్ ఇస్తున్నారు.

ఈ ప్రమోషనల్ స్ట్రాటజీ నిజంగానే మంచి స్పందనను రాబట్టుకుంటోంది. ఈ వార్నింగ్.. అంతా ఈ సినిమా గురించి మాట్లాడుకునేలా చేస్తుంది. ఇప్పటికే రిలీజైన్ చిత్ర టీజర్, సాంగ్స్ మంచి స్పందన రాబట్టుకోగా.. తాజాగా మేకర్స్ వదిలిన వార్నింగ్ పోస్టర్ మరింతగా.. ఈ సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. హీరోయిన్ అనన్య నాగళ్ల ఫ్లలెటూరి అమ్మాయిగా, క్షుద్రపూజలకి గురైన బాధితురాలిగా టీజర్‌లో కనపడితే.. 'ధీరే ధీరే' సాంగ్‌లో అందమైన ప్రియురాలిగా కుర్రాళ్ల మనసుల్ని కొల్లగొడుతోంది. అనన్య నాగళ్లకి జోడీగా శ్రీహరి ఫ్యామిలీ నుంచి వచ్చిన ధనుష్ రఘుముద్రి ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణకానున్నాడు. వీరే కాకుండా 'మర్యాదరామన్న' ఫేం సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ఈ హార్ట్‌హిట్టింగ్ హార్రర్ డ్రామాకి తమదైన గాఢతని తీసుకొచ్చారని దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి తెలుపుతున్నారు. మారుమూల శ్రీకాకుళం జిల్లాలోని ఒక గ్రామం నుంచి వచ్చిన ఈ దర్శకుడు వాల్ట్‌డిస్నీలో పనిచేసే స్థాయికి ఎదిగి, సినిమా తీయాలన్న తన లక్ష్యాన్ని 'తంత్ర'తో సాధించారు. ఫస్ట్ కాపీ మూవీస్, బిదవే ఫిల్మ్స్ బ్యానర్స్ సంయుక్తంగా రూపొందించిన ఈ సినిమా ట్రైలర్‌ని త్వరలోనే విడుదల చేస్తామని నిర్మాతలు నరేష్ బాబు, రవి చైతన్య తెలిపారు.

మంచి పాత్రలు వస్తే మళ్లీ నటిస్తా

మన్మథుడు హీరోయిన్ అన్షు

తాగితే కదా నచ్చుతుందో లేదో తెలిసేది'... ఈ డైలాగ్ వినగానే 'మన్మథుడు' చిత్రం ఎలాగైతే గుర్తొస్తుందో అమాయకంగా ఆ డైలాగ్ చెప్పిన అన్షు కూడా అంతే గుర్తొస్తుంది. మన్మథుడు చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన ఈ బ్యూటీ ప్రభాస్‌తో 'రాఘవేంద్ర' చిత్రంలో నటించింది. తమిళంలో రెండు చిత్రాల్లో గెస్ట్ అపీయరెన్స్ లో కనిపించి మెప్పించింది. హీరోయిన్‌గా నటించించి రెండు చిత్రాల్లోనే అయినా యువత మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఆ తర్వాత ఆమె ఏ సినిమాలోనూ కనిపించలేదు. సచిన్ సగ్గర్‌ను పెళ్లి చేసుకుని స్థిరపడింది. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఆమె మీడియా ముందుకొచ్చింది. తాజాగా ఓ తెలుగు మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సడెన్ గా సినిమాలు ఎందుకు వదిలేయాల్సి వచ్చిందో కారణాలను చెప్పింది. 'ఇంగ్లండ్‌లో పుట్టి పెరిగినప్పటికీ.. మా పూర్వీకులు భారతీయులే. 16 ఏళ్ల వయసులో ఇండియా వచ్చాను. అప్పుడే మన్మథుడు సినిమాలో ఆఫర్ వచ్చింది, దీంతో నా కల నిజమైనట్టు అనిపించింది. అయితే సినిమాల్లో యాక్టివ్ కావాలనుకున్నా. కానీ చిన్న వయసు కావడంతో చదువుపై కూడా దృష్టి పెట్టాలనుకున్నా. కానీ మంచి అవకాశాలు రావడంతో సినిమాల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పుడంటే పీఆర్ టీమ్‌లు వున్నాయి. కానీ అప్పుడు నాన్నే నా వెంట ఉండేవారు. ఎక్కడికి వెళ్లాలన్నా నాన్న పర్మిషన్ తీసుకోవాల్సి వచ్చేది. కథలు చెప్పడానికి ఎవరైనా వచ్చినా వాళ్లు ముందుగా నాన్ననే కలవాల్సి వచ్చేది. నేను తెలుగులో నటించిన రెండు సినిమాల్లోనూ సెకెండ్ హీరోయిన్ గానే చేశా. రెంటింటిలోనూ నా పాత్ర చనిపోతుంది. ఈ సినిమాలు చూసి మరో రెండు మూడు చిత్రాల్లో అలాంటి రోల్స్‌నే ఆఫర్ చేశారు. ఆ తరహా పాత్రలు చేయడం కన్నా ఖాళీగా ఉంటే బెటర్ అనిపించి సినిమాల్ని వదిలేశా' అని అన్నారు. ప్రస్తుతం తనకు నచ్చే

సినిమా

మళ్లీ వేగం పుంజుకున్న గేమ్ ఛేంజర్ షూటింగ్

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ కథానాయకుడిగా కోలీవుడ్ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'గేమ్ ఛేంజర్'. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. 'ఆర్‌ఆర్‌ఆర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత రామ్‌చరణ్ నటిస్తున్న ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. ఇక ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం రామోజీ ఫిలిం సిటీలో శరవేగంగా జరుపుకుంటుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ సంబంధించి రామ్‌చరణ్, నవీన్‌చంద్రపై ఓ యాక్షన్ బ్లాక్‌ని చిత్రీకరిస్తునట్లు సమాచారం. ఇక ఈ షెడ్యూల్ మార్చి 2 వరకు జరగనుంది.

ఓ సాధారణ యువకుడు అసాధారణ నాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఆవిష్కరిస్తూ చక్కటి సామాజిక సందేశంతో దర్శకుడు శంకర్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని చెబుతున్నారు. ఈ సినిమాలో తండ్రీకొడుకులుగా రామ్‌చరణ్ ద్విపాత్రాభినయంలో కనిపిస్తారు.



తెలుగులో పట్టుకోసం జాన్వీ యత్నం

గత కొన్నేళ్లలో టాలీవుడ్ మార్కెట్ కూడా విపరీతంగా పెరిగింది. దీంతో బాలీవుడ్‌లోని స్టార్ హీరోయిన్లు మాత్రమే కాదు.. యంగ్ హీరోయిన్లు సైతం తెలుగులో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఏదైనా ఆఫర్ వస్తే కాదనుకుండా ఓకే చెప్పేస్తున్నారు. అలాగే జాన్వీ కపూర్ కూడా ఎన్‌టీఆర్ సరసన నటించనున్న 'దేవర'తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టనుంది. ఇప్పటికే ఈ మూవీ నుండి తన ఫస్ట్ లుక్ కూడా విడుదల చేశారు మేకర్స్. 'దేవర'లో తను హీరోయిన్‌గా నటిస్తుందని అనౌన్స్‌మెంట్ వచ్చినప్పటి నుండి ప్రతీ ఇంటర్వ్యూలో తనకు ఈ సినిమాకు సంబంధించిన ప్రశ్నలే ఎదురవుతున్నాయి. ఇక తాజాగా పాల్గొన్న ఇంటర్వ్యూలో తెలుగు నేర్చుకోవడంపై జాన్వీ స్పందించింది. దేవర' చిత్రంలో జాన్వీ కపూర్.. తంగమ్ అనే పాత్రలో కనిపించనుంది. పల్లెటూరి పిల్లగా, అచ్చమైన తెలుగమ్మాయిగా జాన్వీ ఫస్ట్ లుక్ అందరినీ ఆకట్టుకుంది. వారంతా పెద్ద స్టార్స్‌తో పనిచేస్తున్నా కూడా నా డైలాగుల విషయంలో నాకు సాయం చేయడం కోసం ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు' అని 'దేవర' టీమ్ చేస్తున్న సాయం గురించి చెప్పుకొచ్చింది జాన్వీ కపూర్. ఎన్‌టీఆర్‌తో చేస్తున్న 'దేవర' విడుదల అవ్వకముందే సూర్య, రామ్ చరణ్ లాంటి స్టార్లతో కూడా జాన్వీ నటించనుందని తన తండ్రి బోనీ కపూర్.. ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు. దీంతో ఫ్యాన్స్ అంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ విషయంపై కూడా జాన్వీ స్పందించింది. 'మా నాన్న వెల్లి ఏదో అనౌన్స్‌మెంట్ ఇచ్చేశారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా వాయిదాల మీద వాయిదాలు వేసుకుంటూ వెళుతుంది. ఇప్పుడు ఏకంగా ఈ మూవీ రిలీజ్ ఆరు నెలలు పోస్ట్‌పోన్ అయ్యింది. దీంతో ఎన్‌టీఆర్ ఫ్యాన్స్‌తో పాటు జాన్వీ ఫ్యాన్స్ కూడా ఫీల్ అవుతున్నారు. ప్రస్తుతం జాన్వీ చేతిలో మూడు హిందీ చిత్రాలు ఉండగా.. అవన్నీ ఈ ఏడాదిలో విడుదలకు సిద్ధమవుతున్నాయి. వాటితో పాటు 'దేవర' కూడా ఇదే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

కథా,కథనంలో బలం లేని సుందరం మాస్టారు చిత్రం

ఏ సినిమా కయినా కథలో బలం ఉండాలి. కథనంలో పట్టు ఉండాలి. అప్పుడు చిన్న సినిమా అయినా ప్రేక్షకులు ఆదరిస్తారు. ప్రముఖ నటుడు రవితేజ నిర్మాణ సంస్థను ప్రారంభించి కొత్తవాళ్ళకి ప్రోత్సాహం ఇస్తూ, చిన్న సినిమాలను తీస్తున్నారు. ఇప్పుడు 'సుందరం మాస్టర్' అనే సినిమాతో కళ్యాణ్ సంతోష్ అనే కొత్త దర్శకుడిని పరిచయం చేశారు. హాస్య నటుడిగా పలు చిత్రాలలో నటించిన హర్ష చెముడు ఈ సినిమాతో కథానాయకుడిగా పరిచయం అయ్యారు. ఈ సినిమాకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు, దివ్య శ్రీపాద కథానాయకురాలు. సుందరం (హర్షవర్ధన్) ఒక ప్రభుత్వ కళాశాలలో సోషల్ టీచర్ గా పనిచేస్తూ ఉంటాడు. అతనికి కట్నం మీద ఆశ ఎక్కువ, అందుకని ఎవరు ఎక్కువ కట్నం ఇస్తారా అని పెళ్లి ప్రయత్నాల్లో ఉంటాడు. ఆ ప్రాంత ఎమ్మెల్యే (హర్షవర్ధన్)కి మిరియాలమెట్ట గ్రామం నుండి తమ వూరికి ఒక ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిని పంపించమని లేఖ వస్తుంది. మిరియాల మెట్ట అనే గ్రామ ప్రజలు బయట ప్రపంచంతో సంబంధం లేకుండా వుంటారు, ఆ గ్రామంలోకి బయట వాళ్ళకి కూడా ప్రవేశం లేదు. కానీ ఆ గ్రామంలో ఒక విలువైన వస్తువు ఎదో ఉందని, ఆ వస్తువుని కనిపెట్టి ఆ గ్రామాన్ని తన నియోజకవర్గంలో కలిపేయాలని ఎమ్మెల్యే సుందరాన్ని కోరతాడు. దానితో తనకి పేరొస్తుందని, సుందరాన్ని డిఈఓ గా ప్రమోషన్ కూడా ఇస్తానని ఎమ్మెల్యే మాట ఇస్తాడు. ప్రొమోషన్ వస్తే కట్నంగా ఇంకా ఎక్కువ డబ్బు రాబట్టవచ్చు అని సుందరం కూడా ఆ గ్రామానికి వెళ్ళడానికి ఒప్పుకుంటాడు. సుందరం ఇంగ్లీష్ టీచర్ గా మిరియాల మెట్ట గ్రామంలో అడుగుపెడతాడు. కానీ అతనికి ఆశ్చర్యంగొలిపే విషయం ఏంటంటే, అక్కడ ఆ గ్రామస్థులు అందరూ సుందరం మాస్టర్ కన్నా చక్కగా ఇంగ్లీష్ మాట్లాడుతూ వుంటారు. సుందరంకి ఇంగ్లీష్ సరిగ్గా రాదనీ అతనికే ఒక పరీక్ష పెడతారు. ఆ పరీక్షలో ఫెయిలైతే ఉరితీత అని చెప్తారు. మరి ఆ పరీక్షలో సుందరం సఫలం అయ్యాడా, విఫలం అయ్యాడా, ఇంతకీ ఆ వూర్లో వున్నా విలువైన వస్తువు ఏంటి? అది సుందరం కనిపెట్టాడా? అతనికి ప్రమోషన్ వచ్చిందా? ఇంతకీ అతని పెళ్లి సంగతి ఏమైంది? ఇవన్నీ తెలియాలంటే 'సుందరం మాస్టర్' సినిమా చూడాల్సిందే. హర్ష చెముడు కథానాయకుడిగా సినిమా అనగానే వినోదాత్మకంగా ఉంటుందని అనుకొనన్న వారికి తీవ్ర నిరాశ తప్పదు. వినోదాత్మకంగా కానీ, ఇటు ఏదైనా కథాబలం వున్న సినిమాగా కానీ తెరకెక్కించలేదు. అసలు ఈ సినిమా ద్వారా దర్శకుడు ఏమి చెప్పాలనుకున్నాడో కూడా అది చెప్పలేకపోయాడు. కథ సరిగా లేకుండా కేవలం రెండు గంటలకి పైగా ఎదో అక్కడక్కడా కొన్ని హాస్య సన్నివేశాలు పెట్టి సినిమా నడిపిద్దాం అన్న రీతిలో సినిమా సాగింది.

నటీనటుల విషయానికి వస్తే హర్ష చెముడు తన పాత్రకి తగిన న్యాయం చేసాడు. అక్కడక్కడా హాస్యం పండించాడు. దివ్య శ్రీపాద కథానాయకురాలిగా బాగుంది, కానీ ఆమెకి పెద్దగా ప్రాధాన్యం లేని పాత్ర ఇచ్చారు

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
24 ఫిబ్రవరి 2024

కాంగ్రెస్ కార్యకర్తలకు 'షాక్'

- పార్టీ కోసం పని చేయని వారికి పెద్ద పీట
- ఇబ్బంది పెట్టిన వారి చేరికతో అసహనం
- నమ్ముకున్న నాయకులే నిండా ముంచారని ఆవేదన

ఖమ్మం ప్రతినిధి (జనం సాక్షి) : ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పెద్ద షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీలో ఉన్నందుకు తొమ్మిదేళ్లుగా అనేక ఒత్తిళ్లకు, ఇబ్బందులకు గురి చేసిన వారిని స్థానిక కార్యకర్తలతో చర్చించకుండా బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం పట్ల డివిజన్ కార్యకర్తలు ఆగ్రహంగా ఉన్నారు. ఇన్నాళ్ళు ఎవరి చేతనైతే ఇబ్బందులకు గురైయ్యారో ఇప్పుడు మళ్లీ వాళ్లని డివిజన్ పెద్దమనిషిగా గౌరవించాల్సిన పరిస్థితులు కల్పించిన నాయకుల పట్ల అసహనంగా ఉన్నారు. వారితో ప్రోటోకాల్ పాటించాల్సిన దుస్థితి నెలకొందని ఇబ్బందిగా ఫీల్ అవుతున్నారు. డివిజన్‌లో మళ్లీ ద్వితియ శ్రేణి కార్యకర్త , నాయకుడిగానే మిగిలిపోవాల్సి వస్తుందని కాంగ్రెస్ కార్యకర్తలు నిరాశ చెందుతున్నారు. నాయకత్వాన్ని నమ్ముకొని ముందుకు సాగితే నిండా ముంచారని ఎవరికి చెప్పుకోవాలో తెలియక సతమతమవుతున్నారు.

మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో 21 వ డివిజన్ కార్పోరేటర్ ఆళ్ల. శిరీష, 39వ డివిజన్ కార్పోరేటర్ మదూరి ప్రసాద్, 40వ డివిజన్ కార్పోరేటర్ దాదె. అమృతమ్మ, 44వ డివిజన్ కార్పోరేటర్ పాలెపు. విజయ, 50 వ డివిజన్ కార్పోరేటర్ రాపర్తి శరత్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల కంటే ముందు వీళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో చెలరేగిపోయారని స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు. ఎన్ని రకాల ఇబ్బందులు, కేసులు పెట్టినా అనేక రకాలుగా వేధించిన హస్తం తోడును వదలకుండా నిర్విరామంగా పోరాటం చేసారు. వారు చేసిన పోరాటానికి సామాన్యులు మద్దతు పలికారు. బిఆర్ఎస్ పార్టీకి 45 కార్పోరేటర్లు, మంత్రి పదవి ఉండీ, భారీగా నగదు పంపిణీ చేసిన పువ్వాడ అజయ్ కుమార్ 50 వేల ఓట్ల భారీ తేడాతో ఓటమి పాలయ్యారు.

ఎన్నికల కంటే ముందు రోజు వరకు ఉన్న వారు మాత్రమే నా వారు .. తర్వాత వచ్చిన వారితో పని లేదు. జనం గెలిపించారు. జనం కోసం పని చేయాలని మంత్రులుగా గెలిచిన నాయకులు పదే పదే ప్రతి ప్రసంగంలో చెబుతున్నారు. దాంతో రోజు.. రోజుకు కాంగ్రెస్ కార్యకర్తల్లో మరింత జోష్ వచ్చింది. డివిజన్ లలో పని చేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ప్రజల్లో గౌరవం పెరిగింది. కాంగ్రెస్ పార్టీ అంటేనే సామాన్య ప్రజలను నాయకుడిగా మారుస్తుంది. వ్యక్తి కంటే పార్టీ సిద్ధాంతాలకే ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తుంది. అలాంటి పార్టీలోని సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చినట్లయింది. మడమ తిప్పకుండా క్లిష్టపరిస్థితుల్లో పార్టీని వీడకుండా పని చేసిన వారిని నాయకులుగా చేయాల్సిన బాధ్యత గెలిచిన ఎమ్మెల్యేలకు ఉంది. దాన్ని మరిచి శ్రమ లేకుండా ఎవరు వస్తే వారిని చేర్పించుకుంటూపోతే పోరాటం చేసే వాడి బ్రతుకు మొత్తం పోరాటంగానే మిగిలిపోతుంది. రాజకీయాల్లోకి రావాలనుకున్న వారికి పోరాటం తప్పా ఏమీ మిగలదనే సందేశం అందుతుంది. మిగతా పార్టీలకు కాంగ్రెస్ పార్టీకి తేడా కనబర్చాల్సిన నాయకులు మూస పద్ధతిని అనుసరిస్తే రానున్న కాలంలో పార్టీ కోసం పటిష్ఠంగా పని చేసే వారికి భరోసా లభించదు. పదవులిచ్చే సమయంలో నిన్న మొన్న వచ్చిన వారికి కాకుండా పార్టీ జెండాని ప్రాణంగా భావించిన వారికి మాత్రమే ఇవ్వాలని సామాన్య కార్యకర్త కోరుకుంటున్నాడు.

వివాదలకు కేరాఫ్ చేరిన కార్పోరేటర్లు

బిఆర్ఎస్ నాయకత్వం అరాచకాలు, అవినీతీ, అక్రమాలు , కబ్జాలకు నిలయమని పదే పదే చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మళ్లీ వాళ్లనే చేర్చుకుంటే చెప్పిన మాటలు అబద్ధమా.. గెలుపు కోసం ఏదైనా చెబుతామని సందేశం ఇచ్చారా అనేది అర్థం కాకుండా ఉంది. అన్ని రకాల తీవ్ర ఆరోపణలు చేసిన తర్వాత మళ్లీ వారిని పిలిచి కండువాలు కప్పడం తీవ్ర వివాదస్పదం అయ్యింది. ఏకంగా మంత్రి పేరుతో ఉన్న సోషల్ మీడియా గ్రూపులోనే సామాన్య కార్యకర్తలందరు కలిసి బిఆర్ఎస్ కార్పోరేటర్ల చేరికపై తీవ్ర అభ్యంతరం తెలిపడంతో పాటు, కాంగ్రెస్ అధి నాయకత్వం పై విరుచుకు పడ్డారు. మళ్లీ పోరాటానికి సిద్ధం అవ్వాలని పిలుపునివ్వడం విస్మయం కలిగించే అంశం. రాపర్తి శరత్ తండ్రిని కాంగ్రెస్ పార్టీ మునిసిపల్ చైర్మన్ పదవి కట్ట పెట్టింది. తన తండ్రి నమ్మిన పార్టీని కాదని శరత్ తనకు అనుకూలంగా ఉన్న పార్టీ అని భావించి బిఆర్ఎస్ లో చేరాడు. పార్టీని కాదని వెళ్లిన వ్యక్తి మళ్లీ చేర్చుకోవడం పై డివిజన్ ప్రజల్లో అభ్యంతరం వ్యక్తం అవుతుంది. పాలెపు విజయ భర్త రమణ రియల్టర్ అతను అనేక రకాల వివాదస్పద భూముల్లో తల దూరుస్తాడు, ప్రస్తుతం ఒక అపార్ట్‌మెంట్‌కు సంభందించి వివాదం కొనసాగుతుంది. దాని నుంచి బయట పడటం కోసం కాంగ్రెస్ లో చేరాడనే ప్రచారం జరుగుతుంది. ఆళ్ల శిరీష భర్త అంజి రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తాడు. ఇతని సోదరుడు ఓ ప్రధాన పత్రిక విలేకరి ఇతను బహిరంగంగా బిఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని పందేలు కాసాడని సమాచారం. తుమ్మల నాగేశ్వరరావు కు డిపాజిట్లు రావని ప్రచారం చేసాడు. ఇప్పుడు ఆళ్ల ఫ్యామిలి కాంగ్రెస్ లో చేరడం పై ఆంతర్యం అందరు అర్థం చేసుకుంటున్నారు. మదూరి ప్రసాద్ సొంత సోదరుడితోనే వివాదం పెట్టుకొని పార్టీలో చేరమంటే గతంలో తుమ్మల నాగేశ్వరరావు తనని పార్టీ టికెట్ ఇవ్వకుండా మోసం చేసారని అందుకే పార్టీ మారడం ఇష్టం లేదని క్లిష్ట సమయంలో మాజీ కార్పోరేటర్ మహబూబ్ అలీ ని తనకు టికెట్ ఇచ్చిన అజయ్ అన్నతోనే తన ప్రయాణమని చెప్పిన మదూరి ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ లో చేరే సమయంలో పార్టీ కార్యాలయం నుంచి డివిజన్ కార్యకర్తలు, నాయకులు వెళ్లి పోవడం గమనార్హం.

సమన్వయం మరిచారు

పార్టీలో సమన్వయం లోపించింది. స్థానికంగా ఉన్న క్యాడర్ ను కూర్చో పెట్టి మాట్లాడి సమన్వయ పరచాల్సిన అధినాయకత్వం దాన్ని విస్మరించింది. పార్టీ కి పెద్ద అంటే తండ్రితో సమానం కుంటుంబంలో అందరు ఒకేలాగా ఉండరు. అదే విధమైన పరిస్థితి పార్టీలోనూ ఉంటుంది. కూర్చో పెట్టి మాట్లాడాల్సిన తండ్రి బాధ్యత ఉన్న పెద్ద నాయకుడు మాట్లాడకుండా వదిలిస్తే రేపు రానున్న రోజుల్లో పార్టీ ఉనికికే కాదు.. నాయకుడికి ప్రమాదమే అని గత అనుభవాలు చెబుతున్నాయి. కార్పోరేటర్లు చేరినప్పటికి డివిజన్ లోఉన్న కార్యకర్తలు, మొదటి నుంచి పని చేసిన నాయకులు ఎవరైతే ఉన్నారో వారికే కార్పోరేటర్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని పార్టీ నాయకత్వం అభయం ఇవ్వాలి. ఎవరో చెప్పారు .. ఎవరో చేర్పించారు అంటే పార్టీకి నాయకులు వస్తారు కాని రోడ్డెక్కి పార్టీని జనాల్లోకి తీసుకెళ్లే కార్యకర్త దూరమైతే పార్టీకి అధోగతి పట్టడం ఖాయం.

విశ్వాసానికి నిదర్శనం జాగిలాలు

- డిజిపి రవిగుప్త

మొయినాబాద్, ఫిబ్రవరి 23,(జనం సాక్షి): ఏ రకమైన షరతులు లేని విశ్వాసానికి జాగిలాలు నిదర్శనమని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి గుప్తా అన్నారు. మొయినా బాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ (ఐఐటిఏ)లో శుక్రవారం నాడు 23 వ పోలీసు జాగిలాల పాసింగ్ ఔట్ పరేడ్ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి గుప్త ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ జాగిలాలు ఆప్యాయతకు, విశ్వాసానికి ప్రతీకలుగా అభివర్ణించారు. పోలీసులు దర్యాప్తు చేసి చేదించిన కేసులలో జాగిలాల పాత్ర కీలకమన్నారు. ఎన్నో కేసుల దర్యాప్తులో జాగిలాలు నిందితులను పట్టుకోవడంలో పోలీసులకు సహకరించాయని తెలిపారు. పాసింగ్ అవుట్ పరేడ్‌లో జాగిలాలు కనబరుస్తున్న ప్రతిభ, క్రమశిక్షణలను చూసి ముగ్ధుడ నయ్యానని అన్నారు. ఐఐటిఏ అందిస్తున్న శిక్షణ దేశంలోనే ఎంతో పేరు తెచ్చిందని, వివిధ రాష్ట్రాల పోలీసు అధికారులు తమ రాష్ట్ర జాగిలాలకు శిక్షణ ఇప్పించాలని కోరుతున్నారని ఆయన తెలియజేశారు. ఇప్పటికే పలు రాష్ట్రాల జాగీలాలకు ఐఐటిఏ శిక్షణ ఇస్తుందని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఇటీవల జాతీయ స్థాయి డ్యూటీ మీట్ లో పథకాలు సాధించారని ప్రశంసించారు. ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ బి.శివధర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ పేరు తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ సాధించిన విజయాలలో పోలీస్ జాగిలాలు ప్రశంసా పూర్వక పాత్రను నిర్వహించా యని వెల్లడించారు. కొన్నేండ్లుగా ఐఐటిఏ సిబ్బంది ఎంతో ప్రగతి సాధించిందని కొనియాడారు. భవిష్యత్తులో ఐఐటిఏ సిబ్బంది మరిన్ని విజయాలు సాధిం చాలని అడిషనల్ డిజిపి ఆకాం క్షించారు. ఇంటర్నెట్ సెక్యూరిటీ వింగ్ డిఐజి తఫ్సీర్ ఇక్బాల్ ప్రారంభోపన్యాసం చేస్తూ బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి పంపిస్తున్న పోలీస్ జాగిలాలకు ఐఐటిఏలో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 21 జాగిలాలు 28 మంది కేనైన్ హ్యాండర్ల పాసింగ్ అవుట్ పరేడ్‌లో పాల్గొం టున్నట్లుగా తెలిపారు. ట్రాకర్, స్లిప్పర్, అసాల్ట్, నార్కోటిక్ ఫీల్డ్‌లలో శిక్షణ కొనసాగిందన్నారు. జాగిలాల్లో లాబ్రడార్, జర్మన్ షెఫర్డ్, బెల్జియన్, మలినోయిస్ కాకర్ పానియల్ జాతులు ఉన్నాయ న్నారు. 2004వ సంవత్సరంలో 11 జాగిలాలతో ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం దాదాపు 771 జాగిలాలకు ఇప్పటివరకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన జాగిలాలకు వాటి హండర్లకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం జాగిలాలు వివిధ ప్రదర్శనలిచ్చాయి. కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఐజిపి మరియు ఎం.డి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం రమేష్, ఆర్పి ఎఫ్ ఐజీపీ అరోనా సింగ్ ఠాకూర్, ఆర్పిఎఫ్ డిఐజి ఎస్.జెడ్ఖాన్, ఇంటెలి జెన్స్ ఎస్పీ భాస్కరన్, రాజేంద్రనగర్ డిసిపి సి.హెచ్ శ్రీనివాస్, ఐఐటిఏ ఇన్చార్జి ప్రిన్సిపల్ అరవిందరావు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా..

- కలసి పోటీచేయాలన్నదే మా ఉద్దేశ్యం
- బిజెపితో సీట్ల షేరింగ్‌లో సమస్య లేదు
- అమిత్ షాతో భేటీ అనంతరం కుమారస్వామి

బెంగళూరు, ఫిబ్రవరి 23 (జనంసాక్షి): కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను తాను, తన కుమారుడు నిఖిల్ న్యూఢిల్లీలో కలిసామని, సీట్ల షేరింగ్‌పై చర్చలు జరిపామని చెప్పారు. బీజేపీతో పొత్తుపై ఎలాంటి సమస్యలు లేవు. సీట్ల షేరింగ్ విషయంలోనూ లేవు. రాష్ట్రంలోని మొత్తం 28 సీట్లను గెలుచుకోవాలన్నదే మా కూటమి లక్ష్యం అని శుక్రవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కుమారస్వామి చెప్పారు. తన సమీప బంధువు, ప్రముఖ కార్డియాక్ సర్జన్ మంజునాథ్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు, మంజునాథ్‌పై అందరికీ మంచి అభిప్రాయం ఉందని, ఆయన సర్జన్‌గా రాష్ట్ర ప్రజలకు, వైద్యరంగానికి సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆ కారణంగానే ఆయనను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారని, దానిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న బెంగళూరు రూరల్ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా మంజూనాథ్‌ను నిలబెడతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాష్ట్రానికి నిధులను డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై లేజిస్లేటివ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి సిద్దరామయ్య చేసిన ప్రసంగాన్ని కుమారస్వామి తప్పుపట్టారు. కర్ణాటక రాష్ట్రాన్ని అడుక్కుతినే రాష్ట్రంగా చేయాలని సిద్దరామయ్య అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. కర్ణాటక సంపన్న రాష్ట్రమని, సొంతంగా టాక్స్ రెవెన్యూ ఉందని, దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రానికి ఎలాంటి నిధుల కొరత లేదన్నారు. అయితే రాష్ట్రాన్ని లూటీ చేయాలని అధికార పక్షం భావిస్తున్నందు వల్లే ఖజానా ఖాళీ అవుతోందని ఆరోపించారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఘర్షణ వైఖరిని అవలంభిస్తోందని తప్పుపట్టారు. వైద్యులు తనను విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతోనే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

కాలితో తన్ని.. చావుకు కారణమై..

- ఓ ప్రభుత్వాధికారి ఘాతుకం

ఆర్మూర్, ఫిబ్రవరి 23 (జనం సాక్షి): ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద యాచకుడి ప్రమాద మృతి కలకలం రేపుతుంది. ఓ ప్రభుత్వ అధికారి దుశ్చర్యకు ఓ నిండు ప్రాణం బలైంది.మామిడిపల్లి చౌరస్తా వద్ద యాచకుడి తల టిప్పర్ టైర్ వెనుకభాగం పోవడంతో తల పగిలి అక్కడిక్కడే మృతి చెందాడు.మృతుడు మందుల సూరజ్ అలియాస్ శివరాం స్థానిక కూడలి వద్ద కారు అద్దాలను తుడుస్తూ యాచకుడిగా జీవనం సాగిస్తున్నాడు. గురువారం సాయంత్రం ప్రభుత్వ అధికారి కారులో సిగ్నల్ వద్ద ఆగి ఉండగా, కారు అద్దాలను తుడిచి యాచకుడు సూరజ్ డబ్బులు అడిగే క్రమంలో ఆ ఆధికారి డబ్బులు లేవని సమాధానం చెప్పాడు. గ్రీన్ సిగ్నల్ పడిన వెంటనే ప్రభుత్వ అధికారి తన కారును ముందుకు కదిలించాడు. యాచకుడు సూరజ్ డబ్బులను ఇవ్వాలని పట్టు పట్టడంతో ప్రభుత్వాధికారి కోపంతో ఊగిపోయి యాచకుడిని కాలితో తన్నాడు. ఈ క్రమంలో అటువైపు నుండి వస్తున్న టిప్పర్ లారీ వెనుక వైపు టైర్ల కింద యాచకుడి తలపడి పగిలి మృతి చెందాడు. టీచర్స్ కాలనీలో ఉంటున్న మృతుడి అక్క మందుల మహ్వి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తులో భాగంగా సీసీటీవీ దృశ్యాలను పరిశీలించారు.కాలితో తన్ని ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న ప్రభుత్వ అధికారిని అదుపులోకి తీసుకొని పోలీసులు కేసు నమోదు చేశారు.కాగా నిందితుడు ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఓ మండలానికి డిప్యూటీ తాసిల్దారుగా పనిచేస్తూ, టీఎన్జీవో లో పదవిలో ఉన్నట్లు సమాచారం. కాగా శుక్రవారం ఉదయం మృతిడి బంధువులు ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ కి చేరుకొని ఆందోళన చేపట్టారు. తమకు న్యాయం చేయాలని అంటూ పోలీస్ స్టేషన్ వద్ద బైఠాయించారు.

కారు తారుమారా !

ఆర్మూర్ పట్టణ నడిబొడ్డున ఓ డిప్యూటీ తాసిల్దార్ అధికారి యాచకుడిని తన్ని తన చావుకు కారణమై దుశ్చర్యకు పాల్పడిన ఘటన వీడియో బయటకు పొక్కింది. ఆ వీడియోని తిలకిస్తున్న వారికి ముమ్మాటికి తప్పు అధికారిదేనని కనబడుతుంది. టిప్పర్ లారీ డ్రైవర్ కి ఇందులో ఎలాంటి పాత్ర కనబడటం లేదు. అయితే ఈ క్రమంలో నిందితుడు ఒక ప్రభుత్వ అధికారి కావడంతో తనను తప్పిం చేందుకు ముమ్మర ప్రయత్నాలు జరుగుతు న్నట్లు పుకార్లు వినిపిస్తున్నాయి. ఘటన జరిగే క్రమంలో ఉన్న కారును తారుమారు చేసేందుకు విశ్వ ప్రయత్నాలు జరుగుతున్నట్టు వినికిడి.

తల తోక లేని సమాధానం : సిఐ వివరణ

టీచర్స్ కాలనీలో ఉంటున్న మందుల మాహ్వి తమ్ముడు మందుల సూరజ్ (32) మృతుడుగా తేలిందని తెలిపారు. మృతుడి అక్క పిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు సిఐ తెలిపారు. మామిడిపల్లి చౌరస్తా వద్ద కారు అద్దాలు తుడుస్తూ డబ్బులను అడుక్కుంటూ యాచకుడిగా జీవనం కొనసాగిస్తారని వారు అన్నారు. కాగా గురువారం సాయంత్రం ఓ వ్యక్తి కారు అద్దాలు తుడిచి డబ్బులు ఇవ్వాలని నిలదీయగా అటువైపు నుండి వస్తున్న టిప్పర్ లారీ క్రింద పడి చనిపోయినట్లు సీఐ వివరణ ఇచ్చారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని 304/1,304/2 క్రింద కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. నిందితుడిగా ఉన్న డిప్యూటీ తాసిల్దా రుగా పేరు,కారు నంబర్,తన్నిన వీడియో బయటకు పొక్కిన వాటి పూర్తి వివరాలను వెల్లడించకపోవడం గమనార్హం.

ప్రపంచీకరణ వైపు... యువత పయనించాలి

- ఎంచుకున్న రంగంలో నిపుణులై దేశానికి సేవలందించాలి
- కలలు కనాలి... వాటిని సాకారం చేసుకున్నప్పుడే విజయం
- భారతదేశ దశదిశను మార్చే శక్తి... యువతతోనే సాధ్యమవుతుంది
- సహజమైన పద్ధతిలో విద్యను నేర్చుకొని... విలువలు పంచాలి
- యువతలో మార్పు రావాలి... దేశ భవిష్యత్తును కాపాడాలి
- బిట్స్ ఫిలానీ క్యాంపస్లో 'రాంబ్యాడ్'పై అవగాహన
- భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషన్ గ్రహీత వెంకయ్యనాయుడు

జవహర్ నగర్, ఫిబ్రవరి 23 (జనంసాక్షి) : ప్రపంచీకరణ వైపు... యువత పయణించాలని, భారత దేశం అభివృద్ధి రంగంలో ఇతర దేశాలకు ధీటుగా నిలుస్తుందని, సహజమైన పద్ధతిలో విద్యను నేర్చుకొని... సమాజానికి విలువలు పంచాలని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని భారత మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషన్ గ్రహిత వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. బిట్స్ ఫిలానీ క్యాంపస్ లో 'రాంచ్యాడ్'పై శుక్రవారం ఎంటర్ ప్రీమియరై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప రాష్ట్రపతి, పద్మవిభూషన్ గ్రహీత వెంకయ్యనాయుడు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ పారిశ్రామిక, వాణిజ్యం రంగంలోకి అడుగు పెట్టలనుకుంటున నవతరం యువత కొత్త ఆలోచనలతో ముందుకు రావాలని, భారతదేశం భిన్న మతాలకు నిలయమని, భిన్నత్వంలో ఏకత్వం భారతదేశానికే సాధ్యమని, మన దేశాన్ని ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని, ప్రపంచ దేశాల్లో భారతదేశం నుంచే పెద్దపెద్ద కంపెనీలకు సీఈవోలుగా నిలుస్తున్నారని అన్నారు. విద్యార్థులు మార్పునకు పునాదిగా మారాలని, కొత్త నాయకత్వం పుట్టుకొస్తేనే దేశం మరో వందేళ్ళు ముందుకు సాగుతుందని, ప్రతిభ, నైపుణ్యంతోనే దేశాన్ని మార్చగలుగుతామని పేర్కొన్నారు. చదువు కేవలం విజ్ఞనం కోసమే కాదని, మంచి నడవడిక, విలువలు, సమాజు పట్ల బాధ్యత పెంచే సాధనంగా మారుతుందని తెలిపారు. సెల్ఫోన్లకు బానిసలు కాకుండా విజ్ఞానంతో అగించాలని పవన అకీరాని కేలు చేస్తుందని ఆజ్ఞానాన్ని తొలగించాలని, మానవ శారీరానికి మోగా ఎంతో మేలు చేస్తుందన్నారు. 1000 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిట్స్ ఫిలానీ క్యాంపస్ మాజీ డైరెక్టర్ సుందర్, క్యాంపస్ అధికారులు యోగేశ్వరీ, బిట్స్ ఫిలానీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పత్రాల దొంగ.. తలసాని పిఏనే

- గొర్రెల పంపిణీలో గోల్‌మాల్
- చేసిన అవినీతిని కప్పిపుచ్చేందుకే పత్రాల చోరీ
- టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్

హైదరాబాద్, ఫిబ్రవరి23 (జనంసాక్షి): గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గొర్రెల పంపకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని టీపీసీసీ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాగ్ నివేదికలో గత కేసీఆర్ ప్రభుత్వ అక్రమాలు పూర్తిగా బయటపడ్డాయని అన్నారు. గొర్రెలు పంపిణీ చేసిన వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్లు చూస్తే ఆశ్చర్యం వేస్తోందన్నారు. రూ.142 కోట్ల విలువైన గొర్రెల వివరాలు లెక్కలు లేవని చెప్పారు. గొర్రెల పంపకాలపై సమగ్ర విచారణ జరగాలని అన్నారు. డిసెంబర్ 10వ తేదీన మాసబ్ ట్యాంక్‌లోని ఎనిమల్ హజీబెండరీ ఆఫీస్ నుంచి పత్రాలు దొంగతనం చేశారని తెలిపారు. ఇందులో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పీఏ హస్తం ఉన్నట్టు పత్రికల్లో వార్తలు వచ్చాయని అన్నారు. ఇప్పుడు కేవలం నలుగురు అధికారులను బాధ్యులను చేసి ప్రభుత్వం ఊరుకుంటే అసలు దోషులు బయటపడరని అన్నారు. తప్పు చేసిన అందరిపై చర్యలు తీసుకోవాలని కోరారు. చేపల పంపిణీలలో కూడా అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయన్నారు. గొర్రెలు, చేపల పంపిణీలపై లెక్కలు తేల్చాలని ప్రభుత్వాన్ని కోరారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై కూడా వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వం విచారణ జరపాలని నిరంజన్ డిమాండ్ చేశారు.

నిందితురాలిగా ఎమ్మెల్సీ కవిత

కవిత చుట్టూ ఉచ్చు బిగిస్తోంది. న్యాయమూర్తి ముందు కవిత పీఏ అశోక్ కౌశిక్ సంచలన విషయాలు బయటపెట్టినట్లు సమాచారం. లిక్కర్ కేసులో పలువురికి ముడుపులు అందజేసినట్లు జడ్జి ముందు కౌశిక్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లు తెలిసింది. కవితతో పాటు కౌశిక్‌ని కూడా నిందితుడిగా సీబీఐ పరిగణిస్తోంది. సీబీఐ గతంలో ఇదే కేసుకు సంబంధించి హైదరాబాద్‌లోని కవిత నివాసానికి వచ్చి స్టేట్‌మెంట్ తీసుకున్న విషయం తెలిసిందే. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా పలుమార్లు కవితను ప్రశ్నించింది. చివరగా గత ఏడా ది జనవరి 16న విచారణకు రావాల్సిందిగా కవితకు ఈడీ నోటీసులు జారీచేసింది. అయితే ఈడీ విచారణకు సంబంధించి సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున విచారణకు హాజరుకాలేనంటూ ఆమె లేఖ రాశారు. ఆ తర్వాత ఈడీ నుంచి కవితకు ఏ విధమైన సమాధానం రాలేదు. సుప్రీంలో పిటిషన్‌పై ఈ నెల 28న విచారణ జరగనుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105